RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 01, సంచిక 281, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8 శుక్రవారం - 10 - జనవరి - 2025 , వెల రూ.5/-

## ఆ కూతల పార్టీకి ఎలాంటి ఎజెండా లేదు..

బీజేపీపై ఢిల్లీ సీఎం అతిషి ఫైర్

ఆప్ చీఫ్ అర్వింద్ కేజ్రీవాల్ ను దూషించడమే వారికున్న ఏకైక ఎజెండా

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ తమ చీఫ్ మినిస్టర్ అభ్యర్థి ఎవరో కూడా ప్రకటించే స్థితిలో లేదు



2లో

ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును

## ప్రారంభించిన ప్రధాని మోదీ

భువనేశ్వర్‌లో 18వ ప్రవాసీ భారతీయ దివస్

ఎన్ఆర్ఐ టూరిస్టుల కోసం ఈ రైలును స్టార్ట్

ఢిల్లీలోని నిజాముద్దీన్ రైల్వే స్టేషన్ నుంచి ఈ రైలు బయలుదేరింది. మూడు వారాల జర్నీ




## నేడు అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం సమావేశం.. కీలక అంశాలపై చర్చ



2లో

రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ

## త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయి



కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో రేవంత్ రెడ్డి

నేతలు, కార్యకర్తలు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు

26 నుంచి రైతు భరోసా ఇస్తున్నట్లు వెల్లడి

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో ఉంటాయని, కాంగ్రెస్ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. నిన్న సాయంత్రం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. మన పథకాలను ఇంటింటికి మిగతా..2లో

## రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు

# ఏసీబీ కోర్టు అనుమతి

ఈ నెల 13 నుంచి 23 వరకు విదేశాల్లో పర్యటించనున్న రేవంత్

- పాస్ పోర్టును ఆరు నెలల పాటు అప్పగించాలని కోరిన రేవంత్
- రేవంత్ అభ్యర్థనను అంగీకరించిన కోర్టు
- ఈ నెల 20 నుంచి 24 వరకూ దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక 55వ వార్షిక సదస్సు
- జనవరి 21 నుంచి మూడు రోజుల పాటు దావోస్ సదస్సులో పాల్గొననున్న సీఎం రేవంత్ రెడ్డి
- 19,20 తేదీల్లో సింగపూర్‌లో పారిశ్రామికవేత్తలతో సీఎం భేటీ



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు ఏసీబీ కోర్టు అనుమతించింది. ఈ నెల 13 నుంచి 23వ తేదీ వరకు రేవంత్ రెడ్డి ఆస్ట్రేలియా, సింగపూర్, దావోస్ లకు వెళ్లాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆయన తన పర్యటనకు అనుమతించాలని కోరుతూ ఏసీబీ కోర్టులో పిటిషన్ వేశారు. పిటిషన్ ను విచారించిన కోర్టు ఆయన పర్యటనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి ఆరోపణలు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. కేసు నేపథ్యంలో ఆయన తన పాస్ పోర్టును ఏసీబీ కోర్టుకు అప్పగించారు. విదేశీ పర్యటనల నేపథ్యంలో తన పాస్ పోర్టును ఆరు నెలల పాటు తనకు అప్పగించాలని కోర్టును కోరారు. రేవంత్ రెడ్డి అభ్యర్థనను అంగీకరించిన కోర్టు... జులై 6వ తేదీ లోగా పాస్ పోర్టును తిరిగి అప్పగించాలని ఆదేశించింది.

విదేశీ పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 13 నుంచి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ఆస్ట్రేలియా, సింగపూర్, స్విట్జర్లాండ్‌లో మిగతా..2లో

## తిరుపతిలో తొక్కిసలాట ప్రాంతాన్ని పరిశీలించిన పవన్ కల్యాణ్



- తిరుపతిలో బుధవారం రాత్రి తొక్కిసలాట
- ఆరుగురు భక్తుల మృతి
- రేణిగుంట విమానాశ్రయం నుంచి నేరుగా బైరాగిపట్టెడ వెళ్లిన పవన్
- అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న వైనం మిగతా..2లో

## మెరుగైన రెవెన్యూ సేవలందిస్తాం

భూ భారతి'కి గవర్నర్ ఆమోదం..

ఇందిరమ్మ ఇళ్లపై ఫిర్యాదులకు ప్రత్యేక వెబ్‌సైట్

'భూ భారతి-2024' చట్టానికి గవర్నర్ ఆమోద ముద్ర పడటంతో వీలైనంత త్వరగా చట్టాన్ని అమల్లోకి తెస్తాం



తెలంగాణ ప్రజానీకానికి మెరుగైన, సమగ్రమైన రెవెన్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం

హైదరాబాద్: 'భూ భారతి-2024' చట్టానికి గవర్నర్ ఆమోద ముద్ర పడటంతో వీలైనంత త్వరగా చట్టాన్ని అమల్లోకి తెస్తామని రెవెన్యూ మిగతా..2లో




2లో

## ఆయన ఇంట్లో సోదాలు జరిపి డబ్బును సీజ్ చేయాలి.. కేజ్రీవాల్ డిమాండ్

ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ నేతలు తొక్కని అడ్డదారి లేదు

అసలు తాము ఓటు రద్దు కోసం దరఖాస్తే చేయలేదు

## ఇంటర్ విద్యలో సమూల మార్పులు...

సలహాలు, సూచనలకు ఆహ్వానం పలికిన ఏపీ ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యలో సమగ్రమైన మార్పులకు, సంస్కరణలకు శ్రీకారం

తల్లిదండ్రులు, విద్యార్థులు, విద్యా రంగ నిపుణుల నుంచి అభిప్రాయ సేకరణ



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యలో సమగ్రమైన మార్పులకు, సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. విద్యార్థుల అభివృద్ధిని, భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉన్న అవసరాలకు అనుగుణంగా విద్యా వ్యవస్థకు మిగతా..2లో

## కుదరదు.. 15నే విచారణ చేపడతాం: సుప్రీం కోర్టు



- మాజీ మంత్రి కేటీఆర్‌కు సుప్రీంకోర్టులో నిరాశ
- క్వాష్ పిటిషన్‌పై సత్వర విచారణకు నో చెప్పిన సుప్రీంకోర్టు
- అంత అర్జెంట్‌గా విచారణ జరపాల్సిన అవసరం లేదన్న సీజేఐ సంజీవ్ ఖన్నా
- ఈ నెల 15న విచారణ చేపడతామని వెల్లడి మిగతా..2లో

# పద్ధతి ప్రకారం పని చేయాలి

టీటీడీ ఈవో, జిల్లా కలెక్టర్, ఎస్పీలపై చంద్రబాబు ఆగ్రహం

- తిరుపతి తొక్కిసలాట ఘటనాస్థలిని పరిశీలించిన చంద్రబాబు
- పరిమితికి మించి భక్తులను ఎలా అనుమతించారని ప్రశ్న
- భక్తులు పెరుగుతుంటే ఏం చేస్తున్నారని మండిపాటు
- పద్ధతి ప్రకారం పని చేయాలని హెచ్చరిక
- తమాషా అనుకోవద్దని సీరియస్ వార్నింగ్




తిరుపతి: తిరుపతిలో తొక్కిసలాట ఘటన చోటు చేసుకున్న ప్రదేశాన్ని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. విజయవాడ నుంచి రేణిగుంట విమానాశ్రయానికి చేరకున్న చంద్రబాబు... అక్కడి నుంచి నేరుగా తిరుపతిలోని బైరాగిపట్టెడ వద్ద ఉన్న ప్రమాదస్థలికి వెళ్లారు. ఆయనతో పాటు మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, అనిత, సత్యకుమార్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఘటనకు గల కారణాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. టీటీడీ ఈవో, జేఈవో, జిల్లా కలెక్టర్, ఎస్పీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితి అదుపులోనే ఉందని, గేటు తీసిన తర్వాతే తొక్కిసలాట



జరిగిందని టీటీడీ ఈవో చెప్పగా... హ్యూమన్ సైకాలజీ ఎలా ఉంటుందో తెలియదా? అని ప్రశ్నించారు. 2 వేల మంది పట్టే స్థలంలో 2,500 మందిని ఎలా ఉంచారని అడిగారు. పరిమితికి మించి భక్తులను ఎలా అనుమతించారని ప్రశ్నించారు. విధులు కేటాయించిన పోలీసు అధికారికి ముందస్తుగా మిగతా..2లో




## లండన్ కు వెళ్లేందుకు జగన్ కు సీబీఐ కోర్టు అనుమతి

లండన్ లో చదువుకుంటున్న జగన్ కుమార్తెలు

కుమార్తె గ్రాడ్యుయేషన్ డేకు హాజరవుతున్న జగన్

ఈ నెల 11 నుంచి 30 వరకు లండన్ వెళ్లేందుకు సీబీఐ కోర్టు అనుమతి

## చెరువులు కబ్జా చేస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టం



హైడ్రా కమిషనర్ రంగనాథ్

రెండు రోజులలో ప్రహరీ నిర్మాణం తొలగించి చెరువులో వేసిన మట్టిని ఎత్తివేయించాలి

అధికారులు అసలత్వం వహిస్తే చర్యలు తప్పవు మిగతా..2లో

## ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ

భువనేశ్వర్: విదేశీ భారతీయుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలు ను ప్రారంభించింది. భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాసీ భారతీయ దివస్ సందర్భంగా ఈ రైలును వర్చువల్‌గా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఎన్ఆర్ఐ టూరిస్టుల కోసం ఈ రైలును స్టార్ట్ చేశారు. ఢిల్లీలోని నిజాముద్దీన్ రైల్వే స్టేషన్ నుంచి ఈ రైలు బయలుదేరింది. మూడు వారాల జర్నీ ఉంటుంది. దేశంలోని పలు సంప్రదాయ, మతపరమైన ప్రదేశాలను ఆ రైలు చుట్టివస్తుంది. ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్‌ను.. ప్రత్యేక టూరిస్టు రైలును రూపొందించారు. విదేశాల్లో ఉన్న భారతీయుల కోసం ఈ టూరిస్టు రైలు కాన్సెప్ట్‌ను డెవలప్ చేశారు. 45 ఏండ్ల నుంచి 65 ఏండ్ల మధ్య ఉన్నవారు ఈ రైలులో ప్రయాణం చేయవచ్చు. తమ చారిత్రాత్మక మూలాలను టచ్ చేసే రీతిలో ఈ రైలు రూట్‌ను క్రియేట్ ఛేవారు. ఢిల్లీ నుంచి బయలుదేరిన రైలు.. ఆ తర్వాత అయోధ్య చేరుకుంటుంది. అక్కడ నుంచి పాట్నా, గయా, వారణాసి, మహాబలిపురం, రామేశ్వరం, మధురై, కొచ్చి, గోవా, ఎక్తా నగర్(కేవడియా), అజ్మీర్, పుష్కర్, ఆగ్రా పట్టణాలను ఆ రైలు చుట్టువస్తుంది. ఈ రైలులో 156 మంది ప్రయాణికుల ట్రావెల్ చేసే అవకాశం ఉంటుంది. విదేశాంగ శాఖ, భారతీయ రైల్వే, ఐఆర్సీటీసీ కలిసి .. ప్రవాసీ రైలును స్టార్ట్ చేశారు. వివిధ దేశాల్లోని భారతీయ ఎంబసీల నుంచి ఈ రైలు ప్రయాణికుల కోసం దరఖాస్తు చేశారు. తక్కువ ఆదాయం ఉన్న వారికి ఈ రైలులో ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నారు. విదేశాంగ శాఖ ప్రకారం.. రైలు టూరుకు చెందిన అన్ని ఖర్చులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఆయా దేశాల నుంచి ఇండియాకు వచ్చే ప్రవాసీల రిటర్న్ విమాన ఖర్చులో 90 శాతం కూడా ప్రభుత్వమే పెట్టుకోనున్నది. ప్రయాణికులు కేవలం 10 శాతం ఛార్జీ మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఈ రైలులో టూర్ చేసే వారికి 4స్టార్ హొటల్ అకామిడేషన్ ఇవ్వనున్నారు. రైలు ఆవిష్కరణ గురించి మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఓ ట్వీట్ చేశారు.

## ఆ కూతల పార్టీకి ఎలాంటి ఎజెండా లేదు..

ఢిల్లీ: బీజేపీ పై ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి తీవ్ర విమర్శలు చెప్పారు. బీజేపీ ఎప్పుడూ ప్రత్యర్థి పార్టీలను దూషిస్తూ ఉంటుందని, ఆ కూతల పార్టీకి ఒక ఎజెండా అంటూ లేనేలేదని ఆమె మండిపడ్డారు. ఆప్ చీఫ్ అర్వింద్ కేజ్రీవాల్ ను దూషించడమే వారికున్న ఏకైక ఎజెండా అని ఎద్దేవా చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ తమ చీఫ్ మినిస్టర్ అభ్యర్థి ఎవరో కూడా ప్రకటించే స్థితిలో లేదని విమర్శించారు. ఎన్నికల్లో ఎవరిని గెలిపించాలో ఢిల్లీ ప్రజలే నిర్ణయించుకోవాలని, బీజేపీ వైఖరిని చూస్తుంటే ప్రజలకు నిర్ణయం తీసుకోవడం చాలా సులువే అనిపిస్తోందని అతిషి వ్యాఖ్యానించారు. న్యూఢిల్లీ నియోజకవర్గంలోని గోవింద్‌పురిలో ఆప్ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం అతిషి మీడియాతో మాట్లాడారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒంటరిగా బరిలో దిగుతుండటంతో అక్కడ త్రిముఖ పోరు నెలకొంది. ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. ఈ ఎన్నికల కోసం జనవరి 10 నోటిఫికేషన్ విడుదల కానుంది. జనవరి 17 వరకు నామినేషన్‌లు దాఖలు చేసేందుకు అవకాశం కల్పించనున్నారు. 18న నామినేషన్‌ల స్క్రూటినీ నిర్వహిస్తారు. జనవరి 20 వరకు నామినేషన్‌లు ఉపసంహరించుకోవచ్చు.

## నేడు అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం సమావేశం.. కీలక అంశాలపై చర్చ

హైదరాబాద్: నేడు మధ్యాహ్నం (శుక్రవారం) సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించనున్నారు. సమావేశంలో భాగంగా.. రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించనున్నారు. ఈ సమావేశానికి తగిన ఏర్పాట్లపై సాధారణ పరిపాలన శాఖ దృష్టి పెట్టింది. కాగా.. ఈనెల 4వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రైతు భరోసాకి ఆమోదముద్ర వేశారు. అలాగే.. ఇందిరమ్మ ఇళ్లు, బీసీ రిజర్వేషన్లు, నూతన మండలాల ఏర్పాటు, రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం – ఎప్పటి నుంచి ఇవ్వాలనే అనే అంశాలపై చర్చించారు. ముఖ్యంగా.. రైతు భరోసా పై సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. రైతు భరోసా వ్యవసాయ యోగ్య భూములకు రైతు భరోసా ఇవ్వనున్నట్లు తెలిపారు. భూమి లేని వ్యవసాయ రైతు కూలీలకు కూడా ప్రతీ ఏటా 12 వేలు ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం పేరుతో భూమి లేని రైతుకి ఇస్తామని అన్నారు. ఇదిలా ఉంటే.. ఇందిరమ్మ ఇండ్లపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, 95 శాతం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తి అయిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లలో ఫిర్యాదుల కోసం ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఏమైనా సమస్యలు ఎదురైతే కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. మొదటి విడతలో వికలాంగులు, ఒంటరి మహిళలు, అనాథలు, వితంతువులు, ట్రాన్స్‌జెండర్లు, సఫాయి కర్మచారులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

## కుదరదు.. 15నే విచారణ చేపడతాం: సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ : ఫార్ములా ఈ కార్ రేసు కేసును కొట్టేయాలంటూ సుప్రీం కోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావు కు ఊరట దక్కలేదు. పిటిషన్‌ను తక్షణ విచారణకు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం నిరాకరించింది. ఏసీబీ తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలంటూ.. కేటీఆర్ సుప్రీం కోర్టులో క్వాష్ వేశారు. అయితే ఈ పిటిషన్‌ను నేడు(శుక్రవారం) విచారణకు స్వీకరించాలని కేటీఆర్ తరఫు న్యాయవాది కోరారు. అయితే.. అందుకు సీజే బెంచ్ నిరాకరించింది. ఈ నెల 15వ తేదీన విచారణ జరుపుతామని స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే.. ఈ కేసులో కేటీఆర్ గనుక సుప్రీం కోర్టును ఆశ్రయిస్తే వేస్తే తమ వాదనలు కూడా వినాలంటూ ఏసీబీ తరఫున తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కేవియట్ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఇక.. ఏసీబీ కేసును కొట్టేయాలంటూ కేటీఆర్ ఇంతకుముందు హైకోర్టును ఆశ్రయించగా.. అక్కడ ఆయనకు చుక్కెదురైంది. ఏసీబీ దర్యాప్తులో జోక్యం చేసుకోమని పేర్కొంటూ.. ఆయనకు అరెస్ట్ నుంచి రక్షణ సైతం ఇవ్వలేదు.

## చెరువులు కబ్జా చేస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టం

శంషాబాద్ రూరల్, జనవరి 9 : చెరువులు , కుంటలు కబ్జాకు గురవుతున్నా ఇరిగేషన్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం శంషాబాద్ మున్సిపాలిటీలోని గొల్లవానికుంట, ధర్మోజికుంటలు కబ్జాకు గురైనట్లు ఇటీవల మీడియాలో కథనాలు రావడంతో స్పందించిన రంగనాథ్ స్వయంగా పరిశీలించారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సర్వే నంబర్ 104లో గొల్లవాని కుంట 22 ఎకరాల 23 గుంటల విస్తీర్ణంలో ఉంది. ధర్మోజికుంట సర్వే నంబర్ 73లో 10 ఎకరాల 12 గుంటల విస్తీర్ణంలో ఉన్నట్లు తెలిపారు. కానీ ఇక్కడ గొల్లవాని కుంటను పూర్తిగా ధ్వంసం చేసి భారీ భవనాలు నిర్మాణం చేపడుతున్నారు. దీంతో పాటు ధర్మోజికుంట ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లు ఆక్రమంచి నిర్మాణాలు చేపడుతున్న విషయాన్ని గుర్తించిన్నట్లు ఆయన తెలిపారు. వాటిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ధర్మోజికుంటను ఆక్రమించే వారు ఎంతటివారైనా చర్యలు తప్పవన్నారు. ధర్మోజికుంటను పూడ్చివేస్తూ నిర్మాణం చేస్తున్నది ఎవరని కమిషనర్ అధికారులను ప్రశ్నించగా.. కాంగ్రెస్ ఎమ్మెల్యే బంధువులుగా వివరించారు. దీంతో రెండు రోజులలో ప్రహరీ నిర్మాణం తొలగించి చెరువులో వేసిన మట్టిని ఎత్తివేయించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు అసలత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## తిరుపతిలో తొక్కిసలాట ప్రాంతాన్ని పరిశీలించిన పవన్ కల్యాణ్



తిరుపతి: విజయవాడ నుంచి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్... నేరుగా తిరుపతి బైరాగిపట్టెడలోని పద్మావతి పార్కు వద్దకు చేరుకున్నారు. తిరుపతిలో నిన్న రాత్రి పద్మావతి పార్కు వద్ద ఉన్న వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ జారీ కేంద్రం వద్ద తొక్కిసలాట జరిగి పలువురు భక్తులు మృతి చెందడం తెలిసిందే. ఈ నేపథ్యంలో... పవన్ కల్యాణ్ తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, డీఎస్పీ చెంచుబాబులతో మాట్లాడారు. పవన్ కాసేపట్లో తిరుపతి స్విమ్స్ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించనున్నారు.

## లండన్ కు వెళ్లేందుకు జగన్ కు సీబీఐ కోర్టు అనుమతి

అమరావతి: వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ విదేశీ పర్యటనకు అడ్డంకులు తొలగిపోయాయి. ఆయన లండన్ వెళ్లేందుకు సీబీఐ కోర్టు అనుమతించింది. ఈ నెల 11 నుంచి 30వ తేదీ వరకు లండన్ కు వెళ్లేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జగన్ కుమార్తెలు లండన్ లో చదువుకుంటున్న సంగతి తెలిసిందే. తన కుమార్తె గ్రాడ్యుయేషన్ డే కోసం లండన్ వెళ్లేందుకు అనుమతించాలని సీబీఐ కోర్టును జగన్ కోరారు. ఆయన విన్నపం పట్ల సానుకూలంగా స్పందించిన కోర్టు 20 రోజుల పాటు లండన్ వెళ్లేందుకు అనుమతించింది. మరోవైపు, నిన్న హైకోర్టులో జగన్ కు ఊరట లభించింది. జగన్ పాస్ పోర్ట్ పొందేందుకు హైకోర్టు ఎన్వోసీ (నిరభ్యంతర పత్రం) జారీ చేసింది. ఐదేళ్ల కాలపరిమితితో జగన్ కు పాస్ పోర్ట్ ఇవ్వాలని సంబంధిత అథారిటీని ఆదేశించింది. ఎన్వోసీ కోసం జగన్ వేసిన పిటిషన్ ను కొట్టేస్తూ విజయవాడలోని ప్రజాప్రతినిధుల కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు రద్దు చేసింది.

## పద్ధతి ప్రకారం పని చేయాలి

మొదటి పేజి తరువాయి




విధులు కేటాయించిన పోలీసు అధికారికి ముందస్తుగా ఎలాంటి జాగ్రత్తలు చెప్పారని ప్రశ్నించారు. ఇంత అధికార యంత్రాంగం ఉండి కూడా టికెట్ల పంపిణీ సరిగా ఎందుకు చేయలేకపోయారని అడిగారు. భక్తుల రద్దీ పెరుగుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఘటనాస్థలానికి అంబులెన్స్ ఎన్ని గంటలకు వచ్చిందని అడిగారు. ఏమీ జరగక ముందే చర్యలు తీసుకుంటే దాన్ని అడ్మినిస్ట్రేషన్ అంటారని... ప్రమాదం జరిగిన తర్వాత ఎంత చేస్తే మాత్రం ఏం ఉపయోగమని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటన మరోసారి జరగకుండా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు అన్నారు. పద్ధతి ప్రకారం పని చేయాలని, పద్ధతి ప్రకారం పని చేయడాన్ని నేర్చుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమాషా అనుకోవద్దు అని మండిపడ్డారు. బాధ్యత తీసుకున్నవారు ఆ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని అన్నారు.

### తిరుపతి స్విమ్స్ లో చికిత్స పొందుతున్న తొక్కిసలాట బాధితులకు సీఎం చంద్రబాబు పరామర్శ

తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ జారీ కేంద్రాల వద్ద తొక్కిసలాటలో ఆరుగురు మృతి చెందగా, 40 మంది వరకు భక్తులు గాయపడడం తెలిసిందే. క్షతగాత్రులకు తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఇవాళ తిరుపతి వచ్చిన సీఎం చంద్రబాబు స్విమ్స్ ఆసుపత్రికి వద్దకు చేరుకుని, అక్కడ చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. వారిని అడిగి తొక్కిసలాట వివరాలు తెలుసుకున్నారు. గాయాలతో బాధపడుతున్న ఆ భక్తులకు చంద్రబాబు ధైర్యం చెప్పారు. భక్తులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. అనంతరం చంద్రబాబు స్విమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి, బాధితులకు అందుతున్న చికిత్స వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా చంద్రబాబు వెంట రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మెరుగైన రెవెన్యూ సేవలందిస్తాం

మొదటి పేజి తరువాయి



వీలైనంత త్వరగా చట్టాన్ని అమల్లోకి తెస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. గవర్నర్ ఆమోదించిన భూ భారతి చట్టం బిల్లు కాపీని సచివాలయంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ మంత్రి పొంగులేటికి అందజేశారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. చరిత్రాత్మక భూ భారతి చట్టాన్ని గవర్నర్ జిష్ణుదేవవర్మ ఆమోదించడంతో వీలైనంత త్వరగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజానీకానికి మెరుగైన, సమగ్రమైన రెవెన్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ఈ చట్టాన్ని రూపొందించామని పేర్కొన్నారు. ఇందులో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరి అభిప్రాయాలను క్రోడీకరించి సామాన్యుల సంక్షేమమే ధ్యేయంగా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు వివరించారు. ఈ చట్టానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. గత ప్రభుత్వంలో కొందరి గుప్పిట్లోనే పరిమితమైన రెవెన్యూ సేవలను గ్రామస్థాయి వరకు విస్తరించడానికి తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. గ్రామాలలో రెవెన్యూ సేవలు అందించేందుకు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించబోతున్నామని, ఇప్పటికే కసరత్తు కొలిక్కి వచ్చిందని తెలిపారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా రెవెన్యూ విభాగం పనిచేయాలన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోందని.. రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువ చేయాలన్నదే తమ ప్రభుత్వ ఆకాంక్ష అని స్పష్టం చేశారు.

ఇందిరమ్మ ఇళ్లపై ఫిర్యాదులకు ప్రత్యేక వెబ్‌సైట్

ఇందిరమ్మ ఇళ్లపై ఫిర్యాదులకు ఏర్పాటు చేసిన indirammaindlu.telangana.gov.in ప్రత్యేక వెబ్‌సైట్‌ను మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించార. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన 95శాతం పూర్తయిందని మంత్రి తెలిపారు. జీహెచ్ఎంసీలో 88శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తి వివరించారు.

## రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు ఏసీబీ కోర్టు అనుమతి

మొదటి పేజి తరువాయి



ఆస్ట్రేలియా, సింగపూర్, స్విట్జర్లాండ్‌లో రేవంత్ బృందం పర్యటించనుంది. స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా ఈ నెల 20 నుంచి 24 వరకు 5 రోజుల పాటు ప్రపంచ ఆర్థిక వేదిక 55వ వార్షిక సదస్సు జరగనుంది. ఈ నేపథ్యంలో జనవరి 21 నుంచి 23 వరకూ సీఎం రేవంత్‌తో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రంజన్, ఇతర ఉన్నతాధికారులు ఆ సదస్సులో పాల్గొననున్నారు. 2024లో దావోస్ పర్యటన సందర్భంగా సుమారు రూ.40వేల కోట్లకుపైగానే పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం వేర్వేరు కంపెనీలతో చేసుకుంది. అవి కార్యరూపం దాల్చి వేర్వేరు దశల్లో ఉన్నట్లు పరిశ్రమ వర్గాలు తెలిపారు. ప్రస్తుత దావోస్ పర్యటనలోనూ మరిన్ని పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం బృందం ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనకు ముందు ఆస్ట్రేలియా వెళ్లనున్నారు. ముందస్తు షెడ్యూల్ ప్రకారం ఈ నెల 13నే పర్యటనకు ఏర్పాట్లు చేయాలని భావించినా, సంక్రాంతి పండుగ తర్వాత 15న బయలుదేరే ఆలోచన చేస్తున్నారని సమాచారం. సీఎం రేవంత్ ఆస్ట్రేలియా పర్యటనలో ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనా రెడ్డి, ఎండీ సోనీ బాల, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ తదితరులు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆస్ట్రేలియాలో క్వీన్స్‌లాండ్ క్రీడా విశ్వవిద్యాలయాన్ని వీరు పరిశీలిస్తారు. ఆస్ట్రేలియాలో మూడు నాలుగు రోజుల పాటు పర్యటించిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి బృందం జనవరి 19న సింగపూర్‌కు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. అక్కడ రెండు రోజుల పాటు షాపింగ్ మాల్స్‌పై క్రీడా ప్రాంగణాల నిర్మాణాలను పరిశీలిస్తారు. సింగపూర్‌లో పారిశ్రామిక వేత్తల సమావేశంలోనూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు పాల్గొంటారు. అనంతరం దావోస్‌కు చేరుకుని ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొననున్నారు.

### ఆయన ఇంట్లో సోదాలు జరిపి డబ్బును సీజ్ చేయాలి.. కేజ్రీవాల్ డిమాండ్

ఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ బీజేపీ నేతల తీరుపై ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ నేతలు తొక్కని అడ్డదారి లేదని ఆయన విమర్శించారు. డిసెంబర్ 15 నుంచి జనవరి 7 వరకు ఈ 22 రోజుల వ్యవధిలో న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో తమ ఓటును రద్దు చేయాలని కోరుతూ 5,500 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. ఎందుకు ఓటు రద్దు కోరుతున్నారని సంబంధిత అధికారులు ఆయా దరఖాస్తుదారులను ఫోన్‌లు చేసి అడగ్గా.. అసలు తాము ఓటు రద్దు కోసం దరఖాస్తే చేయలేదని చెప్పారని కేజ్రీవాల్ తెలిపారు. ఇదంతా బీజేపీ కుట్ర అని, తమ పార్టీకి పడవని నిర్ధారించుకున్న ఓట్ల రద్దు కోసం ఆ పార్టీ శ్రేణులే ఇలాంటి దరఖాస్తులు చేశాయని ఆరోపించారు. చాపకింద నీరులా ఢిల్లీలో బీజేపీ పెద్ద కుట్రే నడుపుతోందని అన్నారు. ఢిల్లీలో గత 15 రోజుల నుంచి కొత్త ఓట్ల కోసం 13 వేల దరఖాస్తులు వచ్చాయని కేజ్రీవాల్ తెలిపారు. ఆ దరఖాస్తులు కూడా ఢిల్లీ ఓటర్లు పెట్టుకున్నవి కావని, ఇతర రాష్ట్రాల్లో తమకు అనుకూలంగా ఉన్న వారిని బీజేపీ ఢిల్లీలో ఓటర్లుగా చేర్పిస్తున్నదని విమర్శించారు. ఇక బీజేపీ న్యూఢిల్లీ అభ్యర్థి పర్వేశ్ వర్మ జాబ్ క్యాంపులు నిర్వహిస్తూ బహిరంగంగా డబ్బులు పంచుతున్నారని ఆరోపించారు. ఈ విధంగా డబ్బులు పంచడం ఎన్నికల నియమావళికి విరుద్ధమని, కాబట్టి పర్వేశ్ వర్మపై ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించాలని కేజ్రీవాల్ డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయన ఇంట్లో సోదాలు జరిపి డబ్బులు సీజ్ చేయాలని తన డిమాండ్‌ను వినిపించారు.

## ఇంటర్ విద్యలో సమూల మార్పులు...

మొదటి పేజి తరువాయి



అనుగుణంగా విద్యా వ్యవస్థకు కొత్త రూపు ఇవ్వాలని ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో... తల్లిదండ్రులు, విద్యార్థులు, విద్యా రంగ నిపుణుల నుంచి అభిప్రాయ సేకరణ జరిపి, ఈ సమాచారం ఆధారంగా కొన్ని కీలక ప్రతిపాదనలు సిద్ధం చేసింది.

ప్రతిపాదనలు...

పాఠ్య ప్రణాళిక మరియు పాఠ్య పుస్తకాల పునర్విమర్శ: ప్రస్తుత ప్రపంచంలో జరుగుతున్న త్వరితగతి మార్పుల నేపథ్యంలో, పాఠ్య ప్రణాళికను నవీకరించడం అత్యంత అవసరం. కొత్త పాఠ్య పుస్తకాలు విద్యార్థులకు తాజా సమాచారం మరియు నైపుణ్యాలను అందిస్తాయి. కొత్త సబ్జెక్ట్ కాంబినేషన్లు: విద్యార్థులకు వారి ఆసక్తులకు అనుగుణంగా సబ్జెక్టులను ఎంచుకునే స్వేచ్ఛను ఇవ్వడం మంచి నిర్ణయం. ఇది వారిలో సృజనాత్మకతను పెంపొందిస్తుంది. పరీక్ష మార్కుల నమూనాలో మార్పులు: రొటీన్ అభ్యాసాన్ని తగ్గించి, విద్యార్థుల సమగ్ర అభివృద్ధిపై దృష్టి పెట్టడం మంచి విషయం. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర బోర్డు పరీక్షలను తొలగించడం: విద్యార్థులపై ఉన్న ఒత్తిడిని తగ్గించడానికి ఇది మంచి నిర్ణయం. ఇంటర్మీడియట్ విద్యా సంస్కరణలు రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఏపీ ప్రభుత్వం విశ్వసిస్తోంది. ఈ సంస్కరణలు విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దడానికి తోడ్పడతాయని, అయితే, ఈ సంస్కరణలు విజయవంతం కావాలంటే, అన్ని వర్గాల ప్రజల సహకారం అవసరం అని రాష్ట్ర విద్యాశాఖ భావిస్తోంది. ఈ క్రమంలో తాజా ప్రతిపాదనలపై సలహాలు, సూచనలు, అభిప్రాయాలను ఆహ్వానిస్తోంది.

## త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయి



హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో ఉంటాయని, కాంగ్రెస్ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. నిన్న సాయంత్రం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. మన పథకాలను ఇంటింటికి చెప్పాలని సూచించారు. అధికారంలోకి వచ్చిన కొన్నిరోజుల్లోనే 55 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, రూ.21 వేల కోట్ల రుణాలను రైతులకు మాఫీ చేశామని, మహాలక్ష్మి పథకం కింద రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని, పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని, ఇంకా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని సీఎం అన్నారు. జనవరి 26 నుంచి రైతు భరోసా ఇవ్వనున్నట్లు చెప్పారు. అర్హులకు త్వరలో కొత్త రేషన్ కార్డులను అందిస్తామన్నారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలకు గట్టిగా సమాధానం చెప్పాలని నేతలకు సూచించారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడే తెలంగాణ ఏర్పాటైందని రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన మృతికి సంతాపం తెలిపామని, భారతరత్న ఇవ్వాలని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామని గుర్తు చేశారు. పాతబస్తీలో ప్రారంభించిన ఫ్లైఓవర్‌కు మన్మోహన్ సింగ్ పేరును పెట్టామన్నారు.

### అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చైర్‌పర్సన్‌గా అంజుబాబి జార్జ్

చండీగఢ్ : అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎఎఫ్ఐ) చైర్‌పర్సన్‌గా అంజు బాబీ జార్జ్ నియమితులయ్యారు. గతేడాది అక్టోబర్‌లో ఎన్నికలు జరగగా బుధవారం కమిషన్ నియామకం జరిగింది. ఈ కమిషన్‌లో ఆరుగురు మహిళలు, ముగ్గురు పురుషులతో తొమ్మిది మంది సభ్యులు ఉన్నారు. అంజుబాబితో పాటు రన్నర్లు జ్యోతిర్మయి సిక్దర్, సునీతా రాణి, డిస్కస్ త్రోయర్ కృష్ణ పూనియా, హర్డిల్ ఎం.డి.వల్సమ్మ, స్టీపుల్‌ఛేజర్ సుధాసింగ్‌లు మహిళా సభ్యులుగా ఉన్నారు. 2003 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యపతక విజేత అయిన అంజుబాబి ఎఎఫ్ఐలో సీనియర్ ఉపాధ్యక్షురాలుగా బాధ్యతలు నిర్వహించారు. రెండు సార్లు ఒలింపిక్ పతకాన్ని గెలుచుకున్న నీరజ్ చోప్రాతో పాటు 3000 మీటర్ల స్టీపుల్ ఛేజర్ అవినాష్ సాబ్లే, 2002 ఆసియా క్రీడల్లో షాట్‌పుట్ బంగారు పతక విజేత బహదూర్ సింగ్ సాగులు మరో ఇద్దరు పురుష సభ్యులుగా నియమితులయ్యారు. ఎఎఫ్ఐ గత కమిషన్‌కు సాహూ చైర్మన్‌గా పనిచేశారు. సరైన ప్రక్రియ తర్వాత ఎన్నికలు నిర్వహించామని ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా పనిచేసి పదవీ విరమణ చేసిన ఎఎఫ్ఐ కోశాధికారి మధుకాంత్ తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి ఇతర నియమనిబంధనలను అనుసరించి ఐదుగురు సభ్యులు ఎన్నికయ్యారని అన్నారు. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌తో సంప్రదింపుల అనంతరం నీరజ్, సాబ్లే సహా నలుగురిని అథ్లెట్స్ కమిషన్‌సభ్యులుగా చేర్చినట్లు తెలిపారు. నీరజ్, సాబ్లే ఇద్దరూ ప్రస్తుతం అథ్లెట్లుగా కొనసాగుతుండటంతో అధిక సమయం కేటాయించలేమని అన్నారని, తర్వాత సభ్యులుగా కొనసాగేందుకు అంగీకరించారని అన్నారు.

## లాస్‌ఏంజెల్స్‌లో కార్చిచ్చు ..

లాస్‌ఏంజెల్స్ : లాస్ ఏంజెల్స్‌లో మంగళవారం మరో కార్చిచ్చు చెలరేగింది. తీరం వెంబడి నగరంలోని పసిఫిక్ పాలిసేడ్స్ పరిసరాల్లో చెలరేగిన కార్చిచ్చుతో పలు నివాసాలు దగ్ధమైన సంగతి తెలిసిందే. పదివేల మందిని ఖాళీ చేయాల్సిందిగా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఉదయం కార్చిచ్చు మొదలవగా, సాయంత్రానికి అధికారులు మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అల్టాడెనాలోని మంగళవారం సాయంత్రం 6.30గంటలకు మరో కార్చిచ్చు చెలరేగింది. ప్రముఖ హాలీవుడ్ నటులు సహా వ్యాపారవేత్తలు ఈ ప్రాంతంలో నివసిస్తుంటారు. హాలీవుడ్ నటులు టామ్ హాంక్స్, రీస్ విథర్స్పూన్, స్పెన్సర్ ప్రాట్, హెడీ మోంటాగ్‌ల నివాసాలకు మంటలు అంటుకున్నాయి. మరికొందరి నివాసాలను కూడా మంటలకు సమీపంలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. సుమారు 30,000 మంది నివాసితులను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాల్సిందిగా ఆదేశించామని కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ తెలిపారు. 13,000కు పైగా నివాసాలకు ముప్పు పొంచి వుందని అన్నారు. మరికొన్నిచోట్ల కూడా కార్చిచ్చులు పుట్టచ్చని అగ్నిమాపక శాఖ అధికారులు అంచనా వేస్తున్నారని అన్నారు. ప్రజలు రోడ్ల పైకి పరుగులు తీయడంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈ ప్రాంతంలో రహదారులు ఇరుకుగా ఉండటం, బలమైన గాలులు వీస్తుండటంతో మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. రాత్రి వేళల్లో ఇక్కడ గంటకు 100 మైళ్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. బలమైన గాలుల కారణంగా 28,300 నివాసాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని మేయర్ కార్యాలయం తెలిపింది.

### ఆడదోమలను మగదోమలతో చంపిస్తే - సరికొత్త ప్రయోగం..!

ఆస్ట్రేలియా : దోమకాటు వల్ల వ్యాపిస్తున్న ప్రాణాంతక వ్యాధుల నుండి ప్రజలను కాపాడేందుకు ఆస్ట్రేలియాలోని మాక్వేరీ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు సరికొత్త ప్రయోగం చేశారు. ముఖ్యంగా వ్యాధులు సోకడానికి ప్రధాన కారణమైన ఆడ దోమలకు చెక్ పెట్టేలా శాస్త్రవేత్తలు కొత్త ప్రయోగంతో ముందుకొచ్చారు. ఉష్ణమండల ప్రాంతాల్లో దోమకాటు వల్ల డెంగీ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలుతున్నాయి. వాటి కట్టడి కోసం ఆస్ట్రేలియాలోని మాక్వేరీ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు సరికొత్త ప్రయోగం చేశారు. మనుషులను కుట్టే ఆడ దోమలతో సంభోగం జరిపే మగ దోమల వీర్యాన్ని విషపూరితం చేయాలని ఇలా చేయడం వల్ల పురుగుమందుల్లా ఇతర ప్రయోజనకర జాతులకు నష్టం జరగకుండానే దోమల బెడదను నివారించొచ్చని వెల్లడించారు. దీనికి సంబంధించి ఈగల్లో జరిపిన ప్రయోగంలో.. ఆడ ఈగల జీవితకాలం గణనీయంగా తగ్గిపోయినట్లు గుర్తించామన్నారు. అయితే దీనివల్ల మనుషులు, ఇతర జాతులకు ఎలాంటి హానిలేదని నిర్ధారించుకున్న తరువాతే ఆ ప్రయోగాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసే దిశగా ముందుకు వెళతామని స్పష్టం చేశారు.

## కోడి పందాల బరులను ధ్వంసం చేసిన తిరువూరు పోలీసులు



తిరువూరు నియోజకవర్గ ప్రతినిధి (నేటి శుభోదయ): తిరువూరు మండలం అక్కపాలెం ఎటు వంటి అనుమతులు లేకుండా సిద్ధం చేసిన కోడి పందాల బరులను ఏర్పాటు చేశారు అని తెలుసుకున్నా పోలీసులు ఆ గ్రామానికి వెళ్ళి ఎక్కడెక్కడ బరులు ఉన్నాయో వాటిని ధ్వంసం చేశారు.

## 2025 26 విద్యా సంవత్సరానికి గాను
## ఇంగ్లీష్ మీడియం లో సీట్ల కొరకు దరఖాస్తుల స్వీకరణ



మొయినాబాద్ జనవరి 09(**నేటి శుభోదయ**): ఎస్సీ ఎస్టీ బీసీ మరియు జనరల్ గురుకులాల్లో ఐదవ తరగతి ప్రవేశాలకు, ఎస్సీ ఎస్టీ గురుకులాల్లో ఆరో తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు ఉన్న ఖాళీలలో ప్రవేశాల కొరకు, టీజీఎస్డబ్ల్యూఆర్ ఈ ఐ ఎస్ గౌలిదొడ్డి మరియు అలుగునూరు సిఓఈ లలో 9వ తరగతి ప్రవేశాల కొరకు, టీ జి టీ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్ ఖమ్మం మరియు పరిగి ఎస్ఓఈ లలో ఎనిమిదవ తరగతి ప్రవేశాల కొరకు, టీజీఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్ రుక్మాపూర్ సైనిక స్కూల్ మరియు మల్కాజ్గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్లో ఆరవ తరగతి ప్రవేశాల గురించి కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల కళాశాల చిలుకూరు ప్రధాన ఆచార్యులు శ్రీ జి దేవేందర్ గారు తెలియజేశారు. దరఖాస్తులు స్వీకరించుటకు చివరి తేదీ.1 ఫిబ్రవరి 2025 పరీక్ష తేదీ 23 ఫిబ్రవరి 2025 సూచన: దరఖాస్తును http://tgcet.cgg.gov.in ద్వారా ఆన్లైన్లో మాత్రమే సమర్పించాలి. అప్లై చేసుకొనుటకు కావలసినవి- 1 కులము సర్టిఫికెట్ నెంబర్ 2 ఆదాయం సర్టిఫికెట్ నెంబర్ 3 ఆధార్ కార్డు నెంబరు 4 బర్త్ సర్టిఫికెట్ 5 ఫోటో అర్హత గల విద్యార్థిని విద్యార్థులు సకాలంలో దరఖాస్తులు సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు.

## ఏసీబీకి చిక్కిన మైనార్టీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు

### ఇల్లెందు మైనార్టీ గురుకుల పాఠశాలలో ఏసీబీ దాడులు.
### రెండు వేలు లంచం తీసుకున్న ప్రిన్సిపాల్, అటెండర్ అరెస్ట్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / ఇల్లందు , జనవరి 09, (నేటి శుభోదయ): ఇల్లందు మైనార్టీ గురుకుల పాఠశాలలో ఏసీబీ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. రూ. 2 వేలు లంచం తీసుకుంటూ ఉండగా మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ, అటెండర్ రామకృష్ణ ని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అదే పాఠశాలలో పని చేసే అవుట్ సోర్సింగ్ టీచర్ సంధ్యారాణి వద్ద రూ.2 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్గా ఏసీబి డియస్పి రమేష్ బృందం పట్టుకున్నారు. అవుట్ సోర్సింగ్ టీచర్ జీతం ఇవ్వాలంటే పదివేల రూపాయలు లంచం ఇవ్వాలని ప్రిన్సిపాల్ డిమాండ్ చేయడంతో, రూ. రెండు వేలకు ఒప్పుకోవడంతో ఏసీబి అధికారులను అవుట్ సోర్సింగ్ టీచర్ ఆశ్రయించారు. టీచర్ వద్ద రూ. రెండు వేలు తీసుకుంతండగ ఏసీబి అధికారులు ప్రిన్సిపాల్ కృష్ణ, అటెండర్ రామకృష్ణను అరెస్టు చేశారు.

## ఝాన్సీ రాణి లక్ష్మీబాయ్ సంక్రాంతి ముగ్గుల పోటీలను
## వీక్షించిన జనసేన పార్టీ నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమకుమార్




సాధనాల వీరేంద్ర(**నేటి శుభోదయ**): కూకట్పల్లి జనవరి 09, 2025.: ఈ రోజు కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ 4వ ఫేస్ సిద్ధి వినాయక దేవాలయ ప్రాంగణంలో జరిగిన సంక్రాంతి ముగ్గుల పోటీల కార్యక్రమమునకు ఝాన్సీ రాణి లక్ష్మీబాయ్ అసోసియేషన్ సభ్యులు ఎమ్ .వరలక్ష్మి, ఎన్ . సులక్షణ మరియు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కూకట్ పల్లి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మరియు 114 డివిజన్ బిజెపి కంటెస్టెడ్ కార్పొరేట్ ప్రియతం రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ముత్యాల ముగ్గులను వీక్షించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ తెలుగు వారి సంస్కృతి , సాంప్రదాయాలైన ముగ్గుల పోటీలను నిర్వహించి మహిళలను మరియు భావితరాల బాలికలను ప్రోత్సహిస్తు బహుమతులను అందజేస్తున్న కమిటీ సభ్యులు అందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ కలిగినిడి ప్రసాద్ అడబాల షణ్ముఖ పోలబోయిన శ్రీనివాస్ , పాదం సూర్య, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు







## వైయస్సార్సీపీని వీడి జనసేనలోకి 25 కుటుంబాలు చేరిక

### జనసేన సమన్వయకర్త కొంజేటి రాయల్ ఆధ్వర్యంలో 25 కుటుంబాలు వైసీపీలో చేరిక



(**నేటి శుభోదయ**): 9 జనవరి పలనాడు జిల్లా వినుకొండ : వినుకొండ నియోజకవర్గం వినుకొండ మండలం గోకనకొండ ఎస్సీ కాలనీ నందు ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి నక్క రమణరావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను రాయల్ చేతులు మీదగ వైసిపి వీడి 25 కుటుంబాలు జనసేన పార్టీ కండవులు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గ జనసేన పార్టీ అధికార ప్రతినిధి పారెళ్ళ అభిమన్యు ,వినుకొండ మండల అధ్యక్షుడు గండికోట మణికంఠ , శావలపురం మండల అధ్యక్షుడు అడపాల అనిల్ కుమార్ ఆకుల వారి నీటి సంఘం ప్రెసిడెంట్ వల్లెం వెంకటేశ్వర్లులు, గద్దల సుమంత్,అమర్తపుడి పెద్ద రూబెన్,గద్దల ఇసాక్,గద్దల పాలయ్య,గద్దల విల్సన్ ,అమర్తపుడి తిరుపతయ్య ,అమర్తపూడి రాంబాబు,గద్దల రవికుమార్ ,గద్దల కోటయ్య ,గద్దల బాబు లోయ బాబు, పాలెపోగు పవన్ కుమార్,అమరతబడి మీసయ్య,గద్దల ఆదం బాబు మరియు జనసేన పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం

### కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు మండ్లి రాములు



(**నేటి శుభోదయ**): జనవరి-09: ఆమనగల్లు:నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో మరియు వనపర్తి జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి వెళ్తున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క మరియు తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం రాష్ట్ర కన్వీనర్,నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ మండల అధ్యక్షుడు మండ్లి రాములు ఆధ్వర్యంలో ఆమనగల్లు మండల కేంద్రంలోవారినిశాలువాలతో సన్మానించి ఘన స్వాగతం పలకడం జరిగింది. కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఇన్ని చెల్లిష్తున్నా... ఇంకా నేను ఇన్కమ్ టాక్స్ కట్టాలా..

సాధనాల వీరేంద్ర(**నేటి శుభోదయ**): కూకట్పల్లి జనవరి 09, 2025:

ఇన్ని చెల్లిష్తున్నా??? ఇంకా నేను ఇన్కమ్ టాక్స్ కట్టాలా???

అయినా నేను ఇంకా పన్ను చెల్లించాలా? ఎందుకు.?

నేను 30 రోజులు పనిచేశాను. జీతం ఇచ్చారు!

జీతం ఇచ్చారు., ఆదాయపు పన్ను అన్నారు.

ఇచ్చాను.

ప్రొఫెషనల్ ట్యాక్స్ అన్నారు,

ఇచ్చాను

మొబైల్ కొనుగోలు పై పన్ను అన్నారు!

ఇచ్చాను!

రీఛార్జ్ చేశా పన్ను ఇచ్చా!

డేటా పన్ను ఇచ్చా!

విద్యుత్తు పన్ను ఇచ్చా!

ఇంటి పన్ను ఇచ్చా!

టీవీ బిల్లు పై పన్ను!

పిల్లల ఫీజుల పై పన్ను!

అన్నీ ఇచ్చాను!

కారుకి పన్ను అన్నారు!

ఇచ్చాను!

పెట్రోలు పై పన్ను అన్నారు!

చెల్లించా!

'సేవ' అన్నారు!

పన్ను ఇచ్చాను!

రోడ్డుపై పన్ను అన్నారు!

ఇచ్చాను!

'టోల్ పై' పన్ను! ఇచ్చాను!

ఆపై లైసెన్స్ మేడ్ 'ట్యాక్స్' వచ్చింది!

ఇచ్చాను!

కిక్కురుమనకుండా అన్నీ ఇచ్చాను!

తప్పు చేస్తే పన్ను! చెల్లించా!

రెస్టారెంట్లో తిన్నా! పన్ను చెల్లించా!

పార్కింగ్ పన్ను చెల్లించా!




నీరు తీసుకున్నా! పన్ను చెల్లించా!

ఇంట్లో కసువు బయట వేసేందుకు పన్ను చెల్లించా!

టాయ్లెట్ నుండి వేస్ట్ సేవాజ్ అన్నారు! దానికి పన్ను చెల్లించా!

తినేందుకని కార్డుమీద సామానులు కొనుక్కున్నా! పన్ను చెల్లించా!

రేషన్ కొనుగోలు చేశా! పన్ను చెల్లించా!

బట్టలు కొనుగోలు చేశా! పన్ను చెల్లించా!

పుస్తకాలు తీసుకున్నా! పన్ను ఇచ్చా!

మరుగుదొడ్డికి వెళ్లా! పన్ను చెల్లించా!

మందులు తీసుకున్నా! పన్ను చెల్లించా!

గ్యాస్ ఇచ్చారు! పన్ను చెల్లించా!

వందల కొద్దీ వస్తువులు తీసుకుని పన్ను కట్టి, ఫీజులు, బిల్లులు, వడ్డీలు కట్టి, ఎక్కడో ఫైన్లు, లంచాల పేరుతో డబ్బులు చెల్లించి, పొరపాటున ఏ డ్రామా నో ఆడి, ఇంతా అంతా 'ఆదా' చేసి మరీ మీకు పన్ను కట్టా!

కానీ ఆ జీతం నుండి ఎన్నిసార్లు పన్ను చెల్లించాలి? ఎవరయినా జవాబు చెప్తారా?

మేము జీవితాంతం పని చేసి, పన్నులు కట్టిన తర్వాతకూడా!

మాకు సామాజిక భద్రత లేదు. ఉచిత వైద్య సౌకర్యం లేదు, అధ్వాన్నమైన రోడ్లు, వీధి దీపాలు వెలగవు, గాలి కాలుష్యం, నీరు కాలుష్యం, పండ్లు, కూరగాయలు, ఇలా అన్నీ విషపూరితమైనవి, ఆసుపత్రుల చికిత్సలు అందనంత ఖరీదైనవి,

ముసలి వాడినయేంతవరకు పన్ను కట్టి పన్ను మీదపన్నులు కట్టి చేసిన సర్వీసు లో ఆదా చేసుకుని పింఛను తీసుకుంటే దానిమీద కూడా పన్ను అన్నారు! అది కద్దున్నా!

నా శవాన్ని తగలబెట్టేందుకూ పన్నా?

ప్రతి సంవత్సరం పెరిగే ద్రవ్యోల్బణం కూడా మమ్మల్ని దెబ్బతీస్తుంది, అకస్మాత్తుగా వచ్చే ఖర్చులు, ప్రమాదవశాత్తు ఊహించని విపత్తులు, వాటిల్లో ప్రతిచోటా కూడా మీకు పన్నులు! మాకు అప్పులు!

కానీ!!!

ఈ డబ్బులన్నీ ఎక్కడికి పోతున్నాయి?

అవినీతిలోకి, ఎన్నికల్లోకి, ఉచితాలకి, ధనవంతుల సబ్సిడీల్లోకి, మాల్యా లాంటివారు దోచుకొని పారిపోవటానికి, ధనికుల ప్రకటించే మోసపూరిత 'దివాలాలు పూడ్చటానికి, స్విస్ బ్యాంకుల్లోకి, నాయకుల బంగ్లాలు, కార్లు, జీతాలు సౌకర్యాలకి, ఎమ్మెల్యేలను కొనడంలోకి, మాకు కథలు చెప్పి జండూ బామ్ రాయడానికి ఖర్చు పెట్టారు.

ఇప్పుటికైనా చెప్పండి, దొంగ ఎవరో?

మనమంతా కూడా ఈ దేశస్థులమే! అయినాసరే, ఎంతకాలం అయినా ఇలాగే జీవితాన్ని కొనసాగిస్తాము. కదా!

ఇది ఒక సామాన్యుడిగా నా ఆవేదన. ??.

ప్రపంచవ్యాప్తంగా జిఎస్టి వసూలు చేస్తున్న 175 దేశాలలో 28% జిఎస్టి స్లాబ్ ఉన్న ఏకైక దేశం మన దేశమే!

ఇంత భయంకరంగా పన్ను వసూలు చేస్తున్నప్పటికీ దేశ చరిత్రలో ఎన్నడూ లేనంత అప్పు దేనికి చేసినట్లు???

హెల్త్ ఇన్సూరెన్స్ మీద 18%

లైఫ్ ఇన్సూరెన్స్ మీద 18%

మెడిసిన్ మీద 12%

మెడికల్ సర్వీస్ మీద 12%

బహిష్టు సమయంలో మహిళలు ఉపయోగించే సానిటరీ ప్యాడ్స్ మీద 12%

బట్టల మీద 12%

చెప్పులు మీద 12%

పాప్కార్న్ మీద 18 %

పాతకారుల అమ్మకం మీద 18%

ఉద్యోగ రుసుము మీద 18 %

పాల మీద 5%

పెరుగు మీద 5%

పన్నీర్ మీద 5%

బంగారు కొనుగోలు మీద 3%

ఎలక్ట్రానిక్ అండ్ ఎలక్ట్రిక్ మీద 28%

మోటార్ వెహికల్స్, కార్స్ అండ్ బైక్స్ మీద 28%

స్టీల్ మీద 18%

ఐరన్ మీద 18%

సిమెంట్ మీద 28%

ఫ్లోరింగ్ టైల్స్ మీద 5%

వాల్ టైల్స్ మీద 28%

ఇలా వ్రాసుకుంటూ పోతే మొత్తం ఎన్నడూ లేనంతగా పన్నులు వసూలు చేస్తున్నారు! అయినప్పటికీ మనదేశంలో పేదరికం, ఆహారపు కొరత, అప్పులు! పట్టి పిడిస్తున్నాయి! ఎవరిది లోపం! పాలకులదా! ప్రజలదా!స్వాతంత్ర్యం రాకముందు మనదేశ సంపదను బ్రిటీష్ వాళు ౖకొల్లగొట్టారు అని చరిత్రలో రాసారు! ఇప్పుడు మనకు స్వాతంత్ర్యం వొచ్చింది! రాజ్యాంగం అమలులో వుంది! మనదేశాన్ని కొల్లగొడు తున్నదేవరు? అనేది పెద్ద ప్రశ్న!

ఇన్ని చెల్లిష్తున్నా ఇంకా నేను ఇన్కమ్ టాక్స్ కట్టాలా?

## డ్రగ్స్, సైబర్ నేరాల పై బాలానగర్ పోలీసుల అవగాహన కార్యక్రమం...!



సాధనాల వీరేంద్ర(**నేటి శుభోదయ**): కూకట్పల్లి జనవరి 09, 2025: డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని బాలానగర్ సీఐ నర్సింహా రాజు అన్నారు. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని బాడీ గ్యారజ్ జిమ్ లో బాలానగర్ పోలీసులు డ్రగ్స్, సైబర్ నేరాలపై మంగళవారం సాయంత్రం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు ప్రమాదకరమన్నారు. ఈ ఆధునిక టెక్నాలజీ కాలంలో సెల్ ఫోన్ వినియోగం పెరిగిపోయిందని అన్నారు. ప్రతినిమిషం సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నామని, ప్రతిదీ కూడా సెల్ ఫోన్ తోనే లింక్ ఉండడంతో మన సెల్ ఫోన్ నెంబర్ కూడా మన బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డ్, ఆధార్ కార్డు, పెన్షన్, పౌరసరఫరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా మన సెల్ ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందని అన్నారు. దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఆయన తెలిపారు. సైబర్ నేరాల పట్ల, ర్యాగింగ్, సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలు డ్రగ్స్ వంటి తదితర అంశాల పై యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో మహిళలు, యువత టార్గెట్ చేసుకొని సైబర్ నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. యువత ఇంటర్నెట్ పరిమితికి మించి వాడకూడదని, సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారని తెలిపారు. అంతేకాక గుర్తు తెలియని వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీ ఏటీఎం, పిన్నెంబర్, సీవీవీ, బ్యాంకు ఖాతా తదితర వివరాలు కోరితే ఇవ్వరాదన్నారు. ఎవరైనా మీకు లాటరీ తగిలింది, కొంత డబ్బును సూచించిన బ్యాంకు ఖాతాలో జమచేయాలని ఫోన్ కాల్ వచ్చినా, ఏ విధంగా అయినా మీరు మీ బ్యాంకు ఖాతా నుండి డబ్బును కోల్పోతే వెంటనే సమీప పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎలాంటి ఆపద సమయంలో సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి లేదా 100 లకు ఫోన్ చేసి పోలీసులకు, ఇతర శాఖల యంత్రాంగం సేవలు పొందాలని ఆయన కోరారు. విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దు కొనాలని, ఉన్నత ఉద్యోగాలు సాధించాలని మహిళలపై చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలని ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హాజీ మియా, ఏఎస్ఐ ఆంజనేయులు, జిమ్ నిర్వాహకులు ఇనాయత్ ఖాన్, ఒమర్ షరీఫ్ ఇతరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో గతేడాది విషాదం నెలకొంది. లంగర్ హౌజ్ లో చైనా మాంజా దారం

సాధనాల వీరేంద్ర(**నేటి శుభోదయ**): కూకట్పల్లి జనవరి 09, 2025: హైదరాబాద్‌లో గతేడాది విషాదం నెలకొంది. లంగర్ హౌజ్ లో చైనా మాంజా దారం మెడకు చుట్టుకుని ఆర్మీ జవాన్ మృతి చెందాడు. లంగర్ హౌస్ ఫ్లై ఓవర్ వద్ద సైనికుడి మెడకు మాంజా చుట్టుకుని ప్రమాదం జరిగింది.విధులు ముగించుకుని బైక్ పై ఇంటికి వెళ్తున్న సైనికుడికి ఈ ప్రమాదం జరిగింది. మాంజా మెడకు చుట్టుకోవడంతో సైనికుడికి తీవ్రగాయాలు అయ్యాయి. అతడ్ని స్థానిక ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ సైనికుడు కోటేశ్వరరావు మృతి చెందాడు.

### చైనా మాంజా బాధితులు..

తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రామవరంలో నిషేధిత చైనా మాంజా ద్విచక్ర వాహనదారుడి మెడకు చుట్టుకోవడంతో అతని మెడకు తీవ్రంగా గాయమైంది. ఈ ఘటనలో రక్తస్రావం అధికంగా కావడంతో గాయపడిన వ్యక్తి పరిస్థితి విషమంగా మారింది. స్థానికులు అతనిని కొత్తగూడెంలోని ఆసుపత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కోసం తర్వాత హైదరాబాద్‌కి తరలించారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ చైనా మాంజా బాధితులు చాలా మంది ఉన్నారు. ఈ చైనా మాంజా మెడకు చుట్టుకుని ఏటా పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నారు.

### రాజ్యమేలుతున్న చైనా మాంజా

సంక్రాంతి అంటే నగరంలో పతంగులే గుర్తుకు వస్తాయి. ఈ పండగకు వారంరోజుల ముందు నుంచే చిన్నా, పెద్దా అన్న తారతమ్యం లేకుండా గాలిపటాలను ఎగరవేసేందుకు ఆసక్తి చూపిస్తారు. గతంలో ఈ పతంగులను ఎగరేసేందుకు కాటన్ మాంజాను వాడేవారు. పోటీ పెరగడంతో మాంజా దారానికి గాజు పిండి, సాబుదానా(సగ్గుబియ్యం), గంధకం, రంగులు వేసి మాంజాను తయారు చేసేవారు. కానీ ప్రస్తుతం మార్కెట్‌లో ప్రమాదకరమైన'చైనా మాంజా' రాజ్యమేలుతోంది.



### పక్షులకూ హానీ..

పతంగుల మాంజా వల్ల పక్షుల మీద గాయాలు, మరణాలు మరీ ఎక్కువగా జరుగుతున్నాయి. గాలిలో స్వేచ్ఛగా ఎగరే పక్షులు చైనా మాంజా తగిలి గాయపడటం అనివార్యం అవుతోంది. ఈ కారణంగా పక్షుల సంరక్షణకు ప్రాధాన్యత కల్పించి చైనా మాంజాను పూర్తిగా నిషేధించడంపై మరింత కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. క్రాంతి పండుగ సందర్భంగా పతంగులు ఎగరేసేవారు చైనా మాంజా వినియోగానికి దూరంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు. చైనా మాంజా వల్ల తలెత్తే ప్రమాదాలను నివారించేందుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆన్‌లైన్ ప్లాట్‌ఫార్మ్‌లు , మార్కెట్‌లో ఈ నిషేధిత మాంజా విక్రయాన్ని నియంత్రించేందుకు అధికారాలు మరింత చురుకుగా ఉండాలని కోరుతున్నారు.

### ఫిర్యాదు చేయండిలా..

అయితే.. రాష్ట్ర ప్రభుత్వం 2017, జూలై 11న ఈ చైనా మాంజాను నిషేధించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం అమ్మినా, కొనుగోలు చేసినా నేరమే. చైనా మాంజాను అమ్మితే ఏడేళ్ల జైలు, రూ.10 వేల జరిమానా విధిస్తారు. ఈ చైనా మాంజాను అమ్మినా, కొన్నా నేరమే.ఎవరైనా చైనా మాంజా అమ్మితే ఫిర్యాదు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వివరించారు.

## శరవేగంగా ఆమనగల్లు సి.హెచ్.సి నూతన భవన నిర్మాణ పనులు




(**నేటి శుభోదయ**): జనవరి-09 ఆమనగల్లు:నాలుగు మండలాల ప్రజల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం సుమారు పదిహేడున్నర కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన ఆమనగల్లు ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవన సముదాయనిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.కల్వకుర్తి ఎమ్మెల్యే, ఆసుపత్రి అభివృద్ధి కమిటి చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో ఆసుపత్రి మొదటి అంతస్తు స్లాబ్ నిర్మాణానికి కెఎన్ఆర్ సేవాదళం అధ్యక్షుడు మెకానిక్ బాబా తో పాటు ఆసుపత్రి వైద్య సిబ్బంది సమక్షంలో డి.ఇ. రవీందర్ పూజలు నిర్వహించి స్లాబ్నిర్మాణపనులను ప్రారంభించారు. వచ్చే ఆరు నెలలో ఈ ఆసుపత్రి మొత్తం మూడు అంతస్తులతో అధునాతన వసతులతో అందుబాటులోకి తేవడానికి మన శాసనసభ్యులు అయిన కసిరెడ్డి నారాయణరెడ్డి శాయశక్తులా కృషిచేస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు.

## ట్రాలీ ఓనర్స్, డ్రైవర్స్ కి అవగాహన కార్యక్రమం

### పాల్వంచ డి బీమ్ సింగ్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / పాల్వంచ , జనవరి 09, (నేటి శుభోదయ):36 వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవముల లో భాగంగా గురువారం డి బీమ్ సింగ్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ( ఆర్టిఏ చెక్ పోస్ట్ పాల్వంచ) ఆధ్వర్యంలో పాల్వంచ లో ట్రాలీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా డ్రైవర్స్ కు పలు సూచనలు సలహాలు అందించారు. వాహనం నడిపేటప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలు మరియు నియమాలను, ట్రాఫిక్ రూల్స్ ను వారు వివరించారు. రోడ్డు మీద వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ ని పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు తెలిపారు. దీని ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చు అని పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి . ఉమర్ ఫరూక్, కానిస్టేబుల్ నవీన్, మరియు డ్రైవర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్, ఉపాధ్యక్షుడు సుధాకర్, జనరల్ సెక్రెటరీ యాకోబ్ రెడ్డి పాల్గొన్నారు.



## జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో అగ్ర బాగాన ఉంచాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్



మహబూబాబాద్(నేటి శుభోదయ): జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో జిల్లా అగ్ర బాగాన ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ ఆదేశించారు. గురువారం ఐ.డి.ఓ.సి.లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులతో జరిపిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి నెలలో జరిగే ఆశా మీటింగ్ లకు ప్రోగ్రాం అధికారులు విధిగా హాజరై తమకు సంబంధించిన కార్యక్రమాల అమలుపై విశ్లేషించి, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన పెంపొందించాలని సూచించారు. మహబూబాబాద్ జిల్లాలో సిజేరియన్ కాన్పుల శాతం ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తపరుస్తూ తల్లుల సమావేశంలో నార్మల్ డెలివరీ పై అవగాహన కల్పించాలని, దానికి తగినట్లుగా గర్భిణిగా ఉన్నప్పుడు యోగా నేర్పించాలని ముఖ్యంగా మొదటి సారి గర్భం దాల్చిన స్త్రీల యొక్క ఇంటిలోని పెద్దవారికి నార్మల్ డెలివేరి వల్ల కలిగే లాభాల పైన అవగాహన కలిపించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఇచ్చే మందులను ఉపయోగించుకునేలా చూడాలని ఆమె పేర్కొన్నారు. ఎన్సిడి ప్రోగ్రాం లో భాగంగా అందరినీ ఫాలోఅప్ చేసి మందులు వాడెలా చూడాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యాధికారులు, టీబీ లక్షణాలున్న వారిని గుర్తించి తెమడ పరీక్ష చేయించి ఒకవేళ వ్యాధి నిర్ధారణ అయితే అటువంటి వ్యక్తులకు పూర్తి చికిత్సను అందించాలని అన్నారు. ఈ సమావేశములో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రమీల రావు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మి నారాయణ, డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి డాక్టర్ శ్రవణ్, డాక్టర్ విజయ్ కుమార్ డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, మంగమ్మ, నీలోహన, గీత, కే . వి.రాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కంటి ఆపరేషన్స్ కు 42 మందిని పంపించే వాహనాని కి జెండా ఊపి ప్రారంభించిన పర్యావరణ ప్రేమికులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం, జనవరి 09, (నేటి శుభోదయ): మారుతి నర్సింగ్ కళాశాల వద్ద 42 మందికి కంటి చూపు ఆపరేషన్స్ కొరకు పుష్పగిరి కంటి ఆసుపత్రి హైదరాబాద్ క వెళ్ళే వాహనానికి జెండా ఊపి ప్రారంభించిన పర్యావరణ ప్రేమికులు లయన్ డాక్టర్ గోళ్ళ భూపతి రావు, లయన్ జి. శివ శంకర్ రావులు. ఇప్పటి వరకు 742 మందినీ కంటి ఆపరేషన్లు చేయుట కు పంపగా 736 మందికి కంటి ఆసుపత్రి లో ఆపరేషన్స్ విజయవంతం గా నిర్వహించి అందరికీ కళ్లజోళ్లు జిల్లా కలెక్టర్ ద్వారా ఉచితంగా పంపిణీ చేయటం జరిగినది. ఈ బృహత్తర కార్యక్రమాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ , మారుతి నర్సింగ్ కళాశాల, లయన్ క్లబ్ మరియు వాసవి క్లబ్ యూఎస్ఏ వారి సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్ర్యమాని కి ఎంతో శ్రమించి విజయ వంతం చేయటం లో తనదైన ముద్రను వేశారు లయన్ డాక్టర్ యెస్ ఎల్. కాంతా రావు, అధ్యక్షులు, రెడ్ క్రాస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లయన్ వేగి సూర్య నారాయణ స్టేట్ రెడ్ క్రాస్ కౌన్సిల్ మెంబర్, సీతారాం రెడ్డి, సెక్రటరీ, నర్సింగ్ స్టాఫ్ ,విద్యార్థినులు మరియు కంటి ఆపరేషన్ కొరకు వెళ్ళే వారి బంధువులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంతా రావు మాట్లాడుతూ 742 మందికి నేత్రదానం చేయడం అదృష్టంగా భావిస్తున్నాను అదేవిదంగా ఈ కార్యక్రమాని కి సహకరించి న అందరికీ కృతజ్ఞతలు తెలియ చేసారు.

## సహకార సంఘాల బలోపేతంతో ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చు

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్(నేటి శుభోదయ): సహకార సంఘాల బలోపేతంతో ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి సహకార అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సహకార సంఘాల బలోపేతం ద్వారా ఆర్థిక పరిపుష్టి సాధించవచ్చని, ప్రభుత్వం సహకార సంఘాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ మల్టీ పర్పస్ కోపరేటివ్ సొసైటీ ల ద్వారా క్షేత్రస్థాయిలో వ్యవసాయం, పాడి పరిశ్రమ, మధ్య పరిశ్రమ, గీతా పరిశ్రమ, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, జన్ ఔషధం వేరు హౌస్, పాల శీతల కేంద్రాలు, బీసీ కార్పొరేషన్ ఇతర కార్పొరేషన్ల, సొసైటీల ద్వారా జరిగే పథకాల అమలు తోపాటు మరింత వ్యాపార అభివృద్ధి కోసం ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తూ సంఘాలను చైతన్య పరుస్తుందని అన్నారు, జిల్లాలో కామన్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించి సేవలను అందిస్తున్నట్లు తెలిపారు, సహకార సంఘాల అభివృద్ధి కోసం జాయింట్ వర్కింగ్ కమిటీ వేసి సంబంధిత అధికారులను సభ్యులుగా చేర్చి పూర్తిస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు, సంబంధిత శాఖల అధికారులు వారి ఆధ్వర్యంలో నిర్వహించే సొసైటీలు కార్యక్రమాలను విస్తృతపరిచి సంఘాలను బలోపేతం చేయాలని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు)లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కే.వీరబ్రహ్మాచారి, డిసిడిసి కన్వీనర్, డిసిఓ ఎన్.వెంకటేశ్వర్లు, డిఏఓ విజయనిర్మల, జడ్పీ సీఈవో పురుషోత్తం, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఎక్సైజ్ శాఖ అధికారి కిరణ్, డిసిబిబి రజిత, విజయ డైరీ ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యనందించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో

మహబూబాబాద్/మరిపెడ(నేటి శుభోదయ) : పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో



విద్యనందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో ఆదేశించారు. గురువారం మరిపెడ మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్, (బారులు) మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ స్కూల్ (బాలికలు) లను ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆయన స్టోర్ రూమ్, కిచెన్ గది, టాయిలెట్స్, క్లాస్ రూమ్స్ స్టడీ రూమ్స్ పరిసరాలను పరిశీలించారు, తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి నడుస్తున్న కామన్ డైట్ మెనూ ప్రకారం భోజనం అందించాలని సంబంధిత హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లను ఆదేశించారు, పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య బోధనలు అందించాలని, రాత్రి సమయాలలో విద్యుత్ అంతరాయం రాకుండా చూడాలని, స్వచ్ఛమైన ఆర్వో ప్లాంట్ వాటర్ నీరు అందించాలని, షెడ్యూలు ప్రకారం విద్యార్థిని, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, విద్యతోపాటు మానసిక వికాస తరగతులు, క్రీడలు, సాంస్కృతిక, కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు.

# ఎమ్మెల్యే ఆదేశాలు హుళక్కేనా..!

## చిన్నగూడూరు ఉగ్గంపల్లి మధ్య ఉన్న ఆకేరు వాగు నుండి ఇసుక తవ్వకాలు నిబంధనలు పాటించని ఎమ్మార్వో చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్



మహబూబాబాద్/చిన్నగూడూరు(నేటి శుభోదయ) : జిల్లా లోని చిన్న గూడూరు ఉగ్గంపల్లి మధ్య ప్రవహిస్తున్న ఆకేరు నుండి ఇసుక తవ్వకాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇటీవల డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ఇసుకతవ్వకాలను తక్షణమే నిలిపివేయాలని చిన్నగూడూరు మండల అధికారులకు ఆదేశాలు జారీ చేసిన పట్టించుకోవడం లేదని స్థానిక రైతులు ఆరోపణలు చేస్తున్నారు. గత డిసెంబర్ నెలలో అడ్డు అదుపు లేకుండా, ఇసుక ట్రాక్టర్లు ఆకేరు వాగు నుండి ఇసుక తవ్వకాలను వారం రోజులుగా తవ్వకాలు నిర్వహించారు. తవ్వకాలు నిర్వహిస్తున్న దాన్ని రైతుల విజ్ఞప్తి మేరకు డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్, చిన్న గూడూరు మండల ఎమ్మార్వో, ఎస్సై మిగతా అధికారులతో సమావేశం జరిపి ఇసుక తవ్వకాలను నిలిపివేయాల్సిందిగా ఆదేశాలు జారి చేశారు. గత మూడు రోజులుగా 8, 9 ట్రాక్టర్లు పర్మిషన్లు పేరిట ఆకేరులో ఉన్న ఇసుక తవ్వకాలను మొదలుపెట్టారు. ఆకేరు కట్ట తగ్గిపోయి నీళ్లు కిందికి వెళ్లిపోవడంతో ఆకేరులో ఉన్న నీళ్లు లేకుండా క్రిందికి వెళ్ళాయి. ఆకేరు కట్ట తెగిపోవడంతో నిల్వ ఉండాల్సిన నీళ్లంతా కిందికి వెళ్లిపోవడం జరిగింది. ఆకేరులో ఉన్న నీళ్లు అడప, దడపా ఉండటంతో ఆ నీళ్లతో రైతులు 20 నుండి 30 గుంటల వరకు రైతులు సాగు చేసుకుంటున్నారు. నీళ్లు లేక రైతులు ఇబ్బంది పడుతుంటే, ఎమ్మార్వో మాత్రం తనకు ఇష్టం వచ్చినట్టు, కూపన్ల పేరిట పరిమిషన్లు ఇస్తున్నారు. పరిమిషన్ ఇవ్వాలంటే వాటర్ స్టోరేజ్ ఎంత ఉంది. వాటర్ స్టోరేజ్ ను బట్టి మైనింగ్ అధికారుల చేత మెజర్మెంట్ తీసుకొని, పర్మిషన్ ఇవ్వాలా..,ఇవ్వద్ద అనేది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. అదేమి లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా, అడ్డగోలుగా, ప్రభుత్వం మెయిన్ రోడ్డు నుండి ఆకేరు వాగు వరకు ఇసుక తవ్వకాల కోసమే రోడ్డు పోసినట్టు, పొలాల నుండి ఇసుక తవ్వకాలు నిర్వహిస్తున్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, డోర్నకల్ ఎమ్మెల్యే స్పందించి రైతులు పండించే పంటకు నీళ్లు అందే విధంగా చొరవ చూపాలని రైతులు వేడుకుంటున్నారు. ఇట్టి విషయంపై వివరణ కోసం చిన్నగూడూరు తహసీల్దార్ కు ఫోన్ చేయగా అందుబాటులో లేదని వచ్చింది.

# రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్



మహబూబాబాద్/కురవి (నేటి శుభోదయ) : రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. గురువారం కురవి మండల కేంద్రంలోని సుందరయ్య భవన్ లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మూడ్ శోభన్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ధరణి వల్ల 14 లక్షల మంది రైతులు రెవెన్యూ తప్పుల మూలంగా పాస్‌పుస్తకాలు పొందలేకపోయారు. సంవత్సరాలతరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని 'భూభారతి%-%2024' పేరు మార్పు చేసి ఇంత వరకు చట్టంపై గవర్నర్ ఆమోదించిన తరువాత గెజెట్ ప్రకటించాల్సివుంది. ఆతరువాత చట్టానికి రూల్స్ రూపొందించాలి. ఈ కార్యక్రమానికి కనీసం 3 నెలల సమయం పడుతుంది. సాగుదారుల హక్కులు నమోదు చేస్తామని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించినప్పటికీ భూభారతి చట్టంలోని 23 సెక్షన్‌లలో ఎక్కడా పేర్కొనలేదని, రాష్ట్రంలో 16 లక్షల మంది కౌలుదారులు, మరో 6 లక్షల మంది సాగుదారులు పట్టాదారులు లేకుండా సాగుచేస్తున్నారు. వీరికి సాగు హక్కు కల్పిస్తే ప్రభుత్వ పథకాలు, పంట రుణాలు, పంటల బీమా వర్తిస్తాయి. భూయజమానులతోపాటు, సాగుదారులకు హక్కులు కల్పించాలి. తహశీల్దార్, ఆర్‌డిఓ, కలెక్టర్, సిసిఎల్‌ఎ కార్యాలయాల వద్ద గతంలో జరిగిన లోపాలను సరిచేసే విధంగా మెమోరాండాలు ఇవ్వాలి. ట్రిబ్యూనల్ ఏర్పాటు, గ్రామ స్థాయిలో రెవెన్యూ అధికారుల నియామకానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి. సాగుభూములను, సాగేతరభూములను విడివిడిగా రిజిష్టరు తయారు చేయాలి. సాదాబైనామాలను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 9.12.2023 వరకు వచ్చిన ధరఖాస్తులను ఆమోదించాలి. అసైన్డ్ భూముల సమస్యలను రెగ్యులరైజ్ చేయాలి. ప్రభుత్వ భూములు(బంచరాయి, పోడు) సాగుచేస్తున్న పేదలకు పట్టాలు ఇవ్వాలి. దేవాలయ, వక్ఫ్, ధర్మాదాయ భూములు సాగుచేస్తున్న సాగుదారుల పేర్లు రెవెన్యూ రికార్డులో నమోదు చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రూ.2 లక్షల రుణ మాఫీలో ఇప్పటికి 60 శాతం మాత్రమే విడుదల చేశారు. ఇంకా దాదాపు 18 లక్షల మంది రుణమాఫీ కొరకు ఎదురు చూస్తున్నారు. 2024-25కు వానాకాలం, యాసింగికి కలిపి రూ.81,477 కోట్లులో రూ.44వేల కోట్లు మాత్రమే ఇచ్చారు. యాసింగి పంటలకు రుణాలివ్వాలి. రైతాంగ ఆత్మహత్యలకు కనీస మద్దతు ధర లభించకపోవడం, అప్పుల బారిన పడడం అని స్వామినాథన్ కమిషన్ గుర్తించింది. రైతన్న ఆత్మహత్యలు అరికట్టడానికి గత ప్రభుత్వం రైతు భరోసాను ప్రకటించింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతాంగ ఓట్లు ఆకర్షించడానికి కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతు భరోసాకు ఏటా ఎకరాకు రూ 15 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా వానాకాలం సీజన్ రైతు భరోసాకు ఎకరాకు రూ 7,500 ఇవ్వలేదు. ఇస్తారో లేదో స్పష్టత లేదు. అయితే రైతాంగం పంటలు సాగు చేయడానికి అప్పులు చేసి మరీ పెట్టుబడి పెట్టారు. వానాకాలం సీజన్ అయిపోయి రాష్ట్రంలో యాసంగి పంటలు సాగవుతున్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన హామీ రూ.15 వేలుని కాదని రూ.12,000 ప్రకటించడం అన్యాయం. రాష్ట్ర క్యాబినెట్ పునర్ ఆలోచించి రైతు భరోసా కింద ఏటా ఎకరాకు రూ. 15,000 అందించాలి. వానాకాలంలో రైతు భరోసా డబ్బులు రైతాంగం ఖాతాలో వేయాలి. కౌలు రైతుల గురించి క్యాబినెట్, అసెంబ్లీలో మాట్లాడకపోవడం విడ్డూరమని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకారం కౌలు రైతులకు ఏటా 12 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు అమ్మిన ధాన్యం బకాయిలు రూ.658 కోట్లు, బోనస్ రూ.423 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫ్రైవేట్ లో అమ్మిన ధాన్యంకు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు నల్లపు సుధాకర్, బొబ్బ వెంకట్ రెడ్డి, , సహాయ కార్యదర్శులు నబూరు మధు, మార్తినేని పాపారావు, బడవత్ బుజ్జి, కొత్త వెంకట్ రెడ్డి, పి పుల్లయ్య, జలంధర్, రమేష్, జక్కుల మల్లయ్య, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతా నియమాలను పాటించాలి

### మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ ఎం.సాయి చరణ్, వెంకట్ రెడ్డి



మహబూబాబాద్(నేటి శుభోదయ) : ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ ఎం.సాయి చరణ్, వెంకట్ రెడ్డిలు సూచించారు. రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని గురువారం మహబూబాబాద్ పట్టణంలోని జే ఎన్ టీ యూ కాలేజ్ విద్యార్థులకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ ఎం.సాయి చరణ్, వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించడం, జీబ్రా క్రాసింగ్ లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేయకుండ ఉండడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలంలలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, జనవరి 1 నుండి 31, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులు వద్ద ఆటో డ్రైవర్లు అధిక చార్జీలు వసూలు చేయొద్దు

### భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్వెక్టర్ సంగం వెంకట పుల్లయ్య.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం , జనవరి 09, (నేటి శుభోదయ): భద్రతా నియమాలు పాటిస్తే ప్రాణాలకు ముప్పు తప్పే అవకాశం ఉంటుందని తప్పకుండా అందరూ హెల్మెట్ ధరించి, భారీ వాహనాలు నడిపేటి వారు సీటు బెల్టు ధరించి ప్రయాణాలు సాగించాలని, రోడ్డు భద్రతా నిబంధనలు సూచనలు పాటిస్తూ ప్రయాణాలు కొనసాగించాలని భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దక్షిణ అయోధ్యగా పేరు పొందినటువంటి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తులకు గుడి అడ్రస్సు, పర్ణశాల వెళ్ళు వారికి, పాపికొండలు వెళ్ళు వారికి, భద్రాచలం పరిధిలో గల చార్జీల వివరాలు తెలియజేస్తూ, రేట్ల పట్టిక విడుదల చేయడం జరిగినది ఈ క్రమంలో అధిక ధరలు వసూలు చేయరాదని ఆటో డ్రైవర్లకు, టాటా మ్యాజిక్ డ్రైవర్లకు భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘ వెంకట పుల్లయ్య సూచనలు చేశారు... రవాణా శాఖ 36వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల లో భాగంగా యూనిట్ ఆఫీస్ భద్రాచలంలో లైసెన్సుల కోసం, వాహన రిజిస్ట్రేషన్ ల కోసం వచ్చినవారికి అందరూ విధిగా హెల్మెట్ ధరించాలని సీటు బెల్టు వినియోగించాలని భద్రత నిబంధనలు పాటించాలని, కారు ఓనర్లకు, టు వీలర్ యజమానులకు ఆటో డ్రైవర్లకు సూచనలు చేశారు.



## శరభయ్య హై స్కూల్ గ్రౌండ్ నందు నిర్వహించబడుతున్న సత్తెనపల్లి క్రికెట్ లీగ్ నీ ప్రారంభించిన శ్రీ కన్నా లక్ష్మీనారాయణ




సత్తెనపల్లి నియోజకవర్గం (నేటి శుభోదయ): 9 పల్నాడు జిల్లా సత్తెనపల్లి :





సత్తెనపల్లి పట్టణం. శరభయ్య హై స్కూల్ గ్రౌండ్ నందు నిర్వహించబడుతున్న సత్తెనపల్లి క్రికెట్ లీగ్ నీ ప్రారంభించిన . సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు. శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజల అభిప్రాయాలు మాకెంతో విలువైనవి

### ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్



మహబూబాబాద్(నేటి శుభోదయ) : ప్రజల అభిప్రాయాలు మాకెంతో విలువైనవని ఎస్పీ సుధీర్




రాంనాధ్ కేకన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ ఆదేశాల మేరకు తెలంగాణ పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయం సేకరణ. గురువారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో తెలంగాణ పోలీస్ సిటిజన్ ఫీడ్ బ్యాక్ పోస్టర్ ను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.., తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ పోలీస్ సేవలపై జిల్లా ప్రజల అభిప్రాయాలను సేకరించడం జరుగుతుందని, ఆవిష్కరణ జరిగిన పోస్టర్ నందు క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి లింక్ (https://qr.me-qr.com/aZMTxHDm) ఓపెన్ చేసి అందులో తెలుపబడిన విధంగా ఫిర్యాదులు, ఎఫ్.ఐ.ఆర్, ఈ-చలాన్ (ట్రాఫిక్ ఉల్లాంఘనలు ), పాస్ పోర్ట్ ధ్రువీకరణ, ఇతర అంశాల పై ప్రజలు తమ అభిప్రాయాలను తెలపాలని కోరారు. ప్రజల అభిప్రాయాలు తమకు ఎంతో విలువైనవని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డిఎస్పీ శ్రీనివాస్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ నరేందర్,ఎస్. బి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, డి.సి.ఆర్ బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,ఆర్.ఐ భాస్కర్, సోములు, సిబ్బంది శ్రీధర్, ఉపేందర్ పాల్గొన్నారు.

### లయోలా ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు
## ఘనంగా సంక్రాంతి సంబరాలు..





(నేటి శుభోదయ): 9 జనవరి జిల్లా వినుకొండ వినుకొండ :- ఆర్టీసీ డిపో ఎదురుగా ఉన్నటువంటి జీవాలయం ప్రాంగణంలోని లయోలా ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ బాల



సౌరయ్య ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరస్పాండెంట్ ఫాదర్. ప్రసాద్ హాజరయ్యారు. ముందుగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులుపలుసాంస్కృతికకార్యక్రమాలు నిర్వహించారు.



తెలుగుదనం ఉట్టిపడేలా పొంగళ్ళు పెట్టి చెరుకు గడలతోప్రాంగణాన్ని సుందరంగా అలంకరించారు. అనంతరం ఫాదర్ ప్రసాద్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా హైందవత్వాన్ని కలుపు కుంటూఒక మార్గదర్శకంగా మా ఈ లయోలా సంస్థ అడుగులు వేస్తూ భావితరాలకు స్ఫూర్తి దాయకంగా ముందుకు నడుస్తున్నామన్నారు. సంక్రాంతి అంటే సంతోషం ఇంటిలిపాది ఆనందంతో నిర్వహించుకునే పండుగ అన్నారు. సుదూరంగా ఉన్న కుటుంబ సభ్యులందరూ ఒకే చోట చేరి ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే పెద్ద పండుగ మకర సంక్రాంతి అన్నారు. అనంతరం బాల బాలికలు పతంగులు ఎగురవేశారు. చిన్నారులు తెలుగు సాంప్రదాయం ముట్టిపడేలా దుస్తులు ధరించి అలరించారు. భిన్నత్వంలో ఏకత్వం చాటే విధంగా కులమతాలకు అతీతంగా అందరూ పాల్గొని సందడి చేశారు. చివరిగా ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ జోసెఫ్ రాజా, ఫాదర్ ఆంటోనీ, టి. వీర , రాజేశ్వరి, మేరీ, లక్ష్మీ శైలజ, గురవయ్య మాస్టారు, బి. ప్రకాష్, విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సంక్రాతి సెలవుల్లో జాగ్రత్తలు పాటించాలి
### మహబూబాబాద్ జిల్లా సుదీర్ రాంనాధ్ కేకన్



మహబూబాబాద్(నేటి శుభోదయ) : సంక్రాంతి పండుగ సెలవులకు వెళ్లే వారు ఈ దిగువ తెలియజేసిన నిబంధనలుతూచతప్పక పాటించాలని మహబూబాబాద్ జిల్లా సుదీర్ రాంనాధ్ కేకన్ గురువారం ఒక ప్రకటనలో పలు సూచనలు చేశారు. ఊరు వెళ్లేటప్పుడు ఖరీదైన వస్తువులు ఉంచకుండా బ్యాంక్ లాకర్లో పెట్టుకోవాలి, ఊరెళ్తున్నామన్నా విషయాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేయొద్దు, డోర్స్ కు సెంట్రల్ లాకింగ్ సిస్టం వాడండి. గ్రామాలలోని ప్రజలు సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం ఇవ్వండి. సి.సి కెమెరాలు ఆన్లైన్లో ఎప్పటికప్పుడు చూసుకుంటు ఉండండి. అపరిచిత వ్యక్తులు వస్తే వారి సమాచారం పోలీస్ వారికి తెలియజేయవలెను, శివారు ప్రాంత కాలనీలలో తాళం వేసిన ఇండ్లను అపరిచిత వ్యక్తులు ఉదయం వేళ వెతకటం, రాత్రి వేళ చోరీలకు పాల్పడటం జరుగుతుంది. అట్టి వారిపై నిఘా ఏర్పాటు చేయవలెను, ఇరుగు పొరుగు వారిని ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పండి. పక్కింటి వారి ద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవడం మంచిది. ఇంట్లో కుటుంబ సభ్యులు వెళ్లగా ఉన్న మహిళలు, వృద్ధులు "అపరిచితులు" సమాచారం పేరుతో వస్తే నమ్మకండి. కాలనీల వారిగా " గస్తీ దళాలను ఏర్పాటు చేసుకోవాలి. తాళం వేసి ఊరు వెళ్లే ముందు మీ సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం అందించండి. పోలీస్ శాఖ వారికి దొంగతనాలపై అనుమానితుల సమాచారం అందించి దొంగతనాల నివారణకు సహకరించండి. ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వదలుచుకునేవారు మీ సమీప పోలీస్ స్టేషన్లను సంప్రదించండి. లేదా డయల్ 100 ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాధ్ కేకన్ కోరారు.

## తిరువూరులో మారుతీ నెక్సా కార్ల షో రూమ్ ప్రారంభం



తిరువూరు,జనవరి09(నేటి శుభోదయ):- ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం. తిరువూరు పట్టణం



సంతోష్ మారుతి నెక్షా కార్ల షోరూంను తిరువూరులో ప్రారంభించారు సెక్టార్ వన్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకట సత్యనారాయణ మరియు లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ గొల్లమందల శ్రీనివాసరావు. మారుతి కార్ల వినియోగ దారుల కోసం తిరువూరు పట్టణంలో మరొక నూతన షోరూం నెక్సా కార్ల అమ్మకాలను ఈరోజు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంతోష్ మారుతి నెక్షా రూరల్ మేనేజర్ మనోహర్ తిరువూరు బ్రాంచ్ మేనేజర్ బొల్లినేని నాగు నెక్సా ఎస్ఎం బెజ్జం వెంకట్రావు పాల్గొన్నారు.సంతోష్ మారుతి ఏదైనా బాడీ షాప్ మేనేజర్ డివి రావు వర్క్ షాప్ మేనేజర్ అశోక్ మరియు వినియోగదారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ రోషయ్యకు సన్మానం



మహబూబాబాద్/కురవి (నేటి శుభోదయ) : కురవి మండలనికి చెందిన గండమాల రోషయ్య గత 5 సంవత్సరాల నుండి వివిధ పత్రికలలో పనిచేస్తూ ఎన్6 జిల్లా ప్రతినిధిగా నియామకమైన సందర్బంగా గురువారం కురవి మండల కేంద్రంలో స్థానిక జర్నలిస్టులు ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా దాడుల నియంత్రణ కమిటీ కో కన్వీనర్ బేతమల్ల సహదేవ్, మండల ప్రధాన కార్యదర్శి తేజావత్ ప్రమోద్ నాయక్, జర్నలిస్ట్ లు కొప్పుల శ్రీనివాస్, పొన్నబోయిన వెంకన్న, తెలంగాణ ఉద్యమ కళాకారుడు పేర్ల గణేష్, కురవి సోషల్ మీడియా ప్రతినిధి దడిగల రవి తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీల ఐక్యతకు కృషి చేసిన మహనీయుడు రామా శ్రీనివాస్

### పద్మశాలీ సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు వేముల వెంకన్న

మహబూబాబాద్/కురవి(నేటి శుభోదయ) : పద్మశాలీల ఐక్యతకు,అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు రామా శ్రీనివాస్ అని రాష్ట్ర పద్మశాలీ సంఘం వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు,మహబూబాబాద్ జిల్లా బాధ్యులు వేముల వెంకన్న అన్నారు. గురువారం రాష్ట్ర పద్మశాలీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ రామా శ్రీనివాస్ ప్రధమ వర్ధంతి సందర్భంగా కురవి మండలం నేరడ గ్రామంలో అమ్మ ఫంక్షన్ హాల్ లో పద్మశాలి సంఘం గ్రామ అధ్యక్షుడు కొండబత్తుల సోమయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా రామా శ్రీనివాస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆకలితో అలమటించే పేద పిల్లలను అక్కున చేర్చుకుని ప్రతి రోజూ వారందరికీ భోజనం పెట్టిన మహనీయుడు రామా శ్రీనివాస్ అని అన్నారు.పద్మశాలీలు ఐక్యంగా ఉండాలనే సంకల్పంతో ఏకాభిప్రాయంగా కాకుండా ప్రజాస్వామ్య బద్ధంగా రాష్ట్ర పద్మశాలీ సంఘాన్ని ఎన్నుకోవాలనే ఉద్దేశ్యంతో గ్రామ గ్రామాన ప్రతి ఒక్కరి పద్మశాలీల జనాభా గణన చేసి వారికి ఓటు హక్కు కల్పించి ఎన్నుకునే విధంగా కృషి చేసిన మహనీయుడు రామా శ్రీనివాస్ అని కొనియాడారు.ఆయన సంఘానికి అందించిన సేవలు మరువలేనివని అన్నారు.మన మద్యలో ఆయన లేకపోవడం బాధకరం అన్నారు.



వర్ధంతి, జయంతిలు మనుషులకు చేయరని మహనీయులకు మాత్రమే చేస్తారని గుర్తు చేశారు. అంతటి మహనీయుని ప్రధమ వర్ధంతిని నేరడ గ్రామంలో జరుపుటకు కృషి చేసిన నేరడ పద్మశాలీ సంఘానికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు,జిల్లా ప్రధాన కార్యదర్శి అల్వాల రామకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెండెం రమేష్,కురవి మండల అధ్యక్షుడు దేవరశెట్టి మల్సూర్, పద్మశాలి సంఘం గౌరవ సలహాదారు కొండబత్తుల యాదగిరి,రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు, పట్టాభి లక్ష్మయ్య, కొండబత్తుల వెంకన్న, మిట్టకోల సత్యనారాయణ, ఉరుకొండ శ్రీరాములు, కాముని కుమారస్వామి, చిన్న గూడూరు మండల అధ్యక్షుడు దాసరి నరేందర్, కేసముద్రం మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, నర్సింహులపేట మండల అధ్యక్షుడు బత్తుల రమేష్, జిల్లా పాత్రికేయ సంఘం అధ్యక్షుడు కొండబత్తిని రవికుమార్, చిట్యాల వీరన్న,దిగిజర్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# నేడు అత్యంత పవిత్రమైన ముక్కోటి ఏకాదశి

### ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తరద్వార దర్శనం చేస్తే మహా పుణ్యం
### మహావాది సతీష్

మంథని, చేరాలరవీందర్ నేత, జనవరి -09( నేటి శుభోదయ): ప్రతి సంవత్సరం వచ్చే 24 ఏకాదశులలో ముక్కోటి ఏకాదశి ఎంతో పవిత్రమైనది. ఈ రోజున శ్రీమన్నారాయణ స్వామిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకుంటే అనంతమైన పుణ్యఫలం లభిస్తుందని శాస్త్రాల్లో చెప్పబడింది. పవిత్ర నది లో స్నానం చేసి నారాయణస్వామిని దర్శించుకోవాలి. భారతీయులు కాంతిని ఆరాధించేటటువంటి వారు. ప్రాఙ్ముఖంగా ప్రయాణించే వారు దేహంలో ఎప్పుడూ కూడా ఎడమ భాగాన్ని కుడి భాగం నియంత్రిస్తూ ఉంటుంది. వామ భాగం స్త్రీ సంబంధితమైన భాగం. ప్రేమ, పారమార్థిక దృష్టి, లౌకిక సుఖములు, ఆనందములు ఇవన్నీ కూడా ఉత్తర దిక్భాగంలో ఉంటాయి. వీటన్నింటినీ నియంత్రించేది ఎడమ భాగం. అలాగే మన దృష్టి కూడా నిరంతరం ఎడమ వైపుకే ప్రసరిస్తూ ఉంటుంది. ఉత్తరం దిక్కుకు ధనము, సంపద వంటి వాటికి ప్రాముఖ్యత ఉంది. అన్నిటి కంటే మించి ఈ విశాల విశ్వమంతా కూడా తన చుట్టూ తానూ తిరుగుతూ సూర్యుడి చుట్టూ తిరుగుతుంది.



ఈ విశ్వంలో ఉండే అంతర్భాగము ఆక్సిల్ అంటారు. దానిని అది దీనికి వ్యతిరేకంగా తిరుగుతూ ఉంటుంది. ఈ విశ్వము దక్షిణం వైపు నుంచి ఉత్తరం వైపుకు ఆంటీ క్లాక్వైస్ తిరుగుతూండగా అందులోని అంతర్భాగం ఉత్తరం వైపు నుంచి దక్షిణానికి క్లాక్వైస్ తిరుగుతుంది. "ప్రాగ్ ఆరభ్య దక్షిణేణ వర్తనం" మన హిందూ ధర్మంలో అందుకోసమే ఆలయానికి వెళ్తే ప్రదక్షిణ చేయాలి - ప్రాగ్ ఆరభ్య దక్షిణేన వర్తనం. ఉత్తరంగా, ఈశాన్యంగా, తూర్పుగా, ఆగ్నేయం, దక్షిణం ఇలా ప్రదక్షిణ చేస్తూ ఉంటాం. కనుక ఈ రెండింటి మధ్య ఉండే వైరుధ్యం వల్ల కలిగిన ఆకర్షణ శక్తి చేత మనం ఈ భూమి మీద అంటిపెట్టుకొని ఉన్నాం. దానికే భూమ్యాకర్షణ శక్తి అని పేరు. ఈ రోజున ఉత్తర దిగ్భాగ మార్గాన్ని అనుసరించి ఇంక రెండు మూడు రోజులలో సూర్యనారాయణ మూర్తి ఉత్తర దిగ్భాగంలో ప్రయాణం చేస్తూంటాడు. ఈరోజున మనం ఉత్తర దిగ్భాగంతో ప్రయాణం ప్రారంభం చేసినట్లయితే తప్పకుండా కైవల్యం లభిస్తుంది. ఈ భూమితో ఉండే ఆకర్షణ సంబంధిత సంబంధాలన్నీ కూడా తొలగిపోయి ఆ శ్రీమన్నారాయణ మూర్తిని చేరుకుంటాము. భవ బంధనాలన్నీ కూడా తొలగిపోతాయి. అనే రహస్యాన్ని కనుగొన్న ప్రాచీనులు ఈ అంశాలన్నీ కూడా శాస్త్రోక్తంగా చెప్తే అందరికీ అర్థం అవుతాయో లేదో అనే ఉద్దేశ్యంతో కథలను జోడించి విభీషణ శరణాగతి కథ, వైకుంఠ ఏకాదశి కథ, ముప్పది మూడు కోట్ల దేవతలతో ఆ స్వామి ఈనాడు మనకు దర్శనమిస్తాడు అని శాస్త్రాల్లో చెప్పబడింది. మూడు కోట్లతో రంగధాముని దర్శనమిస్తాడు. ఇలా చెప్పి ఆలయాల ప్రాముఖ్యత చెప్పబడింది. మన ప్రయత్నం కాకుండా గురువుతో ప్రయత్నం కావాలి. స్వప్రయత్నం కూడదు అంటుంది ధర్మము. కాబట్టి నారాయణుడే అటువంటి మనలో జ్ఞానమును ప్రేరేపించు వాడు. ఆయన ప్రపన్నుడు. అడిగిన వాళ్ళందరికీ కూడా ఆశ్రయం ఇచ్చే ప్రపన్నుడు. ఎవరిని రక్షించాలా? అని సంసిద్ధుడై ఉంటాడు. కాబట్టి ఉత్తర ద్వార దిశగా మనం ప్రయాణం చేస్తే తప్పకుండా కోరిన కోరికలు నేరవేరుతాయి. అన్నింటికంటే కోరవలసింది ఏమున్నది? ఈ లోకంతో భవ బంధనాల నుంచి విముక్తి. మోక్షము అంటే "ముచిల్ మోక్షణే" అని అర్థం. బంధనాలనుంచి ముక్తిని పొందడము, విముక్తిని కలిగించుకోవడము అని అర్థం. అందుకే ఉత్తర దిశ ఇంత ప్రాముఖ్యం కలది, ఇంతగా విశేషత ఈ పండుగకు ఉన్నది.

# శ్రీరామగిరి గ్రామంలో ఘనంగా ముక్కోటి ఉత్సవాలు

### వందలాది మంది భక్తులు తెప్పోత్సవ కార్యక్రమంలో....
### ఆలయప్రధాన అర్చకులు పురుషోత్తమాచార్యులు...



వి.ఆర్.పురం,ప్రతినిధి(నేటి శుభోదయ)జనవరి 9:అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం వరరామ చంద్రాపురం,మండలం శ్రీరామగిరి,గ్రామంలో కొండపై వెలసిన, శ్రీసీతారామసుందరచంద్రస్వామివారిదేవస్థానంలో ముక్కోటిఉత్సవాలు విజయవంతంగా! జరుగుతున్నాయి. వందలాది మందిభక్తులకుస్వామి వారిని దర్శించుకున్నారు.ప్రతిరోజూ వేరువేరు అవతారాలలో స్వామి వారు దర్శనమిచ్చారు.ఈ ఉత్సవాల సందర్భంగా, ఆలయ పరిసర ప్రాంతాలు భక్తులతో నిండిపోయి ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. నేడు సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటల వరకు గోదావరి నదిలో స్వామివారి తెప్పోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు.ఈ పర్వదినం సందర్భంగా గోదావరి నది ప్రత్యేకంగా అలంకరించబడింది.స్వామివారి విగ్రహాలను పుష్పాలతో అలంకరించిన తెప్పలపై ఉంచి నదిలో విహరింపజేస్తారు.ఈ దృశ్యం భక్తుల మనసులను ఆకట్టుకుంటుంది.భక్తులరద్దీకి అనుగుణంగా ఆలయ అధికారులు విస్తృతమైన ఏర్పాట్లు చేశారు.భక్తులు స్వామి వారి తెప్పోత్సవాన్ని సులభంగా వీక్షించేందుకు ప్రత్యేక ప్రదేశాలను











సిద్ధంచేశారు.రహధారులు,గోదావరి పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు.శ్రీరామగిరి చేరుకున్న భక్తులు ఈఅరుదైన వేడుకను చూసేందుకు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు.రేపు తెల్లవారు జామున 5 గంటలకు స్వామివారి ఉత్తర ద్వార దర్శనం జరగది. ఈదర్శనానికి ప్రత్యేకమైన పవిత్రత ఉంది.ఇదిభక్తుల చెంతకే స్వామి చేరుకున్నట్లుగా భావించబడుతుంది.ఈసందర్భంగా భక్తులు తమకోరికలు తీరాలని స్వామిని ప్రార్థిస్తారు. ఈ ఉత్సవాలు భక్తుల ఆధ్యాత్మిక ఉత్సాహానికి పెన్నంగానిలిచాయి. భక్తులు దూరదూర ప్రాంతాల నుంచి శ్రీరామగిరి చేరుకుని స్వామి వారికృపకుపాత్రుల వుతున్నారు. తెప్పోత్సవం, ఉత్తరద్వార దర్శనాలు భక్తులకు జీవితంలో ఒక ప్రత్యేక అనుభూతిని అందిస్తున్నాయి. ఈతెప్పోత్సవ కార్యక్రమంలో తహసిల్దార్ సరస్వతి, ఏం.పి.డి. వో, శశిభూషణ్ రావు, జడ్పీ. టి.సి,వాళ్ళ రంగారెడ్డి,ఏం.పి.పి, కారం లక్ష్మి,ఏ.ఎస్.డి.ఎస్, సంస్థ చైర్మన్ ఉండవల్లి గాంధీబాబు, దేవాదాయశాఖఅధికారులు, సర్పంచ్ పులి సంతోష్ కుమార్,మాజీ జడ్పీ.టి.సి,ముత్యాల రామారావు, బీరక సూర్య ప్రకాస్ రావు,బొర్రా నరసింహారావు, తెప్పోత్సవ కమిటీ సభ్యులు పెందుర్తి సుదర్శన్ రావు,నాల్లారపు సత్యనారాయణ, కోట్ల మోహన్ రెడ్డి,ఆలయ అధికారి సాయిబాబు,జనసేన నాయకులు మూలకాల సాయి కృష్ణ,బాగుల అంజన్ రావు,కమ్మ చిచ్చు సత్యనారాయణ,ఆత్మ కూరు కాంతారావు, ఉప సర్పంచ్ దుర్గారావు,మాజీ సొసైటీ ప్రెసిడెంట్ ముత్యాల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.ఈ తెపోత్సవ కార్యక్రమంలో వరరామచంద్రాపురం,సబ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, గట్టి బంధోభస్తు ఏర్పాటు చేశారు.ప్రజలు గ్రామస్తులు వందలాదిగా తెప్పోత్సవంలో పాల్గొన్నారు.

## శిశువుకు శస్త్ర చికిత్స కోసం వసుధ చేయూత




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / చర్ల , జనవరి 09, (నేటి శుభోదయ),చర్ల లోని ఎం గాయత్రి కి చెందిన ఒక నెల శిశువుకు శస్త్ర చికిత్స కోసం వసుధ ఫౌండేషన్ చేయూత నందించింది. ఆ శిశువుకు అత్యవసరంగా శస్త్ర చికిత్స చేయాల్సి ఉండగా వసుధ ఫౌండేషన్ ను ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఇందుకు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు సానుకూలంగా స్పందించి రూ. 15000 చెక్ రూపంలో అందించాలని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాస్ రాజును కోరారు. ఈ క్రమంలో శిశువు తండ్రి దుర్గారావు కు ఇందుకు సంబంధించిన చెక్కును చర్ల సీఐ రాజు వర్మ చేతుల మీదుగా గురువారం అందజేశారు. ఈ సందర్భంగా సిఐ రాజు వర్మ మాట్లాడుతూ ఏజెన్సీలో విద్యా వైద్య రంగాలకు వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో సైతం ఈ సేవను మరింతగా కొనసాగాలని ఆకాంక్షించారు.

## క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమం



మొయినాబాద్ జనవరి 09 (నేటి శుభోదయం): నేడు గురువారం మొయినాబాద్ మండల పరిధిలోని %గ్రాను% కనకమామిడి పాఠశాలలో %గ్రా=ఖూ% మండల అధ్యక్షులు బందయ్య,ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో జరిగిన క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, మొయినాబాద్ మండల %వీజూ% వెంకటయ్య డైరీ మరియు క్యాలెండర్ అందజేయడం జరిగింది. అలాగే శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో కమిటీ



సభ్యుల ఆధ్వర్యంలో వేద పండితులచే త్వరలో జరగబోయే %మీాజ% ఎన్నికల్లో పెటట్స్ సంగం సంఘము అభ్యర్థులు శ్రీపాల్ రెడ్డి ,మహేందర్ రెడ్డి, గెలుపొందాలని పూజలు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ త్వరలో జరగబోయే రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలను %గ్రా=ఖ% అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యత మన అందరి పైన ఉన్నదని తెలియజేస్తూ అలాగే పెండింగ్ బిల్లుల సమస్యను, సిపిఎస్ సమస్యను, హెల్త్ కార్డు సమస్యను రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని అలాగే మండల పరిధిలోని ఉపాధ్యాయులకు ఏ సమస్యలున్న మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ద్వారా మాకు తెలియజేసినట్లయితే సత్వర పరిష్కారం చుయిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంజనేయులు, వెంకటయ్య, రాములు, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు సత్యనారాయణ రెడ్డి, నరేందర్, శివకుమార్,శేఖర్ రెడ్డి, అరుణ్ కుమార్, వేణు, %జు% రాములు, భీమ్లా నాయక్,వెంకటరెడ్డి, మల్లారెడ్డి, జంగయ్య, వినోద్, శ్రీనివాసులు, రాములు నాయక్, రఘురాములు, వేణు,విక్రమ్, కవితారాణి, అతిథులు శివరాం నాయక్, బలరాం గార్లు పాల్గొనడం జరిగింది.

### తిరువూరు శ్రీ వాహిని ఇంజనీరింగ్ కళాశాలలో

## సంక్రాంతి ముగ్గుల పోటీలు



తిరువూరు, జనవరి09(నేటిశుభోదయ):- ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం. తిరువూరు పట్టణం లో గల వాహిని కళాశాలలో సంక్రాంతి సంబరాలకు సంబంధించి ప్రత్యేకమైన పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థినులు ఉత్సాహంగా సంక్రాంతి ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ రంగా నాగేంద్రబాబు, చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, సెక్రటరీ ఊటుకూరు సుబ్రహ్మణ్యం, కరస్పాండెంట్ పి నాగేశ్వరరావు, కోశాధికారి ముత్యాల కిషోర్ బాబు మరియు విభాగాధిపతులు న్యాయనిర్ణేతలుగా తమ బాధ్యతను చేపట్టి, ఉత్తమ ముగ్గులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ సృజనాత్మకతను చాటుకున్నారు. జనవరి 10వ తేదీన, కళాశాలలో మరిన్ని సంక్రాంతి సంబరాలు జరగనుండగా, విద్యార్థులు తమ ఉత్సాహాన్ని పంచుకుంటున్నారు.

## పేకాట స్థావరాలపైన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు

జిల్లా ఎస్పీ కె . నారాయణ రెడ్డి,ఐపిఎస్.



నవాబ్ పేట్ వికారాబాద్ జిల్లా జనవరి 09**(నేటి శుభోదయ):** జిల్లా ఎస్పీ శ్రీ కె నారాయణ రెడ్డి, ఐపిఎస్. గారి ఆదేశాల మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు గారి ఆద్వర్యంలో జిల్లా లోని నవాబ్ పేట్ మరియు బషీరాబాద్ పోలీస్ ల పరిధిలలో ఉన్న పేకాట స్థావరాలపైన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించి, జిల్లా వ్యాప్తంగా మొత్తం 2 పేకాట కేసులు నమోదు చేసి (20) మందిని అదుపులోకి తీసుకోని ? 3,86,511 /- రూపాయలు, 21 సెల్ ఫోన్స్ సిజ్ చేయడం జరిగింది. అట్టి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు నవాబుపేట పిఎస్ పరిధిలోని గంగ్యాడ



గ్రామ శివారులో ఉన్న మల్లేశం ( గంగ్యాడ మాజీ సర్పంచ్) డీలర్ రాంచంద్రా రెడ్డి ఫామ్‌హౌస్‌లో పేకాట స్థావరం పైన దాడి చేసి పేకాట ఆడుతున్న 20 మంది వ్యక్తులను ఇందులో వికారాబాద్ సిద్దార్థ కాలేజ్ క్లర్క్ ప్రశాంత్ రెడ్డి అదుపులోకి తీసుకొని వారి నుండి 3,86511/-రూపాయల నగదు,21సెల్ ఫోన్‌లు,05 కార్లు మరియు 06 మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.ఇట్టి విషయం పైన నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది. బషీరాబాద్ పీఎస్ పరిధిలోని బషీరాబాద్ మండలం నవాల్గ గ్రామంలో జిల్లా టాస్కోఫర్స్ బృందం పేకాట స్థావరం పైన దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న 05 గురు వ్యక్తులను పట్టుకొని వారి నుండి 55,320/- రూపాయల నగదు మరియు 05 సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.జిల్లాలో ఎక్కడైనా పేకాట ఆడిన, ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా లు చేసిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని జిల్లాఎస్పీ గారు తెలిపినారు. జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు గారిని సెల్ నెంబర్ 8712670039 ద్వారా సంప్రదించవచ్చు.

# సార్ మామొర ఆలకించండి

### మొయినాబాద్ మండల ఎనిమిది గ్రామాల ప్రజల విన్నపం ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు, చేవెళ్ల ఎంపీ కొండ విశ్వ రెడ్డి గారికి వినతి పత్రాలు

మొయినాబాద్ జనవరి 09 (నేటి శుభోదయ): నేడు శుక్రవారం హైదరాబాద్ నగరంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి గారికి సార్ మా మొర ఆలకించండి మా



గ్రామాలలో గ్రామాలను మున్సిపల్ లో కలపకండి అని మొయినాబాద్ మండలానికి చెందిన 8 గ్రామాల ప్రజలు మంత్రి శ్రీధర్ బాబు చేవెళ్ల ఎంపీ కొండ విశ్వసిరెడ్డి వినతి పత్రం అందచేశారు గత కొద్ది రోజుల క్రితం మండలంలోని ఎనిమిది గ్రామాలను మొయినాబాద్ మున్సిపాలిటీగా చేయాలనీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకోవడం జరిగింది ఈ



సందర్భంగా మొయినాబాద్ మండల పరిధిలో గల మొయినాబాద్, సురంగల్, హిమత్ నగర్, అజిత్ నగర్,, ఎనికెపల్లి చిలుకూరు, మూర్తుజ్జగూడా, పెద్ద మంగళారం, గ్రామాలను మున్సిపాలిటీగా చేస్తే 8 గ్రామాల ప్రజలందరూ చాలా ఇబ్బందులు పడతారు నష్టపాలు పాలవుతారు ప్రస్తుతం ఇప్పటివరకు కూడా గ్రామాలలో వ్యవసాయ భూములు ఆధారపడి ప్రజలు జీవిస్తున్నారు అన్నారు ఇప్పటివరకు గ్రామాలలో పెంకటిల్లు, రేకుఇల్లు నివసిస్తున్నారు రైతులు వ్యవసాయ మీద ఆధారపడి బతుకుతున్నారు వ్యవసాయ రైతులు వ్యవసాయ కూలీలుగా జీవిస్తున్నారు గ్రామాలలో పశువులు, మేకలు,గొర్రెలు, ఇప్పటికీ పల్లె వాతావరణంలో జీవిస్తున్నాం 8 గ్రామాలు లో ట్రిబుల్ వన్ జీఓ తో 8 గ్రాముల ప్రజలకు శాపంగా మారింది అన్నారు ఇబ్బందులు పడుతున్నాం ఇందులో మున్సిపాలిటీ నియమ నిబంధనలు చాలా కఠినంగా ఉంటాయి 8 గ్రాముల ప్రజలందరూ రాబోయే కాలంలో చాలా రకరకాల సమస్యలతో ఇబ్బందులు పడతారు కావున ఈ గ్రామాల్లో పల్లె వాతావరణం లో పకృతి వడిలో జీవించాలంటే మున్సిపాలిటీలు వద్దు గ్రామ పంచాయతీలే ముద్దు గ్రామాలను మున్సిపాలిటీగా మారిస్తే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటామని వారు అన్నారు ప్రభుత్వం పునరాలోచించి గ్రామపంచాయతీలుగానే కొనసాగించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో పాటీ జగన్మోహన్ రెడ్డి గరుగు రాజు,పల్లగొల్ల అశోక్ యాదవ్ షాబాద్ ప్రవీణ్,బక్క జాకరయ్య,గౌడ్, కొండిగారి రాజశేఖర్, సదానందం గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## కాసాని జ్ఞానేశ్వర్ ను కలిసిన మొయినాబాద్ మండల ముదిరాజ్ ముదిరాజ్ సంఘం నాయకులు



మొయినాబాద్ జనవరి 09 (నేటి శుభోదయ): నేడు గురువారం నాడు హైదరాబాద్ నగరంలో ముదిరాజుల కోసం తెలంగాణ రాష్ట్రంలోని పేరు గాంచిన గొప్ప వ్యక్తి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తనయుడిని కలిసిన మొయినాబాద్ మండల ముదిరాజ్ సంఘం నాయకులలు మొయినాబాద్ మండలంలో నిర్మించబోతున్న ముదిరాజు హక్కుల కోసం పోరాడుతూనే నడుపుతూనే మరో పక్కన అస్తిత్వం కోసం ఆత్మగౌరం కోసం ఒక భవనం ఉండాలని ఆకాంక్ష తోటి ముదిరాజ్ భవనం కోసం భవనం మంజూరు కోసం ఆర్థిక సహాయం కోసం చర్చించడం జరిగింది. ముదిరాజ్ సంఘానికి తన వంతు సహాయం అందిస్తామని తన కుమారుడైన సాయి చెప్పడం జరిగింది ముదిరాజ్ సంఘం సంఘము ప్రెసిడెంట్ వీధుల కంటి కుమార్ సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కావలి రమేష్ ముదిరాజ్ విశారమ్ అధ్యక్షుడు తలారి బిక్షపతి ముదిరాజ్ కావలి నవీన్ ముదిరాజ్ ఈదులకంటి శ్రీశైలం ముదిరాజ్

## పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎంఎంఎస్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి



ముత్తారం మండల ప్రతినిధి: నేటి శుభోదయ:జనవరి-9: పెద్దపల్లి జిల్లా వాసి అయిన డాక్టర్ మొయిన్ పాషా జిల్లాలోని మారుమూల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సదుద్దేశంతో జిల్లా కేంద్రంలో ఎంఎంఎస్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించారు. జిల్లాలోని ప్రజలు అనారోగ్యం వచ్చిన,ప్రమాదం జరిగిన,పాయిజన్ తీసుకున్న, పాము కుట్టిన కరీంనగర్,వరంగల్ లాంటి నగరాలకు వెళ్తున్న క్రమంలో ఇట్టి విషయాన్ని గమనించిన జనరల్ ఫిజీషియన్, కేర్,మల్లారెడ్డి, చల్మెడ, ప్రతిమ వంటి ఆసుపత్రులలో క్రిటికల్ కేర్ విద్యనిభ్యసించిన డాక్టర్ మొయిన్ పాషా పేద ప్రజలకు మెరుగైన వైద్యం తక్కువ ఖర్చులో అందించాలని ఈ ఆసుపత్రిని ప్రారంభించి 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ సదవకాశాన్ని జిల్లా ప్రజలందరూ వినియోగించుకోవాలని డాక్టర్ మొయిన్ పాషా తెలిపారు.

## నిరంతర సేవల్లో...!జే.కె.సి.టి.ట్రస్ట్...

### ఒకే రోజు ముగ్గురి బాధితులకు వితరణ...






వి.ఆర్.పురం,ప్రతినిధి (నేటి శుభోదయ)జనవరి 9:- ఇటీవల అనారోగ్య సమస్యలతో మరణించిన పుల్లిందల సత్యవతి, వడ్డిగూడెం గ్రామం,సవలం నాగు, వి ఆర్ పురం బిసి కాలని,మడకం సిరమయ్య రేఖపల్లి గ్రామం గొల్లగూడెం, కూర దేశయ్య అడవి వెంకన్నగూడెంకి చెందిన ఉన్నారు. ఆయాకుటుంబాలకు ఆర్థిక సాయంగా జమాల్ ఖాన్ ట్రస్ట్ సభ్యులు ఒక్కొక్కరికి 5000/- రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరు ఎక్కడ నిరుపేదలు చనిపోయిన ప్రముఖ ఆయుర్వేద జమాల్ ఖాన్, ముందుండి సహాయం చెయ్యడం చాలా గొప్ప విషయమన్నారు.

## నాయి బ్రాహ్మణ బిడ్డకు ఆర్టిఏ మెంబర్ గా పదవి పట్ల హర్షం

### హర్షం వ్యక్తం చేసిన ముత్తారం మండలం నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు



ముత్తారం మండల ప్రతినిధి: **(నేటి శుభోదయ):** జనవరి-09: పెద్దపల్లి జిల్లా మంథని పట్టణానికి చెందిన నాయి బ్రాహ్మణ ముద్దుబిడ్డ మంథని సురేష్ పెద్దపల్లి జిల్లా ఆర్టిఏ మెంబర్ గా నియమితులైన సందర్భంగా ముత్తారం మండల నాయి బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. మంథనిలో కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా విద్యార్థి దశ నుండి మంత్రి శ్రీధర్ బాబు అనుచరుడిగా నాయి బ్రాహ్మణ కులవృత్తి చేసుకుంటూ రాజకీయాల్లో రాణిస్తున్న మంథని సురేష్ పనితనాన్ని గుర్తించి పెద్దపల్లి జిల్లా రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యునిగా నియమించడం పట్ల ముత్తారం మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు శ్రీమర్తి సంపత్, గౌరవ అధ్యక్షులు నాగవల్లి రాజయ్య, ఉపాధ్యక్షులు మౌనూరి రవి, ప్రధాన కార్యదర్శి కొలిపాక కుమార్,కోశాధికారి మంథని లింగమూర్తి, కమిటీ సభ్యులు మండల ధర్మయ్య,మంథని సతీష్, నాగవెల్లి శివ శంకర్, శ్రీనివాస్, శ్రీమర్తి శ్రీనివాస్, మిడిదొడ్డి వెంకటేష్,వీరస్వామి, శ్రీనాథ్,ప్రవీణ్,హరి లు హర్షం వ్యక్తం చేశారు.నాయి బ్రాహ్మణ బిడ్డకు పదవిని అందించిన మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

### జాతీయస్థాయి ఇనిస్పైర్ పోటీలకు

## ఎంపికైన నంది మేడారం విద్యార్థి

గైడ్ టీచర్ వి.రజిత -ప్రధానోపాధ్యాయురాలు కే. వసంత



మంథని, / పెద్దపల్లి / ధర్మారం, చేరాలరవీందర్ నేత, జనవరి -09( నేటి శుభోదయ): పాఠశాల స్థాయి నుండి జాతీయస్థాయికి ఎంపికైన పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం జడ్పీహెచ్ఎస్



పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పెరుమండ్ల అభిలాష్ ప్రత్యేక సోలార్ పవర్ వాడుతూ సముద్రపు ఉప్పు నీటిని మంచి నీటిగా శుద్ధి చేసే యంత్రాన్ని తయారు చేసిన విద్యార్థికి గైడ్ టీచర్ వి. రజిత సలహాలను అందించడంతో ఈ ప్రాజెక్టు పూర్తిచేశారు. 2023 -2024 ఇన్స్ పైర్ మానాక్ రాష్ట్రస్థాయిలో జనవరి 7న జడ్చర్ల లో జరిగిన ప్రదర్శనలో జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగిందని పాఠశాల హెచ్ఎం కే. వసంత తెలిపారు. జాతీయ స్థాయిలో పుదుచ్చేరి లో ఈనెల 25 నుండి జరగనున్న బాల శాస్త్రవేత్తల ప్రాజెక్టుల ప్రదర్శన పోటీలకు ఎంపిక కావడం పట్ల విద్యార్థి అభిలాష్ ను గైడ్ టీచర్ వి.రజితను హెచ్ఎం కే.వసంత, ఉపాధ్యాయ బృందంతో కలసి అభినందించారు.

## చదువులతల్లి ఫాతిమా కు ఎస్ టి యు ఘననివాళి



తిరువూరు ,జనవరి 9(నేటి శుభోదయ ):-ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం. ఎ కొండూరు మండలం ఎ కొండూరు లో ఆధునిక భారతదేశ తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయిని గా చరిత్రలో నిలిచిన షేక్ ఫాతిమా జయంతి సందర్భంగా ఆదర్శమూర్తి కి ఎస్.టి. యు ఎ.కొండూరు మండలశాఖ గురువారం ఘనంగా నివాళులర్పించింది. ఈ సందర్భంగా ఎస్ టి యు జిల్లా మహిళాఉపాధ్యక్షురాలు బి. విశ్వభారతి మాట్లాడుతూ చదువుల తల్లి షేక్ ఫాతిమా ఎన్ని ఆటంకాలు అవమానాలు ఎదురైనా బాలికా మరియు స్త్రీ విద్య వ్యాప్తికై తన లక్ష్య సాధన వైపు ముందడుగు వేసిన స్ఫూర్తి ప్రధాత అని,పూలే దంపతులతో పాటు సామాజిక సేవకు నడుం కట్టిన మహనీయురాలని,నేటి ఉపాధ్యాయులందరికీ ఫాతిమా ఆదర్శప్రాయులని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండలవిద్యాశాఖాధికారి ఎం.రాజశేఖర్, ఎస్ టి యు గౌరవాధ్యక్షులు కె. ఎ. మంగమ్మ, అధ్యక్షులు జార్జ్ వాషింగ్టన్, ప్రధాన కార్యదర్శి బి.రామ్ నాయక్, ఆర్థిక కార్యదర్శి బి. జ్ఞాన ప్రసూన లు పాల్గొన్నారు. అంతకుముందు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

### చిన్న మంగరం లో అయ్యప్ప సేవా సమితి సన్నిధిలో

## ఘనంగా అయ్యప్ప మండల మహా పడిపూజ

**భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాలదారుల ఇరుముడి పూజ మహోత్సవం**

**శబరిమలై యాత్రకు బయలుదేరిన స్వాములకు**

**వీడ్కోలు పలికిన స్వాముల తల్లిదండ్రులు గ్రామస్తులు**



మొయినాబాద్ జనవరి 09 **(నేటి శుభోదయ):** అయ్యప్ప స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని స్వామి దేవాలయంలో అయ్యప్ప మండల మహా పడిపూజ కుమ్మరి జనార్ధన్ గంట స్వామి ఆధ్వర్యంలో పూజ నిర్వహించారు ఈ సందర్భంగా శబరిమలై యాత్రకు అయ్యప్ప దీక్ష పూర్తి చేసుకొని శబరిమలై యాత్రకు సన్నిధానం స్వాములు గ్రామస్తులు బిక్షపతి గురు స్వామి, జి మహేష్ గురు స్వామి, వాడే బిక్షపతి గదా స్వామి,డి డిలెందర్ స్వామి, డి కుమార్ స్వామి, యం జ్ఞానేశ్వర్ స్వామి, అభిషేక్ గౌడ్ స్వామి , వడ్ల జ్ఞానేశ్వర్ తల్లిదండ్రులు బంధువులు తదితరులు



పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాల స్వామి, గుర్రాల భాస్కర్ తలారి శ్రీనివాస్, అమ్మదనం నరసింహ, రాజ మల్లేష్, బేగరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# బాకారం జాగీర్ సుధాకర్ యాదవ్ మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో అఖిల భారత యాదవ మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణ



మొయినాబాద్ జనవరి 09 **(నేటి శుభోదయ):** నేడు మొయినాబాద్ మండల పరిధిలో గల అజిత్ నగర్



చౌరస్తాలో శ్రీహరి యాదవ్ ఫంక్షన్ హాల్ లో గురువారం నాడు అఖిల భారత యాదవ మహాసభ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ మహోత్సవానికి జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య యాదవ్ గారు విచ్చేసి వారి చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది జాతీయ కార్యదర్శి ఐలబోని రమేష్ యాదవ్, రాష్ట్ర కోశాధికారి ధారబోయిన శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, బొంతు శ్రీదేవి యాదవ్, యూత్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు కర్ర గొల్ల యాదగిరి యాదవ్, మండల అధ్యక్షుడు చెన్నయ యాదవ్, పోతుల యాదవ్, సూరి యాదవ్ నరేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు రవి యాదవ్, తదితరులు పాల్గొన్నారు

## రాజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన..

### మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



మంథని, రవీందర్ నేత, జనవరి -09( నేటి శుభోదయ): మంథని మండలం సూరయ్య పల్లి గ్రామానికి చెందిన చింతకింది రాజయ్య ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మంథని మండల అధ్యక్షుడు ఎగోలపు శంకర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## తిరుపతి తొక్కిసలాట ఘటన విచారకరం : డాక్టర్ కోటా నీలిమ



**(నేటి శుభోదయ):** సికింద్రాబాద్ జిల్లా నేటి శుభోదయ ప్రతినిధి సాయిబీ వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని, తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనంకోసం టోకెన్లు జారీచేసే కేంద్రాల వద్ద తొక్కిసలాట ఒక పెనువిషాదం మరియు అత్యంత విచారకరం అని సనత్ నగర్ కాంగ్రెస్ ఇంచార్జి డా.కోట నీలిమ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన తిరుమల- తిరుపతిలో ఇటువంటి విషాద ఘటన నిజంగా శోచనీయం అని డా.నీలిమ అన్నారు. ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. పవిత్రతకు ప్రతీకగా భావించే తిరుపతి ఆధ్యాత్మిక క్షేత్రంలో ఇటువంటి ఘోరఘటన నిరంతం వచ్చే లక్షలాది భక్తులు తమ రక్షణ విషయమై భయభ్రాంతు లౌతున్నారనీ, ఎంతో పకడ్బందీగా, సజావుగా దర్శనం కల్పించే టీటీడీ భక్తుల భద్రత విషయంలో ఎలా విఫలమైయ్యిందనీ, దీనికి ఎవరు బాధ్యత వహిస్తారనీ డా.కోట నీలిమ ప్రశ్నించారు. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్షణమే సమగ్ర విచారణ జరిపి, బాధ్యత వహించవలసిన వారిని కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందని, భక్తుల భద్రతను కాపాడే చర్యలను తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

## విద్యుత్,రోడ్లు,రహాధారులు, ఏర్పాటు చేయలి...

### జోన్ కన్వీనర్ సోయం చిన్నబాబు....

వి.ఆర్.పురం,ప్రతినిధి(నేటిశుభోదయ)జనవరి9:-మండల పరిధిలోని,ములకనపల్లి గ్రామంలో



విద్యుత్,త్రాగునీరు, రహాధారులు, ప్రజల అవసరాలకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించాలని సి.పి.ఎం,పార్టీ సభ్యులు జోన్ కన్వీనర్ సోయం చిన్నబాబు,డిమాండ్ చేశారు.గురువారం,జోన్‌కమిటీ సమావేశం కుందులూరు గ్రామంలో రవ్వ బుచ్చయ్య, ఇంటివద్ద రవ్వ బుచ్చయ్య, అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ముల్కనపల్లి జోన్ కన్వీనర్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సోయం చిన్న బాబు, మాట్లాడుతూ ఆ సచివాలయం పరిధిలో మంచినీరు,రహదారులు,కరెంటు సమస్యల పై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు.కుందులూరు నుండి టేకులూరు వరకి బీటీ రోడ్డునిర్మించాలని, కుందులూరులో మంచినీటి సమస్య పరిష్కరించాలని.జల్లివారిగూడెం నుండి కుందులూరు,వరకుఆర్- బి రోడ్డు,జంక్షన్ వరకు బి.టి,రోడ్డు నిర్మించాలని,అదేవిధంగా మడివి గుంపు,పీసంగుంపు,మధ్యలో కలవర్టు నిర్మించాలనికోరారు. సీసంగుంపు,వాగుమధ్యలో ఉన్న వాగుకి కల్వర్టు నిర్మించాలని సూచించారు. బంగారుగూడెం, జల్లి వారి గూడెం,మధ్యవాగుకి హైలెవెల్ వంతెన నిర్మించాలని. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని ఆయన అధికారులని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈసమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు సత్యనారాయణ,జల్లి సత్యనారాయణ, కార్యదర్శులు. మోసం సత్యనారాయణ,తెల్లం కన్నారావు,సోయం భద్రయ్య, కారం రమేష్,బంగారు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## రెండున్నర లక్షల ఎల్ఓసి పత్రం అందజేత

### మంత్రి సహాయకులు



**మంథని, జనవరి -09( నేటి శుభోదయ): మంథని నియోజకవర్గం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్పూర్ మండల్ అంబట్ పల్లి గ్రామానికి చెందిన బొంపల్లి సరోజన అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సహాయం కొరకు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రెండున్నర లక్షల ఎల్ఓసి మంజూరు చేయించి తన సహాయకునితో వారి కుటుంబ సభ్యులకు ఎల్ఓసి పత్రాలు అందజేశారు. మంత్రి శ్రీధర్ బాబుకు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.**

# అలల ఊయలపై భద్రాద్రి రాముడు ..!!

**అపురూపం రాములోరి జలవిహారం**
**సీతారాముల జలవిహారం ముగ్ధ మనోహరం...!**
**భాజా భజంత్రీల సందడి...!**
**వేద ఘోష పరిమళాలు...!**
**మిరిమిట్లు గొలిపే వెలుగు జిలుగులు...!**
**అశేష భక్తజన సందోహం...!**
**'హైలెస్సో హైలెస్సా' అంటూ ఆ చూడాముచ్చటైన జంట నదీ విహారం...!**
**జగదభి రామ జానకి రామా అంటూ భక్తుల జయ జయ ద్వానాలు...!**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం , జనవరి 09, (నేటి శుభోదయ), శ్రీరామచంద్రుడు సీతా లక్ష్మణ సమేతంగా గావించిన తెప్పోత్సవం కనులారా వీక్షించిన భక్తజనం .... ఆబాలగోపాలాన్ని మైమరిపించిన తెప్పోత్సవం

### దక్షిణ అయోధ్య భద్రాచలం మురిసి మెరిసింది...!



భద్రాచలం మహా పుణ్యక్షేత్రం. పుణ్య తీర్థం కూడా. ముక్కోటి వేడుక తరతరాలుగా సాంప్రదాయ బద్ధంగా ఇక్కడ వైభవంగా జరుపుతారు. ఈ ఏడాది శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయన మహోత్సవాల్లో భాగంగా గురువారం సాయంకాల సంధ్యా సమయాన భద్రాచల పవిత్ర పావన గౌతమి నదీ తీరంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి జలవిహారం వేడుక కనుల పండుగగా, కమనీయంగా, రమనీయంగా నిర్వహించారు. దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాచల రామాలయంలో తొలుత వేద పండితులు ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భాజభజంత్రీల సందడి నడుమ, పల్లకిపై శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని వేంచేయింపచేసి, భక్తుల జయ జయ ద్వానాల తో ఊరేగింపుగా పవిత్ర గౌతమీనది తీరానికి తీసుకొచ్చారు. ఇక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ర్యాంపు హంస వాహనంపై శ్రీ సీతారామ చంద్ర స్వామి వారిని కూర్చుండబెట్టి అర్చక స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. గోదావరి నదికి హారతులు ఇచ్చారు. వేద మంత్రాలను పఠించారు. విద్యుత్ కాంతులు మిరుముట్లు గొలుపుతుండగా, గోదారమ్మ పులకిస్తుండగా, శ్రీరామ జయరామ అంటూ భక్తులు నినదిస్తుండగా, వేదగోష పరిమళాలు వెదజల్లుతుండగా ఆ చూడాముచ్చటైన అపురూప జంట శ్రీ సీతారామచంద్ర స్వామి వారు జలవిహారం చేసిన తీరు భక్తులను తన్మయానికి గురిచేసింది.



బాణాసంచా సందడి భక్తులను అలరించింది. పవిత్ర పావన గౌతమీ నదీ తీరంలో ఐదు సార్లు హంస వాహనంపై తిరుగుతూ వైకుంఠ రాముడు భక్తులకు సాక్షాత్కరించారు. మరోవైపు రకరకాల విద్యుత్ కాంతులతో బాణాసంచా కాల్చిన తీరు భక్తులను తన్మయానికి గురిచేసింది. గోదావరి ఇసుక తిన్నలపై కూర్చొని కనులారా ఈ వేడుక తిలకించిన భక్తజన హృదయాలు ఉప్పొంగాయి. శ్రీరామ..జయ రామ అంటూ భక్తులు చేసిన జయ జయ ద్వానాలు మిన్నంటాయి. గోదావరి తీరం అంతా జనసంద్రమైంది. గోదావరి తీరం వద్ద ప్రత్యేక ఆకర్షణగా ఈసారి అధికారులు తీసుకున్న చర్యలు భక్తులను ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రాచలంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన శ్రీ స్వామివారి తెప్పోత్సవ వేడుకలో... తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ ఎండి విపి గౌతమ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి.రాహుల్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, భద్రాచలం రామాలయం ఈవో రమాదేవి, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, దేవాలయ వేద పండితులు, ఉద్యోగులు,అర్చక స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ రాజకీయం చేయడం దుర్మార్గం

### టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్

# తొక్కిసలాట ఘటన!

అమరావతి జనవరి9 **(నేటి శుభోదయ):** తిరుమలలో జరిగిన ఘటనపై జగన్ రాజకీయం చేయడం దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. అమరావతిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుమలలో వైకుంఠ ఏకాదశి రోజు స్వామివారిని దర్శించుకోవాలని భక్తులు టోకెన్ల కోసం క్యూలో నిలబడగా తోపులాటలో జరిగిన ఘటన బాధాకరమని ఆయన అన్నారు. ఈ ఘటనపై జగన్ రాజకీయం చేయడం దుర్మార్గమని ఆయన విమర్శించారు. తిరుపతి ఘటన పైన వైసిపి నాయకులు ఇష్టమొచ్చినట్టు మాట్లాడటం సరికాదని, నిజానిజాలు తెలుసుకొని మాట్లాడితే మంచిదని తిరుపతిలో జరిగిన ఘటన పైన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రివర్గం తిరుపతి చేరుకుని మృతి చెందిన భావితలను పరామర్శించి గాయపడిన వారిని ఆసుపత్రిలో పరామర్శించారన్నారు. ఈ ఘటనపై ప్రత్యేక విచారణ చేస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారని ఆయన తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి అధికారులను సస్పెండ్ చేశారని మరికొందరిని బదిలీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. తిరుమల సంఘటన తెలిసిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి చలించి పోయారని ఆయన తెలిపారు. మృతి చెందిన భక్తుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానవత్వంతో ఆలోచించి చనిపోయిన భక్తులను ఆర్థిక సహాయం ప్రకటించారని ఆయన తెలిపారు. గాయపడిన భక్తులను పరామర్శించారని ఆయన తెలిపారు.



తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజలకు ఏం జరిగినా ప్రజలకు అండగా నిలిచే ప్రభుత్వమని ఆయన తెలిపారు.

### ఉత్సవాలకు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్

## బండి రమేష్ ముఖ్య అతిథి





సాధనాల వీరేంద్ర**(నేటి శుభోదయ):** కూకట్పల్లి జనవరి 09, 2025: బోరబండ అల్లాపూర్ సఫ్దర్ నగర్ కేజీఎన్ నగర్లో లో ఖాజా గరీబ్ నవాజ్ రహమతుల్లా అలై



813వ ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరిగాయి స్థానిక నాయకుడు యూత్ వైస్ ప్రెసిడెంట్ నజీర్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి జరిగిన ఈ ఉత్సవాలకు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ముస్లిం సోదరులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో తూము వేణు, ఖలీల్, కరీం, గౌస్, జమీర్, మోయిజుద్దీన్ ,సుంకన్న, వాజిద్ పాషా, విట్టల్ రెడ్డి, శివ చౌదరి, నయీమ్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం చేసిన ఆర్.ఎస్.ఎస్ కార్యకర్తలు



తలకొండపల్లి **(నేటి శుభోదయ):** రంగారెడ్డి జిల్లా గట్టుఇప్పలపల్లి గ్రామం ఆర్.ఎస్.ఎస్. శివాజీ శాఖ ఆధ్వర్యంలో అగ్గి రాములు మనుమడు భాస్కర్ అకాలంగా మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న శివాజీ శాఖ కార్యకర్తలు వారి కుటుంబాన్ని పరామర్శించి తక్షణమే ఆర్థిక సహాయంగా 6000/-ఆరు వేయిల రూపాయలు అందించడం జరిగింది.వారి కుటుంబానికి ఎప్పుడు మేము ఎల్లవేళలా మీకు తోడుంటామని ఒక భరోసా కల్పించడం జరిగింది. ఈ భూమి మీద ఎవ్వరం ఎవరికి శాశ్వతం కాదు. అందరం ఎప్పుడో ఒకప్పుడు వెళ్ళిపోవాల్సిన వాళ్ళం మాత్రమే.ఈ కార్యక్రమంలో గట్టుఇప్పలపల్లి శివాజీ శాఖ కార్యకర్తలు. జినుకుంట్ల భాస్కర్,కళ్యాణ్కర్ సాయిరాం. బొల్లి రమేష్. ఎదురే శేఖర్ .పెంట మాల మహేష్.కళ్యాణ్కర్ శరత్. బొర్ర గోపాల్. రాకేష్. తదితరులు పాల్గొనడం జరిగింది.

## చైనా మంజా అమ్మితే కఠిన చర్యలు



### తలకొండపల్లి ఎస్సై ఎ. శ్రీకాంత్

తలకొండపల్లి**(నేటి శుభోదయ):** రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన చైనా మంజా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని తలకొండపల్లి ఎస్సై ఎ. శ్రీకాంత్ గురువారం హెచ్చరించారు. చైనా మంజాతో మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందన్నారు. దాంతో తలెత్తే అనర్థాల పై అందరికీ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నైలాన్, సింథటిక్ దారాలతో పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని కలుగుతుందని, జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో చైనా మంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని పేర్కొన్నారు. దానిని అమ్మినా, అక్రమ రవాణా చేసినా స్థానిక పోలీసులకు లేదా 100 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు.

## పంచాయతీ ఉద్యోగులకు ప్రతినెలా జీతాలు

### ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా చెల్లించండి

### ఇబ్బంది రాకుండా గ్రీన్ చానల్ ద్వారా ఇవ్వండి

### ఉపాధి బిల్లులు సకాలంలో కూలీలకు అందాలి

### పంచాయతీరాజ్ సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్: రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న ఉద్యోగుల జీతాలను ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ఇకపై నెలనెలా చెల్లించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో 92,351 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరికి ప్రతినెలా రూ.116 కోట్లు జీతాలుగా చెల్లించాల్సి ఉంది.

ఈ జీతాల చెల్లింపులో ఆలస్యం జరగకుండా స్పష్టమైన విధానం అనుసరించాలని పంచాయతీరాజ్, ఆర్థిక శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. గ్రీన్ చానల్ ద్వారా వీరికి జీతాలు చెల్లించాలని సూచించారు. గురువారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు.

### కేంద్రం నుంచి నిధులు రాబట్టాలి

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు ఇచ్చే బిల్లులను సకాలంలో చెల్లించాలని సీఎం ఆదేశించారు. గతేడాది ఏప్రిల్ నుంచి దాదాపు 1.26 లక్షల ఉపాధి పనులు జరిగాయని.. వీటికి సంబంధించిన మొత్తం బిల్లులను త్వరగా చెల్లించాలని అధికారులకు సూచించారు. కేంద్రం నుంచి పంచాయతీలకు విడుదలయ్యే నిధులు ఎప్పటికప్పుడు గ్రామాల అభివృద్ధికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఉపాధి హామీ, ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకాల ద్వారా కేంద్రం నుంచి రావాల్సిన నిధులను ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు రాబట్టుకోవాలని అధికారులను అప్రమత్తం చేశారు. సమీక్షలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల నష్టపరిహారం

### ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

### సంఘటన పై పూర్తి విచారణ తర్వాత కఠిన చర్యలు తీసుకుంటాం: మంత్రుల బృందం



తిరుపతి : వైకుంఠ ఏకాదశి దర్శనం టోకన్ ఇచ్చు కేంద్రం వద్ద బుధవారం రాత్రి జరిగిన తొక్కిసలాటలో మృతిచెందిన మృతుల కుటుంబాలను పరామర్శించడానికి వారికి భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంత్రుల బృందం రావడం జరిగిందని, ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని రాష్ట్ర మంత్రులు ప్రకటించారు. గురువారం ఉదయం రాష్ట్ర హెూం శాఖ మంత్రి అనిత, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని జాయింట్ కలెక్టర్ తో కలసి రుయా ఆసుపత్రి మార్చురి నందు ఉన్న మృతులను పరిశీలించి వారి కుటుంబాలను ఓదార్చివివరాలు తెలుసుకున్నారు. అనంతరం మీడియా తో మంత్రులు మాట్లాడుతూ ఏకాదశి దర్శనం టోకన్ ఇచ్చు ప్రదేశం వద్ద తొక్కిసలాటలో మృతిచెందిన మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. వైకుంఠ ఏకాదశి దర్శనం టికెట్లు పొందే ప్రతి చోట సి సి కెమెరా లు ఉన్నాయని వాటిని పరిశీలించి ఈ సంఘటనపై పూర్తి విచారణ చేసిన తర్వాత సిబ్బంది నిర్లక్ష్యం ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మృతి చెందిన వారి కుటుంబానికి రూ.25 లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు. తిరుపతి లో జరిగిన సంఘటన తెలిసినన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులను తిరుపతి కి పంపడం జరిగిందని తెలిపారు. ఈ సంఘటన జరగడం దురదృష్టకరమని, ఇకపై ఇలాంటి సంఘటన జరగకుండా తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మృతి చెందిన వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని, మృతులు తమిళనాడు, ఆంధ్ర రాష్ట్రాలకు చెందిన వారని, వారి మృతదేహాలను ప్రత్యేక వాహనం ద్వారా ఒక అధికారిని పంపించి వారి స్వగ్రామాలకు చేర్చడం జరుగుతుందన్నారు.

## బిజెపిని ఎలా ధ కొట్టాలనేది ఆప్, కాంగ్రెస్‌లే నిర్ణయించుకోవాలి



శ్రీనగర్ : దేశ రాజధాని ఢిల్లీలో వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గత కొన్నిరోజులుగా ఇండియా బ్లాక్‌లో మిత్ర పక్ష పార్టీలుగా ఉన్న ఆప్, కాంగ్రెస్‌లు..అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం శత్రువులుగా మారాయి. ఈ పార్టీ నేతలు పరస్పరం నిందారోపణలు చేసుకుంటున్నారు. ఈ ఇరు పార్టీల నేతల విమర్శలు దేశవ్యాప్తంగా చర్చకు దారితీస్తున్నాయి. హాట్ టాపిక్‌గానూ మారాయి. ఈ నేపథ్యంలో బిజెపితో తలపడాలంటే.. కచ్చితంగా ఆప్, కాంగ్రెస్‌లు మెరుగ్గా పోరాడాల్సి ఉందని జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అభిప్రాయపడ్డారు. తాజాగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా బ్లాక్ కాంగ్రెస్ కంటే.. ఆప్‌కే ఎక్కువ మద్దతు ఇస్తుందా? అని గురువారం మీడియా సమావేశంలో విలేకరులు అడిగిన ప్రశ్నకు.. ఒమర్ అబ్దుల్లా స్పందించారు. 'ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలతో మాకు సంబంధం లేదు. దానిపై నేను మాట్లాడను. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపిని ఢకొట్టాలంటే.. ఆప్, కాంగ్రెస్ పార్టీలతోపాటు ఇతర పార్టీలు ఎలా మెరుగ్గా పోరాడాలో నిర్ణయించుకోవాలి' అని ఆయన జవాబిచ్చారు. కాగా, లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలనే లక్ష్యంతోనే కాంగ్రెస్, ఎస్‌పి, ఎన్‌సిపి, యుబిటి, ఆప్, సిపిఐ(ఎం), సిపిఐ, జెఎంఎం, డిఎంకెతోపాటు పలు పార్టీలు ఇండియా బ్లాక్‌లో భాగమయ్యాయి. ఇటీవల జరిగిన జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్, సిపిఐ(ఎం), ఇతర పార్టీలు కలిసి పోటీ చేసి విజయం సాధించాయి.

## తొక్కిసలాట ఘటన పట్ల రాష్ట్రపతి, ప్రధాని సంతాపం



ఇంటర్నెట్ : బుధవారం తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఘటన పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బాధపడ్డారని, మృతుల కుటుంబాలకు తన హృదయపూర్వక సానుభూతిని తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆమె కోరారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. "తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో చాలా మంది మరణించారని తెలిసి బాధపడ్డాను. మృతుల కుటుంబాలకు నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని రాష్ట్రపతి ముర్ము ఎక్స్ పై ఒక పోస్ట్‌లో తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తిరుపతి తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోవడం పట్ల సంతాపం తెలిపారు. ఈ మేరకు ఎక్స్ పై ఒక పోస్ట్‌లో ప్రధానమంత్రి కార్యాలయం ఇలా పేర్కొంది. "ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో జరిగిన తొక్కిసలాట బాధాకరం. తమ సన్నిహితులను మరియు ప్రియమైన వారిని కోల్పోయిన వారి పట్ల నా సానుభూతి. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని నేను ప్రార్థిస్తున్నాను. బాధితులకు ఏపీ ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తోంది." అని పేర్కొన్నారు. తిరుమల కొండలపై వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం టిక్కెట్ల కోసం బుధవారం రాత్రి వందలాది మంది భక్తులు పోటీ పడుతుండగా జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మరణించగా, డజన్ల కొద్దీ మంది గాయపడ్డారు.

## తిరుపతిలో తొక్కిసలాట తీవ్ర బాధాకరం



ఇంటర్నెట్ : లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బుధవారం తిరుపతి ఆలయంలో జరిగిన తొక్కిసలాట తీవ్ర బాధాకరం అని అన్నారు. ఈ క్లిష్ట సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలకు సాధ్యమైనంత సహాయం అందించాలని కోరారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదిక ఎక్స్ లో పోస్టు చేశారు. "తిరుపతిలో జరిగిన విషాదకరమైన తొక్కిసలాట తీవ్ర బాధాకరం. మృతుల కుటుంబాలకు నా హృదయపూర్వక సంతాపం. గాయపడిన వారందరికీ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను" అని రాహుల్ గాంధీ ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. "ఈ క్లిష్ట సమయంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు సాధ్యమైనంత సహాయం అందించాలని నేను కోరుతున్నాను" అని ఆయన పిలుపునిచ్చారు. తిరుమల కొండలపై ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం కోసం టిక్కెట్ల కోసం వందలాది మంది పోటీ పడుతుండగా బుధవారం సాయంత్రం జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మరణించగా, అనేక మంది గాయపడ్డారని ఒక అధికారి తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానాలు (టిటిడి) చైర్మన్ బి.ఆర్. నాయుడు మాట్లాడుతూ ఒకరి మృతదేహాన్ని గుర్తించినట్లు తెలిపారు.

# హెూం వర్క్ చేయకుంటే గోడకుర్చీ వేయిస్తారా

- ప్రియుడితో వెళ్తా, పెళ్లైన నెల రోజులకు విడాకులిస్తారా?
- కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'టెలి-లా'పోర్టర్‌కు వెల్లువెత్తిన విచిత్ర ప్రశ్నలు
- సలహాలు అడిగిన వారిలో 12 ఏళ్ల నుంచి 80 ఏళ్ల వయస్కులు
- పోర్టల్‌ను ఆశ్రయించిన వారిలో 19లక్షల మందితో యూపీ టాప్
- పోర్టల్‌ను ఆశ్రయించిన 3 లక్షల మంది ఏపీ, 3 లక్షల మంది తెలంగాణవాసులు
- దేశ వ్యాప్తంగా 'టెలి-లా'పోర్ట్‌లో రిజిస్టరైన వారి సంఖ్య కోటికి పైనే
- వివరాలు వెల్లడించిన కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ




న్యూఢిల్లీ: 'సార్.. నేను హెూంవర్క్ చేయకుంటే మా టీచర్ నన్ను గోడకుర్చీ వేయించవచ్చా? పిల్లలను కొట్టే తల్లిదండ్రులపై కేసు పెట్టవచ్చా? నేను సొంతింట్లో మరుగుదొడ్డి నిర్మించాలనుకుంటున్నాను. ప్రభుత్వం నుంచి ఏ మేరకు సహాయం అందుతుంది? అదెలా పొందాలి? ప్రేమికుడి దగ్గరకి వెళ్లాలనుకుంటున్నాను. వివాహమైన నెల రోజులకు విడాకులు సాధ్యమేనా?'పెళ్లైన 30ఏళ్ల తర్వాత విడాకులు తీసుకోవచ్చా?.. ఇలాంటి విచిత్ర ప్రశ్నలు కేంద్ర ప్రభుత్వ టెలీ-లా పోర్టల్‌కు పోటెత్తాయి. న్యాయ సలహాల కోసం ఇలా ఎన్నో రకాల ప్రశ్నలు అడుగుతూ దేశవ్యాప్తంగా లక్షలాది మంది పోర్టల్‌ను ఆశ్రయించారు. ఇలాంటి ప్రశ్నలు అడిగిన వారిలో 12 ఏళ్ల మైనర్ల నుంచి 80 ఏళ్ల వృద్ధుల వరకు ఉండటం విశేషం. గత సంవత్సరం పోర్టల్‌ను ఆశ్రయించిన వారి సంఖ్య కోటి దాటడం గమనార్హం. అత్యధికంగా ఉత్తరప్రదేశ్ నుంచి ఏకంగా 19 లక్షల మంది పోర్టల్‌ను ఆశ్రయించారు. ఎక్కువ మందితో ఉత్తర్‌ప్రదేశ్ తొలి స్థానంలో నిలిచింది. ఇక తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. ఆంధ్రప్రదేశ్‌లో మూడు లక్షలకు పైగా, తెలంగాణలో రెండు లక్షలకు పైగా వ్యక్తులు టెలి-లాను ఆశ్రయించారని కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దేశవ్యాప్తంగా న్యాయపరమైన హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించి వారికి న్యాయ సహాయం అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 'టెలి-లా'పోర్టల్‌ను ప్రారంభించిన విషయం విదితమే. ఈ పోర్టల్‌కు పౌరుల నుంచి మంచి స్పందన వస్తోంది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు అత్యంత తీవ్రమైన సమస్యలతో పాటు అసంబద్ధమైన విషయాలపైనా న్యాయ సలహాలు కోరుతున్నారు. దీని ద్వారా.. కొన్ని చోట్ల పిల్లలపై జరుగుతున్న తీవ్రమైన నేరాలు వెలుగులోకి వచ్చాయి. మైనర్ల నుంచి ఆసక్తికరమైన ప్రశ్నలు సైతం పోర్టల్ అందుకుంది. న్యాయ సలహాలే కాకుండా ప్రభుత్వ పథకాల సమాచారాన్ని తెలుసుకునేందుకు కూడా 'టెలి-లా'పోర్టల్‌ను పెద్దసంఖ్యలో పౌరులు ఆశ్రయించి తగు సూచనలు, సలహాలు పొందారు. ఈ పోర్టల్ ద్వారా అన్ని రకాల చట్టపరమైన సమస్యలపై లీగల్ సర్వీసెస్ అథారిటీకి చెందిన న్యాయవాదులు సంప్రదింపులు, సహాయంతోపాటు దిశానిర్దేశం చేస్తారు. 2024 డిసెంబర్ 31 నాటికి వివిధ రాష్ట్రాల నుండి 1,06,18,641 మంది న్యాయ సలహా కోసం పోర్టల్‌లో తమ పేర్లు నమోదు చేసుకున్నారు. వారిలో 1,0492,575 మందికి న్యాయ సహాయం, సంప్రదింపులు కూడా అందించారు. 'టెలి-లా'ను ఆశ్రయించిన టాప్ ఐదు రాష్ట్రాల్లో యూపీ తొలిస్థానంలో ఉంది. ఉత్తరప్రదేశ్‌లో మొత్తం 1,902,911 మంది ఆశ్రయించగా 1,888,805 మంది సలహాలు పొందారు. మధ్యప్రదేశ్‌లో 1,126,681 మంది పోర్టల్‌ను ఆశ్రయించగా 1,125,191 మంది సలహాలు పొందారు. మహారాష్ట్ర నుంచి 838,214 మంది ఆశ్రయించగా 834,149 మంది సలహాలు పొందారు. జమ్మూకశ్మీర్ నుంచి 694,208 మంది ఆశ్రయించగా 687,375 మంది సలహాలు పొందగలిగారు. రాజస్థాన్ నుంచి 650,980 మంది ఆశ్రయంగా పొందారు. వీరిలో 646,394 మందికి లాయర్లు సలహాలు ఇచ్చారు. దక్షిణాది రాష్ట్రాల్లో కర్ణాటక అగ్రస్థానంలో నిలిచింది. కర్ణాటక నుంచి 401,838 మంది టెలి-లా పోర్టల్‌ను ఆశ్రయించగా 369,859 మంది సలహాలు అందాయి. తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ముందంజలో నిలిచింది. ఆంధ్రప్రదేశ్ నుంచి 341,884 మంది పోర్టల్‌ను ఆశ్రయించగా 341,424మంది సలహాలు పొందారు. తెలంగాణ నుంచి 300,171 మంది ఆశ్రయించారు. వీరిలో 294,977 మందికి న్యాయవాదులు సలహాలు ఇచ్చారు. తమిళనాడు నుంచి 286,107 మంది ఆశ్రయంగా పొందగా 284,408 మంది సలహాలు పొందారు. కేరళ నుంచి 40,746 మంది పోర్టల్‌ను సలహాలు, సూచనలు అడగ్గా 36,891 మందికి సలహాలు ఇచ్చారు.

# తాజ్‌మహల్‌లో తెలంగాణ రాళ్లు!

### దేవరకొండ, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లోని క్రిస్టల్ క్వార్ట్జ్ రాళ్లను పాలరాతిలో పొదిగినట్లు గుర్తింపు

### కాలిఫోర్నియాకు చెందిన పలువురు నిపుణుల అధ్యయనంలో వెలుగులోకి ..



హైదరాబాద్ : పాలరాతిని పేర్చి అద్భుత కట్టడంగా తాజ్‌మహల్‌ను మొఘల్ వంశీయులు ఎలా సృష్టించారో నిగ్గు తేల్చేందుకు ప్రపంచవ్యాప్తంగా ఎందరో నిపుణులు అధ్యయనాలు చేస్తున్నారు. అలా కాలిఫోర్నియాలోని విఖ్యాత జెమోలాజికల్ లైబ్రరీ అండ్ రీసెర్చ్ సెంటర్ నుంచి రిటైర్డ్ లైబ్రేరియన్ డిర్లామ్, రీసెర్చ్ లైబ్రేరియన్ రోజర్స్, సంస్థ డైరెక్టర్ వెల్డన్‌లు కూడా నాలుగైదేళ్లలో విడతలవారీగా వచ్చి అధ్యయనం చేపట్టారు. పైకి పాలరాతి నిర్మాణమే అయినప్పటికీ తాజ్ నిర్మాణంలో వజ్రాలు, వైఢూర్యాలు, రత్నాలు, ముత్యాలు, స్ఫటికాలు, పచ్చలు.. ఇవి కూడా పొందికగా ఒదిగిపోయాయని తెలిసి వారు అధ్యయనానికి వచ్చారు. అలా జరిగిన వారి అధ్యయనం ద్వారానే తాజ్‌మహల్ నిర్మాణానికి రాళ్లెత్తిన కూలీలు పనిలోపనిగా మన దేవరకొండ, మహబూబ్‌నగర్ ప్రాంతం నుంచి వచ్చిన రాళ్లనూ మోశారని వెలుగు చూసింది.

### పర్చిన్‌కారీ పద్ధతిలో..

పాలరాతిపై వివిధ ఆకృతులతో కూడిన నగిషిలను విడిగా పేర్చినట్లుగా కాకుండా పాలరాతిలో అంతర్భాగంగా ఉండేలా చేయాలని అప్పట్లో నిర్ణయించారు. ఇందుకు పర్చిన్‌కారి పద్ధతిని అనుసరించారు. ఇటలీ, గ్రీస్‌లలో పుటిన పియెట్రా డ్యూరాకు కాస్త దగ్గరి పోలికుండే ఈ పర్చిన్‌కారి కళ 16వ శతాబ్దంలో భారత్‌లో అభివృద్ధి చెందింది. ముందుగా పాలరాతిపై ఆ ఆకృతిని గీసి దాని ప్రకారం రాయిని కట్ చేశారు. అదే ఆకృతిలో రంగురాళ్లను అరగదీసి సానబెట్టి మెరుపు తెప్పించాక, పాలరాయిని కట్ చేసిన భాగంలో పొదిగారు. దీంతో ఆ డిజైన్ రాయిలో భాగమనే భ్రమ కలిగిస్తోంది. అలా తాజ్‌మహల్ కట్టడంలో పాలరాతిలో ఇలాంటి ఎన్నో ఆకృతులు ఒదిగిపోయాయి. వాటిల్లో మన తెలంగాణ ప్రాంత రాళ్లు కూడా చిరస్థాయిగా మిగిలిపోయాయి. ఇంకొన్ని రాళ్లను పియెట్రా డ్యురా పద్ధతిలో పాలరాతిపై ప్రత్యేక జిగురుతో అతికించి కళాత్మకంగా ఆకృతులద్దారు.

### పలుగురాయిలో భాగమే..

తెలంగాణలోని చాలా ప్రాంతాల్లో పలుగురాళ్లు కనిపిస్తాయి. అలాంటి రాళ్లలో కొన్ని క్రిస్టల్ (పారదర్శకంగా) లక్షణాలు కలిగి ఉంటాయి. వాటినే క్రిస్టల్ క్వార్ట్జ్‌గా పేర్కొంటారు. అవి విలువైన స్ఫటికంలో భాగమే. వాటిని నగల నగిషిల్లో వినియోగిస్తారు.

### మన రాళ్లే ఎందుకు?..

తాజ్ కట్టడం గోడలపై పాలరాయి పరుచుకుంది. కానీ ప్రతి నిర్మాణంలోనూ కొత్తదనాన్ని కోరుకున్న మొఘల్ వంశీయులు ఆ పాలరాతి మీదుగా పూలతో కూడిన లతలు అల్లుకున్న అనుభూతిని కలిగించాలనుకున్నారు. నగల్లో వాడే వజ్రాలు, పచ్చలు, కెంపులు.. ఇలా అన్నింటినీ ఈ నగిషిలకు వాడాలని నిర్ణయించి వాటికి ప్రపంచంలో ఏయే ప్రాంతాలు ప్రసిద్ధో గుర్తించారు. ఆయా దేశాలను గాలించి వాటిల్లో మేలిమి వాటిని సేకరించి తెచ్చి తాజ్‌మహల్ నిర్మాణంలో వాడారు. అలా వాడే విలువైన రాళ్ల జాబితాలో క్రిస్టల్ క్వార్ట్జ్ (ఓ రకమైన స్ఫటికం) కూడా ఒకటి. వాటికి ఏ ప్రాంతాలు ప్రసిద్ధిగాంచాయో గాలిస్తే.. గోల్కొండ మైన్ అనే సమాధానం వచ్చింది. కృష్ణా నదీ తీరాన్ని ఆసరా చేసుకొని గోల్కొండ గనులు విస్తరించాయి. ఇది వజ్రాలతోపాటు క్రిస్టల్ క్వార్ట్ జ్ కూడా ప్రసిద్ధే. అయితే ఇది ఆ గనుల ఆమూలాగ్రంలో లభించదు. మేలిమి రాళ్లు ప్రస్తుత దేవరకొండ, మహబూబ్‌నగర్‌లలోనే దొరికేవి. దీంతో ఈ ప్రాంతం నుంచి క్రిస్టల్ క్వార్ట్జ్ రాళ్లను తెప్పించారన్నది ఇప్పుడు వెలుగుచూస్తున్న విషయం.

### నాణ్యత ఆధారంగా చూస్తే ఈ ప్రాంతానివే..

తాజ్‌మహల్‌లోని రాళ్లలో మేలిమి స్ఫటికంలా ఉన్నవి లభించే ప్రాంతాలు దేవరకొండ, మహబూబ్‌నగర్ పరిసరాలే. మేలిమి రాళ్లను సేకరించిన షాజహాన్.. ఈ రాళ్ల విషయంలోనూ నాణ్యమైనవే గుర్తించారు. అప్పటి వర్తకంలో కీలకంగా ఉన్న ప్రాంతాల నుంచే సేకరించినందున అవి ఈ ప్రాంతాలకు చెందినవిగానే పరిగణించాల్సి ఉంటుంది.

# వెదురు సాగుకు ఎదురు లేదు

### కోతకొచ్చిన వెదురు సాగు ఆరంభంలోనే అధరహెూ

### ఎకరాకు 15 నుంచి 20 టన్నుల దిగుబడి

### తోట వద్దకే క్యూ కడుతున్న వ్యాపారులు



చిన్న, సన్నకారు రైతుల జీవితాల్లో వెలుగులు నింపే సామర్థ్యమున్న ఆకుపచ్చని బంగారం అది. సారవంతం లేని భూమైనా పర్వాలేదు.. గ్యారంటీగా పంట పండుతుంది. రైతులకు కాసుల వర్షం కురిపిస్తుంది. రైతుల ఆర్థికాభివృద్ధికి దోహదపడే పంటగా గుర్తింపు పొందిన ఆ పంటే వెదురు సాగు. గ్రామీణ పేదలకు మంచి ఉపాధి అవకాశాలు కల్పించే వనరు కూడా వెదురే కావడం గమనార్హం. వెదురు వినియోగం పెరిగే కొద్ది మార్కెట్‌లో దాని విలువ బంగారంతో సమానంగా ఎగబాకుతోంది. అందుకే దీనిని 'గ్రీన్ గోల్డ్' (ఆకుపచ్చని బంగారం)గా ముద్దుగా పిలుస్తుంటారు. స్వల్ప పెట్టుబడితో దీర్ఘకాలిక ఆదాయం పొందే ఈ పంటపై ఓ చిరుద్యోగి దృష్టి సారించి సఫలీకృతుడయ్యారు. సాగు ఆరంభంలో అందరూ నవ్వుకున్నా... పట్టువీడని విక్రమార్కుడిలా సత్ఫలితాలు సాధించారు. అందరి చేత శభాష్ అనిపించుకున్నారు.

రాయదుర్గం: అనంతపురం జిల్లాలో వెదురు సాగు రైతు అంటూనే ఠక్కున గుర్తొచ్చేది గుమ్మఘట్ట మండలం గొల్లపల్లికి చెందిన పాటిల్ వంశీకృష్ణారెడ్డి. జిల్లాలో తొలిసారి వెదురు సాగుకు శ్రీకారం చుట్టి అటు ఉద్యానశాఖ అధికారుల్లో, ఇటు అన్నదాతల్లో ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఎంబీఏ, ఎల్ఎల్‌బీ పూర్తి చేసిన ఆయన బళ్లారిలోని ఓ ప్రైవేట్ కంపెనీలో చిరుద్యోగిగా స్థిరపడ్డారు. కరోనా కారణంగా ఉద్యోగం వీడి వ్యవసాయంపై దృష్టి సారించారు. అందరిలా వరి, మొక్కజొన్న, రాగి, సజ్జ, పత్తి లాంటి పంటలు కాకుండా వినూత్న ఆలోచనతో 10 ఎకరాల్లో వెదురు సాగు చేపట్టారు. ఎకరాకు రూ.50 వేలు చొప్పన రూ.5 లక్షలు పెట్టుబడి అయింది. మూడేళ్ల పాటు పంటను కాపాడుతూ వచ్చారు. ఇది చూసిన చాలా మంది హేళనగా మాట్లాడారు. అయినా ఆయన వెనుదిరిగి చూడలేదు.

### మూడేళ్ల తర్వాత కోతలు..

వంశీకృష్ణారెడ్డి సాగు చేసిన వెదురు పంట మూడేళ్ల తర్వాత ప్రస్తుతం కోతకు వచ్చింది. ఎకరాకు 15 నుంచి 20 టన్నుల వరకు దిగుబడి వచ్చింది. మార్కెట్లో టన్ను వెదురు ధర రూ.6 వేలు పలుకుతోంది. నాణ్యమైన వెదురు కావడంతో వంశీకృష్ణారెడ్డి పొలం వద్దకే కొనుగోలుదారులు క్యూ కడుతున్నారు. ఈ క్రమంలో ధర పెంచేందుకు కూడా వెనుకాడడం లేదు. సరాసరి ఎకరాకు 20 టన్నులతో పదెకరాలకు 200 టన్నులకు పైగా దిగుబడి వచ్చింది. టన్ను రూ.6 వేలతో లెక్కించినా రూ.12 లక్షల ఆదాయం ఇంటి వద్దకే సమకూరింది. వచ్చే ఏడాది 25 నుంచి 30 టన్నులు, ఐదో ఏడాది 45 నుంచి 50 టన్నులకుపైగా దిగుబడి వస్తుందని రైతు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

### ఒక్కసారి పంట కోతలు చేపడితే..

ఆ తర్వాత కేవలం నీటి తడులతోనే పంట ఏపుగా పెరుగుతుందని పేర్కొంటున్నారు. పైగా కోత దశకు వచ్చిన వెదురు పంటలో వ్యర్థమన్నదే ఉండదంటున్నారు. చిన్న పరిమాణంలో ఉన్న వెదురు కర్రలకు సంబంధించి టన్ను రూ.5వేలకు పైగా చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. వీటిని టమాట, ఇతర పంటల సాగులో ఊతకర్రలుగా వినియోగిస్తుంటారు.

### ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఉన్నాయి..

సాగుకు యోగ్యంగా లేని భూములైన సరే నీటి వసతి ఉంటే వెదురు సాగుకు అనుకూలం. వెదురు సాగుకు ముందుకు వచ్చే రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందజేస్తాం. ఎకరం పది సెంట్లలో నర్సరీ ఏర్పాటు చేసుకుంటే రూ.10 లక్షలు ఇస్తాం. వెదురు మొక్కలు రాయితీతో అందించడంతో పాటు ప్రధాన పంటగా సాగు చేస్తే హెక్టారుకు రూ.50 వేలు చెల్లిస్తాం.

## ఈ నెల నుంచే యుసిసి చట్టాన్ని అమలు చేస్తాం



బరేలీ: ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఈ నెల నుంచే ఏకరూప పౌర స్మృతి (యుసిసి) అమలు కానున్నది. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర సిఎం పుష్కర్ సింగ్ థామి తెలిపారు. గురువారం బరేలీలో 29వ ఉత్తరాయణి మేళాని పుష్కర్ సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఉత్తరాఖండ్ రాష్ట్రంలో యుసిసిని ఈ నెల నుంచే అమలు చేస్తాం' అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా యుసిసి ప్రాధాన్యత గురించి నొక్కి చెప్పారు. బాబా సాహబ్ భీమ్ రావ్ అంబేద్కర్ ఆర్టికల్ 44 ను ప్రవేశపెట్టినప్పుడు, అతను రెండు రాష్ట్రాలు, దేశాలలో ఏకరీతి సివిల్ కోడ్ అమలులో ఉండేలా నిబంధన పెట్టారు" అని థామి చెప్పారు. కాగా, 2024 ఫిబ్రవరి ఏడవ తేదీన ఉత్తరాఖండ్ రాష్ట్రం ఉమ్మడి పౌర స్మృతి బిల్లును పాస్ చేసింది. ఆ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం కూడా వెంటనే దక్కింది. ఆ తర్వాత మార్చి 12, 2024లో నోటిఫికేషన్ జారీ చేశారు. ఉమ్మడి పౌర స్మృతి 2024 చట్టాన్ని రూపొందించారు. జనవరి 2025 నుంచి ఆ చట్టాన్ని పూర్తిగా అమలు చేయనున్నట్లు చెప్పారు. యూసీసీ అమలు కోసం ప్రత్యేక పోర్టల్, మొబైల్ యాప్ డెవలప్ చేశారు. మహిళలు, పిల్లల సాధికారతే లక్ష్యంగా యూసీసీ అమలు ఉంటుందని సీఎం థామి గతంలో తెలిపారు.

## బిజెపిని ఎలా ఢ కొట్టాలనేది ఆప్, కాంగ్రెస్‌లే నిర్ణయించుకోవాలి



శ్రీనగర్ : దేశ రాజధాని ఢిల్లీలో వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గత కొన్నిరోజులుగా ఇండియా బ్లాక్‌లో మిత్ర పక్ష పార్టీలుగా ఉన్న ఆప్, కాంగ్రెస్‌లు..అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం శత్రువులుగా మారాయి. ఈ పార్టీ నేతలు పరస్పరం నిందారోపణలు చేసుకుంటున్నారు. ఈ ఇరు పార్టీల నేతల విమర్శలు దేశవ్యాప్తంగా చర్చకు దారితీస్తున్నాయి. హాట్ టాపిక్‌గానూ మారాయి. ఈ నేపథ్యంలో బిజెపితో తలపడాలంటే.. కచ్చితంగా ఆప్, కాంగ్రెస్‌లు మెరుగ్గా పోరాడాల్సి ఉందని జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అభిప్రాయపడ్డారు. తాజాగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా బ్లాక్ కాంగ్రెస్ కంటే.. ఆప్‌కే ఎక్కువ మద్దతు ఇస్తుందా? అని గురువారం మీడియా సమావేశంలో విలేకరులు అడిగిన ప్రశ్నకు.. ఒమర్ అబ్దుల్లా స్పందించారు. 'ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలతో మాకు సంబంధం లేదు. దానిపై నేను మాట్లాడను. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపిని ఢకొట్టాలంటే.. ఆప్, కాంగ్రెస్ పార్టీలతోపాటు ఇతర పార్టీలు ఎలా మెరుగ్గా పోరాడాలో నిర్ణయించుకోవాలి' అని ఆయన జవాబిచ్చారు. కాగా, లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలనే లక్ష్యంతోనే కాంగ్రెస్, ఎస్‌పి, ఎన్‌సిపి, యుబిటి, ఆప్, సిపిఐ(ఎం), సిపిఐ, జెఎంఎం, డిఎంకెతోపాటు పలు పార్టీలు ఇండియా బ్లాక్‌లో భాగమయ్యాయి. ఇటీవల జరిగిన జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్, సిపిఐ(ఎం), ఇతర పార్టీలు కలిసి పోటీ చేసి విజయం సాధించాయి.ఎ

## ప్రవాసి భారతీయ దివాస్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రధాని



భువనేశ్వర్ : నేడు ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో జరిగిన 18వ ప్రవాసి భారతీయ దివాస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మోడీకి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ, విదేశాంగ శాఖామంత్రి ఎస్. జై శంకర్ ఘన స్వాగతం పలికారు. 'ప్రవాస భారతీయ దివాస్ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు. దేశాభివృద్ధిలో భారతీయుల సహకారం మరువలేనిది. మన దేశ కళలు, సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచం మొత్తం ప్రచారం చేసేందుకు మనమందరం ఈరోజు ప్రతిజ్ఞ చేద్దాం' అని ఆ రాష్ట్ర సిఎం ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. కాగా, ప్రవాస భారతీయ దివాస్ కార్యక్రమంలో పాల్గొనేందుకు 50 దేశాలకు పైగా వివిధ దేశాల్లో నివశిస్తున్న భారతీయులు పెద్ద సంఖ్యలో నమోదు చేసుకున్నారు.

## ఉత్తరాది రాష్ట్రాలను వణికిస్తున్న చలి



న్యూఢిల్లీ : ఉత్తరాది రాష్ట్రాలను చలి వణికిస్తోంది. మరోసారి ఢిల్లీలో గాలి నాణ్యతలు (ఎక్యూఐ) పడిపోయాయి. గురువారం ఉదయం 7 గంటలకు ఢిల్లీలో 299 వద్ద ఎక్యూఐ నమోదైందని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. ఆదివారం నుంచి వరుసగా ఢిల్లీలో వాయునాణ్యతలు పడిపోతున్నాయి. దీంతో ఢిల్లీని పొగమంచు కమ్మేసింది. రహదారులు కూడా కనిపించని పరిస్థితి నెలకొంది. ఈరోజు ఉదయం 5.30 గంటలకు కనిష్ట 6.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. కాగా, ఉత్తరాది రాష్ట్రాలను చలి వణికిస్తున్న సంగతి తెలిసిందే. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఈరోజు దట్టమైన మంచు కురిసింది. 7.30 గంటలకు లక్నోలో 7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ప్రయాగ్‌రాజ్‌లో 7.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు ఐఎండి తెలిపింది. హర్యానా, అంబాలాలో జనవరి 14 వరకు కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. జమ్మూకాశ్మీర్‌లో చలి తీవ్రత ఎక్కువగా ఉంది. గురువారం 8.30 గంటలకు -3.2, గుల్మార్గ్ -4.6, పహల్గామ్‌లో -10.3, బనిహల్ 4.8, కుప్వారాలో -3.6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది.

## బ్రాండ్ ఇమేజ్ పెంచేందుకే ఫార్ములా ఈ-రేస్



హైదరాబాద్: తెలంగాణకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడం, హైదరాబాద్ నగర బ్రాండ్ ఇమేజ్‌ను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఫార్ములా ఈ-రేస్ కేసు నిర్వహించామని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్ములా ఈ-రేస్ కేసులో ఏసీబీ విచారణకు హాజరయ్యేందుకు వెళ్లే ముందు నందినగర్‌లోని తన నివాసం వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. న్యాయస్థానాలు, చట్టాలు, రాజ్యాంగంపై తమకు సంపూర్ణ విశ్వాసం, గౌరవం ఉందన్నారు. తాము ప్రభుత్వంలో ఉన్నప్పుడు బామ్మర్దులకు, కొడుకుకు కాంట్రాక్టులు ఇవ్వలేదని ఆయన వ్యాఖ్యానించారు. తాను 50 లక్షల రూపాయలతో ఎమ్మెల్యేని కొనడానికి వెళ్లిన దొంగను కాదు అంటూ రేవంత్ రెడ్డిని కేటీఆర్ విమర్శించారు. తాను అవినీతి చేయలేదని, కొంతమంది కాంగ్రెస్ నేతలు తనపై బురద చల్లి పబ్బం గడుపుకొంటున్నారని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై మాట్లాడుతూనే ఉంటామని కొట్లాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. ఇంకో వెయ్యి కేసులు పెట్టినా ఎదుర్కొంటామని, తమను పక్కదోవ పట్టించలేరని పేర్కొన్నారు.

# గౌరవం నిలపాలి!



తమిళనాడు సర్కారుకూ, ఆ రాష్ట్ర గవర్నర్‌కూ పొసగడం లేదన్నది కొన్నేళ్ళుగా జగమెరిగిన సత్యమే. ఆ విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. నూతన సంవత్సరంలో తమిళనాడు శాసనసభ తొలిసారి సమావేశమైనప్పుడు సభను ఉద్దేశించి గవర్నర్ చేయాల్సిన ప్రారంభ ప్రసంగం వరుసగా మూడో ఏడాది సైతం రచ్చ రాజేసింది. శాసనసభలో ప్రసంగించకుండానే గవర్నర్ ఆర్.ఎన్. రవి నిష్క్రమించడం వివాదాస్పదమైంది. రాష్ట్రాల యూనియనైన భారత సమాఖ్య వ్యవస్థలో గవర్నర్ల పాత్రపై ఇది మళ్ళీ చర్చకు తావిచ్చింది. అత్యంత గౌరవాస్పదమైనదైన గవర్నర్ పదవి, ఇటీవల గవర్నర్లు కొందరు వ్యవహరిస్తున్న తీరు దురదృష్టవశాత్తూ చర్చనీయాంశమవుతోంది. రాజ్యాంగబద్ధ పదవిని చేపట్టాక రాగద్వేషాలకు అతీతంగా వ్యవహరించాల్సిన వ్యక్తులు పక్షపాత వైఖరితో వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు ఆ యా రాష్ట్ర ప్రభుత్వాలతో కయ్యానికి కాలుదువ్వుతూ, రాజ్యాంగ పరిధిని మించి ప్రవర్తిస్తున్నారన్నదీ నిష్ఠురసత్యమే. గవర్నర్ హోదా దుర్వినియోగం కావడం కొత్త ఏమీ కాదు. అదో సుదీర్ఘ చరిత్ర. ఒకప్పుడు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ చక్రం తిప్పిన రోజుల్లో గవర్నర్లు వట్టి రబ్బరు స్టాంపులనే పేరుండేది. కేంద్రం పనుపున రాష్ట్రాల్లో ప్రతిపక్ష ప్రభుత్వాలను ఒక్క కలం పోటుతో బర్తరఫ్ చేశారనే దుష్కీర్తికీ కొదవ లేదు. ఢిల్లీ గద్దెపై పార్టీ జెండా మారినా... ఇప్పుడూ అదే రకమైన దుర్వినియోగం వేరొక పద్ధతిలో కొనసాగుతోందని వాపోవాల్సి వస్తోంది. గతంలో కాంగ్రెస్ పాలకులు చేశారు కాబట్టి ఇప్పుడు మేమూ ఆ రకంగానే ప్రవర్తిస్తామని ప్రస్తుత పాలకులనుకుంటే అది సమర్థనీయం కాదు. రాజ్యాంగ విధినిర్వాహక పదవుల దుర్వినియోగం వ్యక్తులకే కాక, వ్యవస్థకూ మాయని మచ్చవుతుంది. 'టీమ్ ఇండియా' అంటూ కేంద్ర పాలకులు తరచూ ఆదర్శాలు పైకి వల్లె వేస్తున్నా, ఆచరణలో జరుగుతున్నది వేరు. బీజేపీయేతర ప్రభుత్వాలను లక్ష్యంగా చేసుకొని, రాజ్‌భవన్‌ను రాజకీయ అస్త్రంగా వాడుతున్నారనే ఆరోపణ... కొన్నేళ్ళుగా కేరళ నుంచి కశ్మీర్ దాకా అనేకచోట్ల వినిపిస్తున్నది. తమిళనాట డీఎంకే సర్కారుతో గవర్నర్ రవికి మొదటి నుంచీ ఉప్పూ నిప్పే! ఏళ్ళ తరబడి పాటిస్తూ వస్తున్న వ్యవస్థీకృత సభా సంప్రదాయాలను తోసిరాజనడమే కాదు... లౌకికవాదం సహా పలు అంశాలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ వచ్చారు. సాక్షాత్తూ రాజ్యాంగమే లౌకికవాదాన్ని ఔదలదాల్చిన దేశంలో... రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన గవర్నరే... అది వట్టి యూరోపియన్ సిద్ధాంతమనీ, భారతదేశంలో దానికి చోటులేదనీ వ్యాఖ్యానించారు. అది తీవ్ర విమర్శలకు తావిచ్చింది. ఆ మధ్య ప్రసారభారతి కార్యక్రమంలో, ఇప్పుడు చట్టసభలో జాతీయ గీతాలాపనపై ఆయన రగడ చేశారు. నిజానికి, తమిళనాట అధికారిక కార్యక్రమాలన్నిటా 'తమిళతల్లి స్తుతి' (తమిళ్‌తాయ్ వాళ్తు)ని ప్రార్థనా గీతంగా పాడడం 1970 నుంచి ఉన్నదే. 2021 డిసెంబర్‌లో దాన్ని రాష్ట్ర గీతంగానూ ప్రకటించారు. తమిళ ప్రభుత్వ కార్యక్రమాలన్నిటినీ తమిళ్‌తాయ్ వాళ్తుతో ఆరంభించి, జాతీయ గీతాలాపనతో ముగించడం దశాబ్దాల సంప్రదాయం. ఆ సంగతే ముందుగానే ప్రభుత్వం చెప్పినప్పటికీ, దాన్ని గౌరవించాల్సిన గవర్నర్ పదేపదే విభేదించడం, అంతటితో ఆగక 'ద్రావిడనాడు' భావనపైనే అభ్యంతరాలు చెప్పడం, ఒక కార్యక్రమంలో అధికారిక గీతం నుంచి ద్రావిడనాడు ప్రస్తావన అనుమానాస్పద రీతిలో తొలగింపునకు గురికావడం... అన్నీ వివాదాలే. సభాసమావేశాల ప్రారంభ ప్రసంగంలో ప్రభుత్వ విధానప్రకటనను సభ్యుల ముంగిట ప్రతిపాదించడం గవర్నర్ రాజ్యాంగ విధి. కానీ, 2023లోనూ రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రసంగ పాఠంలో 'ద్రావిడ నమూనా పాలన' సహా కొన్ని అంశాలను రవి ఉద్దేశపూర్వకంగానే వదిలేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నాయన్నదీ చదవలేదు. అదేమంటే, ప్రసంగపాఠంలో కొన్ని అంశాలు తప్పుదోవ పట్టిస్తున్నాయంటూ తీవ్రమైన వ్యాఖ్యే చేశారు. పెరియార్ రామసామి, కామరాజ్, అణ్ణాదురై, కరుణానిధి, అంబేద్కర్ లాంటి పేర్లను చదవడానికి నిరాకరించడం, 'తమిళనాడు' బదులు 'తమిళగం' అనాలనడం రవిపై గతంలోనే విమర్శల వేడి పెంచాయి. ఇలా రాజ్యాంగ పరిధిని పదేపదే ఉల్లంఘించి, వివాదాలకు కేంద్రమవడం సరికాదు. ఆ మాటకొస్తే ప్రజలెన్నుకున్న ప్రభుత్వంతో కేంద్ర పాలకులు కూర్చోబెట్టిన గవర్నర్లు తలపడడం, ప్రభుత్వ అధికారిక బిల్లుల్ని ఆమోదించకుండా తాత్సారం చేయడం, వైస్ ఛాన్సలర్ల నియామకానికి మోకాలడ్డడం, బాహాటంగా పాలనను విమర్శించడం... ఇవన్నీ పశ్చిమ బెంగాల్, పంజాబ్, కర్ణాటక సహా పలుచోట్ల కొద్దికాలంగా చూస్తున్నదే. రాజ్‌భవన్లు రాజకీయ కేంద్రాలవుతున్నాయన్న విమర్శకు ఇలాంటివే కారణం. ప్రాథమిక హక్కుల్లో భాగంగా వ్యక్తిగత హోదాలో ఎవరికి ఎలాంటి అభిప్రాయాలున్నా తప్పు లేదు. భావప్రకటన స్వేచ్ఛను తప్పుపట్టనూ లేము. కానీ, రాజ్యాంగబద్ధ హోదాలో ఉన్న వ్యక్తుల నుంచి ఆశించేది వేరు. సదరు హోదా తాలూకు గౌరవానికి భిన్నమైన అభిప్రాయాల్ని వ్యక్తీకరించినా, ప్రజా ప్రభుత్వ పాలనకు రాజ్యాంగహోదాతో అభ్యంతరం చెప్పినా అది హర్షణీయం కాదు. ఒక విధంగా అది రాజ్యాంగ విధులకే ఉల్లంఘన. రాష్ట్ర మంత్రిమండలి సలహా సూచనల మేరకే గవర్నర్ వ్యవహరించాలంటూ 1974లోనే ఏడుగురు సభ్యుల సుప్రీమ్ కోర్ట్ ధర్మాసనం చెప్పిన మాట శిరోధార్యం కావాలి. కేంద్రంలో రాష్ట్రపతి లాగా, రాష్ట్రంలో ప్రభుత్వ ఆలోచనకు అద్దం పట్టాల్సిన గవర్నర్లు ఆ రాజ్యాంగ విధిని విస్మరించ లేరు. వన్నె తగ్గించే పనుల్ని మానుకుంటేనే ప్రజాస్వామ్య స్ఫూర్తి గెలుస్తుంది. రాజ్యాంగ రూపకర్తల సదాశయం నిలుస్తుంది.

# మరో సరికొత్త కనిష్టానికి రూపాయి

### బాబోయ్ రూపాయ్
### 17 పైసలు పతనమై 85.91 వద్ద ముగింపు
### గతేడాది సుమారు 3 శాతం డౌన్
### దిగుమతులు, విదేశీ విద్య మరింత భారం
### ఐటీకి లాభించినా.. పోటీపరంగా ప్రతికూలం



కీలక కరెన్సీగా చలామణీ అవుతున్న డాలర్ మారకంలో రూపాయి విలువ నానాటికీ తగ్గిపోతోంది. తాజాగా బుధవారం 17 పైసలు పతనమై మరో కొత్త కనిష్ట స్థాయి 85.91కి క్షీణించి 86 స్థాయికి మరింత చేరువైంది. గతేడాది మొత్తం మీద చూస్తే రూపాయి విలువ 3 శాతం కరిగిపోయింది. అంతర్జాతీయంగా భౌగోళిక .. రాజకీయ అనిశ్చితి, మన మార్కెట్ల నుంచి విదేశీ పెట్టుబడులు తరలిపోతుండటం, మిగతా కరెన్సీలతో పోలిస్తే డాలరు బలపడుతుండటం, పెరుగుతున్న వాణిజ్య లోటు .. ముడి చమురు రేట్లులాంటి అంశాలు రూపాయి పతనానికి కారణమవుతున్నాయి. ఇలా రూపాయి రోజురోజుకూ సెంచరీకి దగ్గరవుతుండటం పలు వర్గాలను కలవరపెడుతోంది. రూపాయి పడిపోవడం కొన్ని ఎగుమతుల ఆధారిత రంగాలకు లాభించేదే అయినా.. దిగుమతుల ఆధారిత రంగాలకు మాత్రం బిల్లుల మోత మోగిపోతోంది. విదేశీ విద్య కూడా భారమవుతోంది. ఈ నేపథ్యంలోనే రూపాయి పతనంతో ప్రభావితమయ్యే అంశాలపై ప్రత్యేక కథనం.

### ఎగుమతి చేసే ఆటో కంపెనీలకు ఓకే..

వాహనాలను ఎగుమతి చేస్తున్న బజాజ్ ఆటో, మారుతీ సుజుకీ వంటి దేశీ ఆటోమొబైల్ కంపెనీలకు రూపాయి క్షీణత లాభించనుంది. అలాగే, ఆటో విడిభాగాల తయారీ సంస్థల ఆదాయాల్లో కూడా ఎక్కువ భాగం ఎగుమతుల నుంచి వస్తుండటంతో వాటికి కూడా ప్రయోజనకరంగానే ఉంటుంది. భారత ఆటోమొబైల్ విడిభాగాల ఎగుమతుల్లో అమెరికా వాటా ఏకంగా 33 శాతంగా ఉంటోంది. మరోవైపు, దిగుమతుల ఆధారిత లగ్జరీ కార్ల తయారీ సంస్థలైన మెర్సిడెస్-బెంజ్, బీఎండబ్ల్యూ, ఆడి, వోల్వోలాంటి కంపెనీలకు మాత్రం రూపాయి పతనం ప్రతికూలమే అవుతుంది.

### ఐటీ, ఫార్మా హ్యాపీస్...

దేశీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) రంగానికి రూపాయి క్షీణత బాగా లాభిస్తుంది. చాలామటుకు సంస్థల ఆదాయాలు డాలర్లలోనే ఉండటం వల్ల రూపాయి 1 శాతం క్షీణిస్తే ఐటీ కంపెనీల ఆదాయం సుమారు 0.5 శాతం, లాభం దాదాపు 1.5 శాతం పెరుగుతుందని అంచనా. మూడో త్రైమాసికంలో డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 125 పైసలు పైగా పతనమైంది. దీంతో ఐటీ సంస్థల మార్జిన్లు 30-50 బేసిస్ పాయింట్లు (0.30-0.50 శాతం) వరకు పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. అయితే, ఇదే సమయంలో చైనా యువాన్, జపనీస్ యెన్, మెక్సికన్ పెసోలాంటివి కూడా పతనం కావడం వల్ల ఆకర్షణీయమైన రేటుకు సేవలు అందించడంలో మన సంస్థలకు పోటీ పెరిగిపోతోంది. ఇక ఫార్మా విషయానికొస్తే.. మన ఫార్మా ఎగుమతుల్లో మూడో వంతు వాటా అమెరికా మార్కెట్‌దే ఉంటోంది కాబట్టి ఎగుమతి కంపెనీలకు రూపాయి పతనం సానుకూలంగా ఉంటుంది. అయితే, రూపాయి క్షీణత వల్ల.. దేశీ మార్కెట్‌పై ఫోకస్ పెట్టే సంస్థలకు వ్యయాలు పెరుగుతాయి.

### దిగుమతులకు భారం..

చమురు, పసిడి మొదలైన వాటి కోసం భారత్ ప్రధానంగా దిగుమతులపై ఆధారపడాల్సి వస్తోంది. పెట్రోల్‌తో మొదలెడితే ప్లాస్టిక్, ఎరువుల వరకు మనకు నిత్యం అవసరమయ్యే అనేక ఉత్పత్తులు, సర్వీసుల్లో క్రూడాయిల్ కీలకపాత్ర పోషిస్తోంది. ఆయిల్ రేటు పెరిగిందంటే.. దానికి సంబంధమున్న వాటన్నింటి రేట్లూ పెరుగుతాయి. రూపాయి మారకం విలువ వచ్చే ఏడాది వ్యవధిలో సగటున ప్రస్తుత స్థాయిలోనే ఉంటే దిగుమతుల బిల్లు భారం ఏకంగా 15 బిలియన్ డాలర్లకు పైగా (సుమారు రూ. 1.27 లక్షల కోట్లు) పెరగవచ్చని అంచనా. కరెన్సీ బలహీనపడటం వల్ల వంటనూనెలు, పప్పులు, యూరియా, డీఏపీలు మొదలైన దిగుమతులపై ప్రభావం ఎక్కువగా పడుతుంది. ప్రస్తుతం భారత్‌లో అసెంబుల్ చేసే స్మార్ట్‌ఫోన్లలో 80-90 శాతం వరకు దిగుమతి చేసుకున్న విడిభాగాలు ఉంటున్నాయని, ఫలితంగా రూపా యి క్షీణత వల్ల స్మార్ట్‌ఫోన్లతో పాటు ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులు ప్రియమవుతాయని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. ఎలక్ట్రానిక్స్‌కు సంబంధించి కరెన్సీ విలువ 5 శాతం క్షీణిస్తే వ్యయాలు 2 శాతం పెరుగుతాయని అంచనా. థర్మల్ విద్యుత్ ప్లాంట్ల కోసం దిగుమతి చేసుకున్న బొగ్గును కూడా వాడుతుంటారు. మారకం విలువ ఒక్క రూపాయి మారినా.. దిగుమతి చేసుకున్న బొగ్గుతో నడిచే పవర్ ప్రాజెక్టుల్లో ఉత్పత్తి చేసే విద్యుత్ వ్యయాలు యూనిట్‌కి 4 పైసల మేర మారిపోతాయి.

### విదేశాల్లో చదువు.. తడిసిమోపెడు..

చాలామటుకు అంతర్జాతీయ యూనివర్సిటీలు విదేశీ కరెన్సీల్లోనే (డాలరు, పౌండ్లు, యూరోల్లాంటివి) ట్యూషన్ ఫీజులు వసూలు చేస్తాయి. దీంతో రూపాయి బలహీనపడే కొద్దీ ఫీజుల భారం పెరుగుతుంటుంది. అలాగే విద్యాభ్యాసం కోసం అక్కడ నివసించే భారతీయ విద్యార్థుల రోజువారీ ఖర్చులు (ఇంటద్దె, ఆహారం, రవాణా మొదలైనవి) మన మారకంలో చూసుకుంటే పెరిగిపోతాయి. ఉదాహరణకు సగటున 50,000 డాలర్ల ట్యూషన్ ఫీజును పరిగణనలోకి తీసుకుంటే, గతేడాది రూపాయి విలువ 3 శాతం పడిపోవడంతో, జనవరిలో సుమారు రూ. 41.39 లక్షలుగా ఉన్న ట్యూషన్ ఫీజు .. డిసెంబర్ నాటికి రూ. 42.90 లక్షలకు పెరిగింది. అంటే డాలరు రూపంలో ఫీజు అంతే ఉన్నా.. రూపాయి విలువ పడిపోవడంతో కేవలం పన్నెండు నెలల్లో ఏకంగా రూ. 1.51 లక్షలకు పైగా భారం పెరిగినట్లయింది.

# నిగ్గు తేల్చాల్సిందే



రాష్ట్రంలో రాజకీయ, పరిణామాలు సంచలనం రేపుతున్నాయి. నాయకులు వార్తల్లో వ్యక్తులవుతున్నారు. ఎక్కువ భాగం అవినీతి, క్రిమినల్ కేసుల్లో ఇరుక్కుని జెండాకెక్కుతున్నారు. తెలంగాణ మాజీ మంత్రి కె.తారక రామారావుపై ఫార్ములా ఈ-రేసు కేసు ప్రకంపనలు సృష్టిస్తున్నది. హెచ్ఎండీఏ నిధులను మంత్రిమండలితో పాటు ఆర్థిక శాఖ అనుమతి లేకుండానే గ్రీన్‌కో కంపెనీకి తరలించారనే ఆరోపణలతో కేటీఆర్ అయన అనుచర అధికారగణంపై ఎఫ్ఐఆర్ నమోదైంది. దీనిపై కేటీఆర్ కోర్టు కెళ్లడం, పది రోజుల మధ్యంతర రక్షణ తర్వాత క్వాష్ పిటిషన్‌ను కొట్టేసింది.నిధుల దుర్వినియోగం జరిగిందనడానికి ప్రాథమిక సాక్ష్యాధారాలు ఉన్నాయని హైకోర్టు కుండబద్దలు కొట్టింది. ఒకవైపు హైకోర్టు ఈ తీర్పును చెబుతుండగానే, మరోవైపు ఏసీబీ గ్రీన్‌కో, ఇతర కంపెనీల్లో సోదాలు నిర్వహించి పైళ్లను స్వాధీనం చేసుకుంది. ఇంకో వైపు కేటీఆర్ 'సుప్రీం'లో స్పెషల్ లీవ్ పిటిషన్‌ను వెంటనే దాఖలు చేయగా, తమ వాదనలూ వినాలంటూ సర్కారు కేవియట్ వేసింది. దీంతో తెలంగాణ రాజకీయాలు చలికాలంలోనూ వేడెక్కాయి. రాష్ట్రానికి మంత్రిగా ఉన్న వ్యక్తి ప్రభుత్వ ఆస్తులకు రక్షణగా ఉండాలని వాదనల సందర్భంగా హైకోర్టు వ్యాఖ్యానించడం గమనార్హం. ఎఫ్ఐఆర్‌ని ప్రాథమిక దశలోనే కొట్టివేయాలన్న కేటీఆర్ అభ్యర్థనను నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. ఎఫ్ఐఆర్‌లో ఏసీబీ చేసిన ఆరోపణలకు తొలిదశలో సాక్ష్యాలు, ఆధారాలు దొరకవనీ, దర్యాప్తు సంస్థకు తగిన సమయం, అవకాశం ఇవ్వాల్సిన అవసరముందని అభిప్రాయపడింది. కేటీఆర్‌కు విచారణకు సహకరించడం మినహా మరో మార్గం లేదిప్పుడు. సందట్లో సడేమియలా ఏసీబీ ఎఫ్ఐఆర్‌ను పట్టుకుని ఎన్‌ఫోర్స్‌మెంటు డైరెక్టరేట్(ఈడీ)సైతం రంగంలోకి దిగి కేటీఆర్‌కు తాఖీదులు పంపింది. ఇక విచారణల పర్వం కొనసాగుతూనే ఉంటుంది. కేటీఆర్‌ను అరెస్ట్‌చేసే అవకాశం లేకపోలేదు. అనవసర రాద్ధాంతం చేయకుండా నిందితులు, చట్టాన్ని తన పని తాను చేసుకోనివ్వాలి. లొట్టపీసు కేసంటూ బీఆర్ఎస్ గుంపంతా సర్కారుపై విరుచుకు పడుతున్నది. ఒకవేళ అదేనిజమైతే, భయ పడాల్సిన పనేముంది? న్యాయ పోరాటంతో తన సచ్ఛీలతను నిరూపించు కోవాల్సిందే. మరక మంచిదే అని మురవాల్సిందే. విమర్శలతో తుడిచేసుకోవడానికి ఇది రాజకీయ ఆరోపణకాదు. ఈ కేసు విలువైన ప్రజాధనాన్ని అక్రమార్కుల బొక్కసం నింపిన అవినీతి వ్యవహారం. హెచ్ఎండీఏ నిధులను దారి మళ్లించిన వారిలో కేటీఆర్‌తోపాటు అప్పటి పురపాలక శాఖ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ సీఈ బీఎల్ఎన్ రెడ్డిని సైతం నిందితులుగా చేర్చి ఎఫ్ఐఆర్ ఫైల్ చేసిన సంగతి తెలిసిందే. అధికారంలో ఉన్నప్పుడు బాధ్యతగా ఉండకపోతే, పారదర్శకతతో పాలన చేయకపోతే, ఆ శాపం అధికారం కోల్పోయాక యమపాశంలా వెంటాడుతున్నదనే దానికి ఇది ఓ ఉదాహరణ.ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.55 కోట్లు గ్రీన్‌కో సంస్థకు చెల్లించేశారు. విలువైన ప్రజాధనాన్ని అప్పనంగా సరిహద్దులు దాటించేశారు. దీనికి హెచ్ఎండీఏ కమిషనర్ వాంగ్మూలమే సాక్ష్యం. పాలకులకైనా, ప్రతిపక్షమైనా చట్టం అందరికి సమానమనేలా విచారణ సాగాలి. ప్రజాప్రతినిధులు అవినీతికి దూరంగా ఉన్నామంటూ మాటలు చెప్పడం కాదు. ఉండాలి కూడా. ఆదర్శమవ్వాలి. అంతేకాని మాటలతో నీతిమంతులు కాలేరు. ఇప్పటికే కూతురు ఐదునెలలు జైల్లో ఉన్న కాలమంతా కేసీఆర్‌కు కునుకు పట్టలేదన్నది వాస్తవం. ఈలోగా మరో కేసు కేటీఆర్ కుటుంబం ఖాతాలో వచ్చి చేరింది. కాగా అర్వింద్‌కుమార్ అప్రూవర్‌గా మారడానికి అంగీకరించినట్టు వార్తలు. అదేగనక జరిగితే ఫార్ములా ఈ-రేసు కేసు భాగోతం మెడకు చుట్టుకుంటుంది. ఏదీఏమైనా కేసు విచారణను కేటీఆర్ ఎదుర్కోవాల్సిందే, సహకరించాల్సిందే. ఒకవేళ ఆయన చెప్పినట్టుగానే తప్పులేదనుకుంటే గొడవేలేదు. "నిజం నిలకడ మీద తేలుతుంది. కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటకొస్తారు" అని హరీశ్‌రావు, "నా మాటలు రాసిపెట్టుకోండి.ఈ ఎదురుదెబ్బల నుంచి బలంగా పుంజుకుంటా..సర్కార్ అబద్ధాలు నన్ను దెబ్బతీయలేవు" అని కేటీఆర్ వ్యాఖ్యానించినట్టు జరుగుతుందో,లేదో కాలమే సమాధానం చెప్పాలి.ఈ కేసులు, జైళ్లు రాజకీయంగా ఎవరికి లాభిస్తాయి, ఎవరికి నష్టం కలిగిస్తాయనే విషయాల చుట్టూ తిరగడం కాదు. ఎవరు నిజంగా దోషులో నిగ్గుతేలాలి ! అంతేకాని కక్షలు, దృష్టి మళ్లింపు రాజకీయాలుగా వ్యవహారం నడవకూడదు.



# లావణ్య..అందంలో రాయల్ ప్రిన్సెస్!



మెగా కోడలు లావణ్య త్రిపాఠి టాలెంట్ గురించి అందరికీ తెలిసిందే. అందాల రాక్షసి సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన అమ్మడు.. తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. అందం, అభినయంతో స్పెషల్ మార్క్ క్రియేట్ చేసుకున్నారు. స్టార్ హీరోల సరసన నటించి తెలుగు సినీ ప్రియులను అలరించారు. మంచి ఫ్యాన్ బేస్ ను సొంతం చేసుకున్నారు. / అయితే మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ను గత ఏడాది లావణ్య పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. ఇటలీలో వారి పెళ్లి ఘనంగా జరిగింది. కుటుంబసభ్యులు, కొద్దిమంది సన్నిహితుల మధ్య వరుణ్, లావణ్య ఒకటయ్యారు. పెళ్లి తర్వాత లావణ్య సినిమాలు చేయరని ఆ మధ్య వార్తలు వచ్చాయి. కానీ ఇప్పుడు వరుస ప్రాజెక్టులను లైన్ లో పెడుతున్నట్లు తెలుస్తోంది. పెళ్లి తర్వాత లావణ్య.. మిస్ పర్ఫెక్ట్, పులి మేక వెబ్ సిరీస్ లతో ప్రేక్షకుల ముందుకు వచ్చి అందరినీ ఆకట్టుకున్నారు. ప్రస్తుతం సతీ లీలావతి వెబ్ సిరీస్ లో నటిస్తున్నట్లు తెలుస్తోంది. ఆమె సరసన యంగ్ హీరో ప్రియదర్శి నటిస్తున్నట్టు సమాచారం. దాంతోపాటు మరో మూడు సినిమాల్లో యాక్ట్ చేస్తున్నట్లు సినీ ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది. అందులో ఓ కోలీవుడ్ మూవీ కూడా ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. అయితే లావణ్య అటు ఫ్యామిలీ లైఫ్.. ఇటు కెరీర్ ను సక్సెస్ ఫుల్ గా నడిపిస్తున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటారు లావణ్య. ఎప్పటికప్పుడు కొత్త కొత్త పిక్స్ ను పోస్ట్ చేస్తుంటారు. చీరల్లో దిగిన పిక్స్ ను ఎక్కువగా షేర్ చేస్తుంటారు. బేబీ పింక్ కలర్ శారీలో దిగిన పిక్స్ ను పోస్ట్ చేశారు. సింపుల్ గా రెడీ అయ్యి తీసుకున్న ఫోటోస్ పోస్ట్ చేశారు. లవ్ సింబల్ ను క్యాప్షన్ గా ఇచ్చారు. ప్రస్తుతం లావణ్య కొత్త పిక్చర్స్.. సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. దీంతో నెటిజన్లు తెగ స్పందిస్తున్నారు. లైకులు కొడుతూ కామెంట్ సెక్షన్ నింపేస్తున్నారు. మెగా కోడలు.. రాయల్ ప్రిన్సెస్ లా ఉన్నారంటూ కామెంట్లు పెడుతున్నారు. పింక్ శారీలో లావణ్య అదిరిపోయారని చెబుతున్నారు. సో నైస్ అని అంటున్నారు. సింపుల్ గా ఉంటూనే అట్రాక్ట్ చేస్తున్నారని చెబుతున్నారు. సూపర్ మెగా ప్రిన్సెస్ అని సందడి చేస్తున్నారు. మరి లావణ్య కొత్త పిక్స్ ను మీరు చూశారా?

# వ్యానిటీ వ్యాన్‌లో మంటలు పెట్టిన బ్యూటీ



కింగ్ ఫిషర్ మోడల్ రుహీ సింగ్ పరిచయం అవసరం లేదు. మధుర్ భండార్కర్ %-%క్యాలెండర్ గర్ల్%-% చిత్రంలో అద్భుతంగా నటించి మెప్పించిన ఈ బ్యూటీ టాలీవుడ్ లోనూ అడుగుపెట్టింది. మంచు కాంపౌండ్ లో ఓ సినిమా చేసింది. అయినా ఇక్కడ ఆశించినంతగా వెలగలేదు. / ఇంతలోనే రుహీ సోషల్ మీడియాల్లో చెలరేగుతూ ప్రకటనల ద్వారా ఆదాయం ఆర్జిస్తోంది. ఈ భామ వరుస ఫోటోషూట్లు ఇన్ స్టాలో అగ్గి రాజేస్తున్నాయి. ఇక గ్లామర్ డోస్ పరంగా ఈ బ్యూటీ తగ్గేదేలే అంటూ చెలరేగుతోంది. తాజాగా రుహీ వ్యానిటీ వ్యాన్ లో స్వేచ్ఛగా ఫోజులిచ్చిన ఫోటోలు కొన్ని ఇన్ స్టాలో షేర్ చేయగా అవి వైరల్ గా మారుతున్నాయి. సింపుల్ వైట్ ఫ్రాక్ లో థై అందాలను ఎలివేట్ చేస్తూ రుహీ ఇచ్చిన ఫోజులు కిల్ చేస్తున్నాయి. ఈ లుక్ స్టన్నర్ అంటూ అభిమానులు ప్రశంసిస్తున్నారు. రుహీ టూ బోల్డ్ గా ఉంది! అంటూ అభిమానులు ఈ ఫోటోషూట్ పై కామెంట్లు జోడిస్తున్నారు. తాజా ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారింది. రుహీ క్యాలెండర్ గర్ల్.. ఇష్క్ ఫరెవర్.. బొంగు.. ఆపరేషన్ కోబ్రా అనే చిత్రాల్లో నటించింది. కోవిడ్ సమయంలో వాయిదా పడిన చిత్రాలను విడుదల చేయించే పనిలో ఉందిప్పుడు.

# నమ్రత.. ట్రెడిషనల్ వేర్ లో కుందనపు బొమ్మలా..





నమ్రతా శిరోద్కర్.. ఒకప్పటి హీరోయిన్ గా, సూపర్ స్టార్ హీరో మహేష్ బాబు సతీమణిగా అందరికీ సుపరిచితమే. మోడల్ గా కెరీర్ స్టార్ట్ చేసిన నమ్రత.. తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ఆ తర్వాత 1993లో మిస్ ఇండియా టైటిల్ ను గెలుచుకున్నారు.ఆ సమయంలో పలు అందాల పోటీల్లో పార్టిసిపేట్ చేసి తన టాలెంట్ ఏంటో చూపించారు. / 1998లో బాలీవుడ్ లోకి హీరోయిన్ గా జబ్ ప్యార్ కిస్సే హోతా హై సినిమాతో అడుగుపెట్టారు. తక్కువ టైమ్ లోనే ఎక్కువ ఫేమ్ సంపాదించుకున్నారు. స్టార్ హీరోయిన్ హోదాను దక్కించుకున్నారు. వరుస సినిమా అవకాశాలు సొంతం చేసుకున్నారు. ఆ సమయంలో టాలీవుడ్ మేకర్స్ దృష్టిలో పడ్డారు. మహేష్ బాబు వంశీ మూవీలో నటించే ఛాన్స్ అందుకున్నారు. ఆ సినిమాతోనే టాలీవుడ్ కు హీరోయిన్ గా పరిచయమయ్యారు నమ్రత. డెబ్యూతో మంచి హిట్ అందుకున్నారు. ఆ తర్వాత పలు సినిమాల్లో యాక్ట్ చేశారు. అయితే వంశీ మూవీ టైమ్ లో మహేష్ బాబుతో ప్రేమలో పడ్డారు. కానీ వారి లవ్ మ్యాటర్ చాలా కాలం పాటు బయటపడలేదు. అంత సీక్రెట్ గా మహేష్ తో నమ్రత ప్రేమాయణాన్ని నడిపించారు. అలా 2005లో మహేష్ తో ఏడడుగులు నడిచారు. గౌతమ్, సితారకు జన్మనిచ్చారు. పెళ్లి తర్వాత సినిమాలకు గుడ్ బై చెప్పేసి వివిధ ఆఫర్స్ వచ్చినా రిజెక్ట్ చేశారు. ఫ్యామిలీకి పూర్తిగా పరిమితమై మహేష్ బాబుకు సంబంధించిన అన్ని వ్యవహారాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. డేట్స్, మూవీస్, యాడ్స్, డ్రెస్సింగ్, వ్యాపారాలు.. అలా అన్నింటా మార్క్ చూపిస్తున్నారు. అయితే సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉంటారు నమ్రత. ఫ్యామిలీకి సంబంధించిన అప్డేట్స్ క్స్ ను షేర్ చేసి సందడి చేస్తుంటారు. తన పిల్లలకు సంబంధించిన విషయాలు పంచుకుంటూ ఉంటారు. తాజాగా డార్క్ బ్లూ కలర్ ను ఎప్పటికప్పుడు ఇస్తుంటారు. వెకేషన్ కు వెళ్తే అక్కడ దిగిన పిట్రెడిషనల్ వేర్ లో దిగిన పిక్స్ ను పోస్ట్ చేశారు నమ్రత. ఒక దశ కాదు, నా ఎప్పటికీ సౌందర్యం! అంటూ క్యాప్షన్ ఇచ్చారు. దాని తగ్గట్టు గానే ఎంతో అందంగా కనిపిస్తున్నారు. కుందనపు బొమ్మలా ఉన్నారు. ఆమె వల్ల అవుట్ ఫిట్ అండ్ జ్యువెలరీకి అందం వచ్చిందని చెప్పాలి. ఇప్పుడు నమ్రత కొత్త పిక్స్ వైరల్ గా మారగా.. సూపర్ మేడమ్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. చాలా బాగున్నాయని చెబుతున్నారు.

# జ్యోతి పాప హై గ్లామర్ డోస్.. స్టన్నింగ్!



గుప్పెడంత మనసు సీరియల్ ద్వారా తెలుగు ప్రేక్షకులకి పరిచయం అయిన కన్నడ నటి జ్యోతి పూర్వజ్. జ్యోతి రాయ్ పేరుతో నటిగా అరంగేట్రం చేసిన ఈ బ్యూటీ సీరియల్ లో హీరో తల్లి పాత్రలో నటించింది. తరువాత ఈ సీరియల్ లో తన పాత్ర కంప్లీట్ అయ్యాక పూర్తిస్థాయిలో గ్లామర్ వైపు ఫోకస్ చేసింది. యంగ్ డైరెక్టర్ సుకు పూర్వజ్ ని వివాహం చేసుకున్న జ్యోతి రాయ్ తన పేరుని కూడా మార్చుకుంది. / ప్రస్తుతం సుకు పూర్వజ్ దర్శకత్వంలోనే 'ఏ మాస్టర్ పీస్' అనే సూపర్ హీరో చిత్రంలో జ్యోతి పూర్వజ్ నటించింది. ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. అలాగే భర్త సుకు దర్శకత్వంలో రీసెంట్ గా 'కిల్లర్' అనే సినిమాకి ఆమె సైన్ చేసింది. దాంతో పాటు మరో సినిమా కూడా ఆమె చేతిలో ఉంది. ఇలా మూడు, నాలుగు సినిమాలకి జ్యోతి పూర్వజ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇవన్నీ నిర్మాణ దశలో ఉన్నాయి. ఇదిలా ఉంటే జ్యోతి పూర్వజ్ ఇన్ స్టాగ్రామ్ లో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా తన గ్లామర్ ఫోటోలని ఇన్ స్టాగ్రామ్ లో జ్యోతి షేర్ చేస్తూ ఉంటుంది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతాయి. రెగ్యులర్ గా జిమ్ లో వర్క్ అవుట్ లు చేస్తూ పర్ఫెక్ట్ లుక్ తో తన అందాన్ని జ్యోతి పూర్వజ్ మార్చుకుంటుంది. ఆమె అందం, ఆకర్షణతో ఇట్టే ఆకట్టుకుంటుంది. ఈ కారణంగానే జ్యోతి పూర్వజ్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో ఉంటుంది. ఇక ఈ అమ్మడు ఫోటోలు కొన్ని ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. మంత్రముగ్ధులని చేసే అందంతో ప్రకాశవంతంగా మెరిసిపోతుంది. ప్రతి హృదయాన్ని ఆమె గ్లామర్ ఇట్టే ఆకర్షిస్తుంది. స్వచ్ఛమైన గ్లామర్ కి చిరునామాగా జ్యోతి పూర్వజ్ ఉందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. రోజు రోజుకి ఆమె అందంలో స్టార్ హీరోయిన్స్ కి పోటీ ఇస్తుందని ఫ్యాన్స్ అంటున్నారు. సరైన బ్రేక్ దొరికితే టాలీవుడ్ లో లేడీ సూపర్ స్టార్ గా మారే సత్తా జ్యోతి పూర్వజ్ కి ఉందని కామెంట్స్ చేస్తున్నారు.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620